తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

జనవరి -2024

వెల: ₹20



**సుధామ-వాక్చిత్రం**
కొత్త శీర్షిక ప్రారంభం!

**గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక**
కార్టూన్ పోటీ ఫలితాలు!

లైఫ్‌లో ఇంకేం కావాలి?
**హౌస్ హస్బెండ్!**

**2024 క్యాలెండర్ ఉచితం!**


PRIYANKA PANDA
DESIGNER STUDIO

Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

One stop shop for your designer wear
Women
Men
Kids

## తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం 2024 సందర్భంగా కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20,**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం సందర్భంగా**
డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో
హాస్యానందం నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీలో
మన కార్టూనిస్ట్‌లు పాల్గొని
విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |

**నిబంధనలు:**
- సబ్జెక్ట్ మీ ఇష్టమే
- అశ్లీల కార్టూన్లు పంపవద్దు.
- ఒకరు 4 కార్టూన్లు మాత్రమే పంపాలి
- కార్టూన్ అటాచ్ చేసేటప్పుడు మీ పేరు, ఫోన్ నెంబరు రాయాలి
- ఫలితాలు హాస్యానందం మే,2023 సంచికలో ప్రచురించబడుతుంది.




### శేఖర్ అవార్డు- 2024

ప్రముఖ కార్టూనిస్ట్
శ్రీ శేఖర్ పేరిట నిర్వహిస్తున్న
**శేఖర్ అవార్డు 2024**
కార్టూన్ పోటీకి
**'విదేశీ మోజులు'**
అనే అంశంతో
కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

**10,000 రూపాయల పురస్కారం**

ప్రశంసాపత్రం.

### బాపురమణ కార్టూన్ పురస్కారం-2024

ఏ మీడియాలోనైనా
మీరు వేసిన కార్టూన్లోంచి
మీకు బాగా నచ్చిన కార్టూన్
ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి
బాపు రమణ పురస్కారం ఇస్తూ
సన్మానించాలని నిర్ణయించాం!

**8,000 రూపాయల పురస్కారం**

ప్రశంసాపత్రం.




### బ్నిమ్మానంద పురస్కారం- 2024

కార్టూనిస్టులను ప్రోత్సహించాలనే
సంకల్పంతో
ప్రముఖ కవి,రచయిత,కార్టూనిస్టు
కళారత్న **శ్రీబ్నింగారు**
ఈ పోటీని నిర్వహిస్తున్నారు.
**2000 చొప్పున మూడు బహుమతులు...**
ఇంకా ప్రశంసా పత్రం!

**6,000 రూపాయల పురస్కారం**

ప్రశంసాపత్రం.

**గమనిక:** మీరు పంపే కార్టూన్లు ఏ పోటీకి అనేది స్పష్టంగా రాయాలి!

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 1, ఏప్రియల్, 2024**

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- **hasyanandampoteelu@gmail.com**

అందరూ
సుఖ సంతోషాలతో...
హాస్యానందంగా
ఉండాలని...
ఆంగ్ల నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు



హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

జీ'వనం'లో నవ్వు నవ వసంతం

# హాస్యానందం

**జనవరి-2024**

21వ సంవత్సరం
235 వ సంచిక

ముఖచిత్రం: ఆనందిని



*Publisher & Editor-*
*Ramu.P*

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, (I.A.S.Retd)
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Full Pillar* : Bnim
*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Dayakar, Gandhi
GopalKrishna
Sangram, Krishna
Bomman, Venkat

*D.T.P:* P. Ramalakshmi,
9440304993

*Digital Media Director:*
Surya

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
Cartonist JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
G.Venkat Reddy
P. Srikanth
Padma Das
NCCF



సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా-**
**రూ.5000/-లు**



email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.





గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


**కథలు**

| | | |
|---|---|---|
| సిటీలో సంక్రాంతి సంబరం! | -కంద్లకుంట శరత్ చంద్ర | -18 |
| ముమ్ముమ్ము ముద్దంటే పేరా! | -'వసుంధర' | -24 |
| హౌస్ హస్బెండ్ | -సింహప్రసాద్ | -33 |
| కొసమెరుపు కామాక్షి | -పోలాప్రగడ జనార్ధనరావు (జెన్ని) | -44 |
| ఓ చేప కథ | -కె.ఎన్.వి ఆంజనేయులు | -50 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| **ఈనెల ప్రోత్సాహక బహుమతులు** | | -7 |
| **తెలుగా మజాకా?!** | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -12 |
| **వాక్చిత్రం** | -సుధామ | -14 |
| **నవ్వులాట** | -గాంధీ మనోహర్ | -16 |
| **స్మైల్ స్టార్స్** | -నాగిశెట్టి | -36 |
| **తర్కారావు కథలు** | -గంగాధర్ వడ్లమన్నాటి | -43 |
| **ముళ్ళపూడి రమణీయ కథలు** | | -46 |
| **స్పీడ్** | -దయాకర్ | -53 |
| **పదానందం** | -పోపూరి విశ్వనాథ్ | -58 |

**సీరియల్**

| | | |
|---|---|---|
| **ఇందు చందు-నవ్వులవిందు** | -కంద్లకుంట శరత్‌చంద్ర | -54 |

| | |
|---|---|
| **గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు** | 10 |
| **బాపురమణ పురస్కారం-2023 ప్రదానోత్సవం** | 35 |




## కార్టూన్ శీర్షికలు


| | | |
|---|---|---|
| లోకంతీరు | -కృష్ణ | -13 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -23 |
| కోర్టున్లు | -బాచి | -26 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -40 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -45 |
| భలే బాస్ | -బొమ్మన్ | -49 |
| హాస్యబ్రహ్మలు | -అంతోటి ప్రభాకర్ | -52 |
| క.కా.క.క | -బాచి | -57 |


**క్యాలెండర్ ఎలా చేయాలి?**

27వ పేజీ నుండి 34వ పేజీ వరకు పేజీలు బయటకు లాగి 34వ పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. పైన పిన్ కొట్టి సైడ్స్ కట్ చేస్తే, క్యాలెండర్ తయారవుతుంది.

**హాస్యానందం అభినందనలు**



**బ్నిం**
**సెన్సార్ బోర్డు సభ్యులు**

**మన** హాస్యానందం ఫుల్ ఫిల్లర్ సెన్సార్ బోర్డు సభ్యులైనందుకు **'కళారత్న' బ్నిం'** గారికి అభినందనలు.

ఇదివరలో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డు పోటీలకు జ్యూరీ మెంబరుగా... సిని మాలకీ, నాటకాలకీ కూడా నియమించబడిన సంగతి తెల్సిన్నదే!

ICCR ఎడ్వయిజరీ కమిటి (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా) మెంబరుగానూ నియమించ బడ్డారు. బ్నింగారు అవిభక్త రాష్ట్ర ప్రభుత్వం టీవీ సీరియల్స్ (కథ,స్క్రీన్‌ప్లే, మాటలు) కోసం 4సార్లు నంది అవార్డులు తీసుకోవడం మనమెరిగినదే.

287 నృత్యరూపకాలు రాసిన బ్నింగారు ఆ రంగంలో కూడా విశేషఖ్యాతినార్జించారు.

ఇప్పుడు సెన్సార్ బోర్డు సభ్యునిగా అభి రుచికి తగిన సలహాలిస్తూ... ఆ సభ్యత్వానికి న్యాయం చేయాలని ఆకాంక్షిస్తూ... అభినందిద్దాం! **-రాము.పి**

## ఈ సంచికలో కార్టూనిస్టులు

| | |
|---|---|
| ✦ జయదేవ్ | ✦ వందన శ్రీనివాసరావు |
| ✦ సరసి | ✦ తోపల్లి ఆనంద్ |
| ✦ రామకృష్ణ | ✦ గుత్తుల శ్రీనివాసరావు |
| ✦ లేపాక్షి | ✦ చక్రవర్తి |
| ✦ గాంధీ | ✦ దొరశ్రీ |
| ✦ గోపాలకృష్ణ | ✦ టి.ఆర్.బాబు |
| ✦ బాచి | ✦ శేఖర్ |
| ✦ బొమ్మన్ | ✦ సునీల్ |
| ✦ కృష్ణ | ✦ టి.భాస్కర్ |
| ✦ దయాకర్ | ✦ మోహన్‌కుమార్ |
| ✦ నాగిశెట్టి | ✦ భాను |
| ✦ రామ్‌శేషు | ✦ నాథ్ |
| ✦ శర్మ | ✦ ఎమ్.రాము |
| ✦ బీవీఎస్ | ✦ లాల్ |
| ✦ వాడ్రేవు | ✦ రోహిణీకుమార్ |
| ✦ పద్మ | ✦ శంబంగి |
| ✦ శ్రీ | ✦ రామారావ్ |




✦ **పి.వి.రావ్/శ్రీలేఖ, సికింద్రాబాద్**

కొత్త సంవత్సరం (2024) శుభాకాంక్షలు. యావత్ ప్రపంచ ప్రజానీకానికి ... అష్ట ఐశ్వర్య – ఆరోగ్యాలు, మంచి మాటలు చేతలు ... నిర్మాణత్మక జీవితం, భోగ–భాగ్యాలు, సుఖ–శాంతులు... ఏదీ తగ్గకుండా ఉండాలని, హాస్యానందం ప్రతి నెల చదివి కడుపుబ్బా నవ్వుకోవాలని ఆశిస్తూ!...హాయ్ సానందంగాలో అప్పట్లో–ఇప్పట్లో...ఆతరం–ఈతరం... అంటూ చాలా బాగా సెలవిచ్చారు సంపాదకులు. అన్ని శుభకార్యాలు లైవ్ లింక్ లోనే జరిగిపోతున్నాయి. అభిమానాలు, ఆప్యాయతలు కరువయిపోయాయి. నలుగురు కలిసే సమయంల్లో కూడా చరవాణిలో పడిపోతున్నారు. దీనికి పరిష్కారం: నలుగురు కలిసే చోట చరవాణి వాడుక నిషేధించాలి. ఇంకో పరిష్కారం పుస్తక పఠనం అలవాటు చేయటం. అప్పుడే చరవాణి – మోజు, డాలర్ మోజు – ఆప్యాయత అదృశ్యం అయిపోతాయి ఈ కాలపు మనుషుల్లో.



✦ **కిరణ్ కుమార్, చెన్నై**


**డి**శంబర్ హాస్యానందంలో ప్రచురించిన ఆరు కథలూ వేటికవే బావున్నాయి. ఇక కార్టూన్లు నవ్వించడమే కాకుండా, కొన్ని కార్టూన్లు ఆలోచింపజేసాయి. 'ఓల్డర్ అండర్ స్టాండింగ్' పుస్తక సమీక్షలో ఒక కథ, ప్రముఖుల అభిప్రాయలు వేయటం నూతనంగా ఉంది. పుస్తకం గురించి కచ్చితంగా ఒక అభిప్రాయం ఏర్పడుతుంది.

✦ **ఆర్.నీరజ, హైదరాబాద్**

**డి**శంబర్ పత్రికలో 'ఇప్పుడు పెళ్ళిళ్ళుఎలా జరగుతున్నాయో... ఏం కోల్పోతున్నామో...ఫొటోగ్రాఫర్ల పౌరహిత్యం... మొదలైన అంశాలు చాలా చక్కగా చెప్పారు 'హాయ్... సానందంగా'లో. 'స్మైల్‌స్టార్' శీర్షికన ప్రముఖ సీనియర్ కార్టూనిస్టు ఏవీఎమ్‌గారి గురించి తెలుసుకున్నాం! ఇది మంచి శీర్షిక... ఇలానే రచయితలగురించి పరిచయాలు వేస్తే బాగుంటుందేమో ఆలోచించండి! ఇంత మంచి పత్రిక ప్రచురిస్తున్న మీకు అభినందనలు!

✦ **హెచ్.కార్తికేయ, బెంగళూరు**

**హా**స్యానందంలో వస్తున్న 'ముళ్ళపూడి రమణీయ కథలు' తెలుగు సొగసుని పరిచయం చేస్తున్న మీకు ధన్యవాదాలు! ఈతరం వారికి ఈ రచనలు పరిచయం చేయటం ఎంతైనా అవసం. ఇక పదానందం, మా తెలుగుని 'పరీక్షించడానికి' ఒక మంచి శీర్షిక! పత్రికలో కార్టూన్లు చయాలా బావుంటున్నాయి. మీకు అభినందనలు.




## HAPPY Birthday
### Cartoonist GSR



కార్టూనిస్ట్ నుంచి గాయకుడిగామారి **జి.ఎస్.ఆర్ (గట్టుపల్లి సీతారామారావు)** 2019 నుంచి నేటివరకు సుమారు 300 మంది సహగాయనీమణులతో కలిసి స్టార్ మేకర్ యాప్‌లో 5000లకు మించి హిందీ తెలుగు పాటలను ఆలపించారు. **ఫిబ్రవరి 2న 65 వ జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాం!**

వీరి పాటలను జి ఎస్.ఆర్.ఐ.డి. నెంబర్ 62103206446 స్టార్ మేకర్‌లో వినొచ్చు. మీరూ స్టార్ మేకర్ యాప్‌లో ఉంటే కలిసి పాడొచ్చు!

**నవ్వేందుకు ఈ ఫీట్లు... పాట్లు**
**మీకెందుకు చెప్పండి?...**
**హాస్యానందం చందాదారులుగా చేరండి!**
**నవ్వే లక్షణం మీ సొంతం చేసుకోండి!**
**వివరాలు**
**మొదటి పేజీలో ఉంది చూడండి!**




# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీ కుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.





హాస్యానందం
సౌజన్యంతో
రెండు పోటీలు

## పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది కొసమెరుపు మినీ హాస్య కథల పోటీ

'జ్యోతిష విశారద' శ్రీ పాలపర్తి శ్రీకాంత్ శర్మ వారి తల్లిదండ్రుల స్మారకార్థం ఈ మినీ హాస్య కథల పోటీ నిర్వహిస్తున్నారు. రచయితలు, రచయిత్రులు పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాలని కోరుతున్నాం!

**ఒక్కో కథకి 1000 రూపాయలు చొప్పున 10 బహుమతులు**

**ఏప్రిల్ సంచికలో ప్రచురించే ఒకో కథకి 500 రూపాయల చొప్పున 10 ప్రత్యేక బహుమతులు**

కథలు ఎంత చిన్నవైతే అంత ప్రాముఖ్యం.
(అచ్చులో అరపేజీ దాటకూడదు)
కొసమెరుపు అదిరిపోవాలి!
ఇవే నిబంధనలు... ఇవి కచ్చితంగా పాటించి...
కొత్తగా నవ్వులు కురిపిస్తే చాలూ బహుమతి మీకే!

**కథలు చేరవలసిన ఆఖరు తేదీ జనవరి-30,2024.**

ఈ మెయిల్‌కి కథలు పంపవలెను-
hasyanandampoteelu@gmail.com

## NCCF

(North Coastal Andhra Cartoonists Forum )

విశాఖపట్నం వారి ఆధ్వర్యవంలో

## కార్టూన్ల పోటీ 2024

క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా జాతీయస్థాయి కార్టూన్ పోటీలు NCCF వారు నిర్వహిస్తున్నారు.

**అత్యుత్తమమైన 5 కార్టూన్లకు ఒక్కోదానికి రూ 1000/- చొప్పన నగదు బహుమతులు.**
**&**
**ఉత్తమమైన 30 కార్టూన్లకు రూ 200/- చొప్పన బహుమతులు.**

నిబంధనలు:

- ✦ దేశవిదేశాల్లోనున్న తెలుగుకార్టూనిస్టులందరూ పాల్గొనవచ్చును.
- ✦ ప్రతీ కార్టూనిస్టూ మూడు కార్టూన్ల వరకు పంపవచ్చును
- ✦ A4 సైజులో 300dpi లో jpg / jpeg ఫైల్ ఫార్మాట్‌లో కలర్‌లోగానీ/ బ్లాక్ అండ్ వైట్ లో గానీ వేసిపంపాలి.
- ✦ మీకు నచ్చిన సబ్జెక్టుపై వినూత్నంగా వేసిన నవ్వించే కార్టూన్లను మాత్రమే పంపండి. కేప్షన్ లెస్ కార్టూన్లకు ప్రాధాన్యత ఉంటుంది.
- ✦ బహుమతి పొందిన 35 (5+30) కార్టూన్లు ఏప్రిల్2024 హాస్యానందం సంచికలో ప్రచురించబడతాయి.

**మీ కార్టూన్లను 20-2-2024 తేదీ లోగా ఈ క్రింది ఈ మెయిల్ కు పంపవలెను.**
nccfvisakhapatnam@gmail.com

ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
టి.ఆర్.బాబు- 9440561425, లాల్- 9247783307

**బహుమతి ప్రదానోత్సవ వివరాలు హాస్యానందం ఏప్రిల్ సంచికలో ప్రచురించబడతాయి.**

పాలపర్తి సంధ్యారాణి
అధ్యక్షురాలు
శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్
హైదరాబాద్




**శ్రీమతి పాలపర్తి సంధ్యారాణిగారు**
వారి తండ్రిగారు
**కీ.శే. పాలపర్తి వేణు గోపాల శేష సాయి గారి**
జయంతి (జనవరి 18) సందర్భంగా
ఒక కార్టూన్‌కి...



వారి అమ్మాయి **చి. గొట్టుముక్కల సాయి వేణు గీతిక**
పుట్టిన రోజు (జనవరి 16) సందర్భంగా మరో కార్టూన్‌కి (మహిళా కార్టూనిస్టు)
బహుమతులు ఇస్తున్నారు.

**ఒక్కో కార్టూన్‌కి 1000 రూపాయలు**




# తెలుగు కార్టూనిస్టుల కార్తిక సమ్మేళనం

**కా**ర్టూనిస్ట్ శ్రీమతి పద్మగారు ప్రతిఏటా కార్తిక మాసంలో కార్టూనిస్టుల కోసం ఏర్పాటు చేస్తున్న వనభోజనాల కార్యక్రమం ఈ యేడాది డిసెంబర్ 3వ తేదీన విజయవాడ భవానీపురంలోని సర్ ఆర్థర్ కాటన్ హైస్కూలులో ఏర్పాటు చేశారు.

కార్టూనిస్టులందరికీ 'ఫ్రెండ్ షిప్ బ్యాండ్'లను స్వయంగా కట్టి పద్మగారు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్టూనిస్టుల పేరుతో తయారు చేయించిన కీ చైన్లను బహుమతిగా అందించారు.

పద్మగారు రూపొందించిన వివిధ పోటీలను డా॥రావెళ్ళ శ్రీనివాస్ నిర్వహించారు. ప్రముఖ కార్టూనిస్టు శ్రీటీవీగారు, హాస్యానందం రాము గార్లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

వచ్చిన కార్టూనిస్టులందరూ ఏదో ఒక బహుమతిని గెలుచుకున్నారు. అందరికంటే ఎక్కువ బహుమతులు గెలుచుకున్న 'ప్రేమ్'ని 'సూపర్ మాన్'గా సత్కారంచేశారు. ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి కార్టూనిస్టులు మురళీధర్, పద్మ, బాచి, పద్మాదాస్, లాల్, కాజా ప్రసాద్, అరుణ్, ప్రసిద్ధ, బాల, నాగిశెట్టి, ప్రేమ్, బాలకృష్ణ,




షేక్ సుభాని, మైనేపల్లి, వెంటపల్లి, హరికృష్ణ, కళాసాగర్, కాకరపర్తి, ఎస్.ఎస్.రాజు, జైదాస్, పద్మాదాస్, రావెళ్లలు పాల్గొన్నారు

పద్మగారి జీవిత భాగస్వామి శ్రీపద్మనాభుని సుబ్రహ్మణ్యం, కుమారుడు యస్వంత్, కోడలు సాయిశిరీష ఎంతో శ్రమించి ఈ కార్యక్రమం రూపొందించారు.

వచ్చిన కార్టూనిస్టులందరూ– అందర్నీ నవ్విస్తూ సంతోష పరుస్తున్న తమకు, ఈ విధంగా ఆనందింపజేసిన శ్రీమతి పద్మగారికి అభినందనలు తెలియజేసారు.

# గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు 2024







**మొదటి బహుమతి**

రూ. 3,500/-లు

గెలుపొందిన కార్టూన్.

కార్టూనిస్ట్-భాను





**రెండవ బహుమతి**

రూ. 2,500/-లు

గెలుపొందిన కార్టూన్.

కార్టూనిస్ట్-పద్మ




**మూడవ బహుమతి**


రూ. 1,500/-లు

గెలుపొందిన కార్టూన్.

కార్టూనిస్ట్- శేఖర్

# ప్రత్యేక జ్యూరీ బహుమతులు పొందిన 5 కార్టూన్లు


## ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి













యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మీ స్మారక పురస్కారం-2023

ప్రముఖ కార్టూనిస్ట్
శ్రీ జకీర్ గారికి
అభినందన పూర్వక సత్కారం



**గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు,**
**యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మీ స్మారక పురస్కారం-2024 బహుమతి ప్రదాన సభ**

జనవరి, 26 వతేదీ, గురువారం, విజయవాడ బందరురోడ్డులో రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న 'బాలోత్సవ భవన్‌లో' సాయంకాలం 6గంటలకు.





డాక్టర్ కప్పగంతు రామకృష్ణ
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115


**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**బ**డిలోనూ, ఇంట్లోనూ ఒకటే గోల... రాను రానూ నాకు తెలుగు పిచ్చి ఎక్కువ అయిపోతోందని. నాకు మాత్రం తెలుగులో ఉచ్చారణ దోషం వినిపించినా... అక్షరదోషం కనిపించినా తట్టుకోలేని ఆవేశం వస్తుంది. కన్నతల్లి లాంటి తెలుగుతల్లిని తీవ్రంగా అవమానిస్తున్నట్లు ఆవేదన కలుగుతుంది. అందువల్లే ఎక్కడ తప్పు వినిపించినా, కనిపించినా మొహ మాటపడకుండా చెప్పేస్తాను. దీనికి తెలుగు పిచ్చి అని పేరు పెట్టారు ఇంటా బయటా.

నాకు మాత్రం అది బిరుదుగానే అనిపి స్తుంది.

ఈ ఆలోచనలతో బుర్ర వేడెక్కింది.

కాస్తంత వేడి కాఫీ గొంతులోకి దిగితే కానీ మనసు సాధారణ స్థితిలోకి వచ్చేలా లేదు. సమయం కలిసొచ్చి అది విశ్రాంతి సమయం కూడా కావడంతో బడి బయట ఉండే కాఫీ దుకాణానికి చేరుకున్నా.

నా వాలకం కనిపెట్టిన కోటి (దుకాణం యజమాని) "కూర్చోండి మాస్టారూ!... వేడి కాఫీ కలిపిస్తా!" అంటూ కుర్చీ చూపించాడు.

అలా కుర్చీలో సేదతీరున్నానో లేదో.... వెనకాల నుంచి మాటలు వినిపించాయి.

'ప్రస్తావన వచ్చింది కాబట్టి చెబుతున్నాను. అసలు శ్రీహరి స్థంభం నుంచి నరసింహుడిగా వచ్చిన గట్టం ఉంది చూసావూ.... అబ్బబ్బా... ఏం తీసాడయ్యా పిక్చర్! అబ్బో... సూపరంటే సూపరే!!..."


ఆ మాటలు వింటుంటే కోపం ఒక్కసారిగా నెత్తికెక్కింది.

మహేష్ బాబు సినిమాలో యాక్షన్ సీన్ మాదిరిగా ఒక్కసారిగా కుర్చీని గిరగిరా తిప్పేసా. చేతిలో పుస్తకాలు, సెల్‌ఫోన్ ఎలా పడేసానో నాకే తెలియదు. నా యాక్షన్ సీన్‌కి చేతిలో బీడీ ఒకటే తక్కువ అనిపించింది. అంత మాస్ సీన్ సృష్టించేసా!

క్యాంటీన్‌లో ఉన్నవాళ్ళకి అప్పటికే సీన్ అర్థమైంది. కుర్రాళ్ళు నెమ్మదిగా జారుకోవడం మొదలుపెట్టారు.

వాళ్ళ వైపే వస్తున్నానని అర్థం కావటంతో ఇప్పటిదాకా మాట్లాడిన పరమేశ్వరరావు, అతడి మిత్రులు గుటకలు మింగుతున్నారు.


"అంటే...తప్పేమైనా మాట్లాడితే క్షమించండి మాస్టారూ...క్లాసు మాత్రం తీసుకోకండి. ఇంకెప్పుడూ మీరున్నారో లేదో చూసుకోకుండా క్యాంటీన్‌కి రానంటే రాను. వచ్చినా ఒక్క మాట కూడా మాట్లాడను!" అంటూ కాళ్ళకు మొక్కటం ప్రారంభించాడు పరమేశ్వరరావు.




"తప్పు చేసేసి కాళ్ళ మీద పడితే క్షమిస్తా అనుకుంటున్నావా? నీ తప్పుకి శిక్ష పడాల్సిందే!" అంటూ తప్పొప్పుల క్లాస్ ప్రారంభించా.

"తెలుగంటే ఏమిటనుకున్నావు? కేవలం 56 అక్షరాల భాష మాత్రమే కాదు. మన జాతికి ప్రాణంరా తెలుగంటే! మన సంస్కృతికి జీవనాడిరా తెలుగంటే. నువ్వేదో సినిమా చూసావని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కుదరదు. తెలుగు అక్షరాలు మన జాతి సంపద. ఆ సంపదను కాపాడు కోవాలే కానీ ఇష్టం వచ్చినట్లు నాశనం చెయ్యకూడదు. అలా చేసే అధికారం ఏ ఒక్కరికీ లేదు."




ఒక్క క్షణం ఆగి...

"**ప్రస్థావన** అని ఒత్తి పలక కూడదు. **ప్రస్తావన** అనాలి. ప్రస్తావించడం అంటే చెప్పటం అని అర్థం. అలాగే, **స్థంభం** అన కూడదు. ఎంతగా కెసిపి సిమెంట్‌తో కట్టినా, ఎంత గట్టిగా ఉన్నా స్థంభం అనటం తప్పంటే తప్పే. **స్తంభం** అని మాత్రమే అనాలి. అలాగే రాయాలి. మరోమాట... **గట్టం** కాదు. **ఘట్టం** అనాలి... గట్టం అనే పదానికి అర్థమే లేదు. ఘట్టం అంటే సన్నివేశం అని అర్థం.

వీటిలో ఏ ఒక్కటీ తెలియకుండా ఎందుకు మాట్లాడతారు?!... తెలుగుపౌరులుగా కనీస బాధ్యత లేదా?... నాలుగు వాక్యాలు తప్పు లేకుండా మాట్లాడటం, రాయటం రాకపోతే, తెలుగువాళ్ళు ఎలా అవుతారు?..."


నా ఉపన్యాసం కొనసాగుతూనే ఉంది.

ఇంతలో 'చుర్' మని చేతికి కాలిన బాధ!

"సారీ మాస్టారూ!... చూసుకోలేదు... మీ కోసమే ఇప్పుడే ఫిల్టర్ వేసి మరీ కాఫీ తెచ్చా!" అంటూ కోటిగాడు చేతికి కాఫీ గ్లాసు అందించి వెళ్ళిపోయాడు. కనీసం నేను గ్లాసు పట్టు కున్నానో లేదో కూడా చూడకుండా.

అరచెయ్యి కాలితేనే కానీ ఈ లోకంలోకి రాలేదు నేను. కమ్మటి కాఫీ రుచి ముక్కు పుటా లకు సోకడంతో ఆవేశం ఆవిరైపోయింది.

దృష్టి కాఫీ మీదకు మళ్ళింది.




బతుకుజీవుడా అనుకుంటూ పరమేశ్వర రావు బృందం సెకనులో మాయమైంది.

చటుక్కున ఆలోచన వచ్చి, వేడికప్పు నా చేతికి కావాలనే అంటించిన క్యాంటీన్ కోటి తెలివిని అక్కడి వాళ్ళు సైగలతో అభినందిం చడం నా చూపు దాటిపోలేదు.

✦ ✦ ✦

"అయ్యో!... అయ్యో!... ఏమిటండీ ఈ విపరీతం! రానురానూ మరీ చిన్నపిల్లాడవు తున్నారా? లేదా బుద్ధి మందగిస్తోందా?... అయ్యో! పైగా మీ క్లాసు పిల్లలు రాసిన పరీక్ష పేపర్లండీ. అలా చిందరవందరగా పడేస్తారే. ఏం జరిగింది?" అంటూ పేపర్లన్నీ సర్దుతూ నామీద ఎప్పటిలాగే కస్సుబుస్సులాడుతోంది రత్నం.

"పొరెయ్యక ఏం చెయ్యమంటావు? నరాలు తెగేలా ఒకటికి పదిసార్లు చెప్పా! ఒక్కొక్క పదం విడదీసి, అర్థం చెబుతూ, తేలికైన ఉదాహర ణలతో వివరించా! ఏదీ... బుర్రకెక్కించు కుంటేగా!... క్లాసులో సగంమంది వెధవలు తప్పుల కుప్పలు నా మోహాన పడేసారు... పేపరు దిద్దాలంటే భయమేస్తోంది."

"పిల్లలన్నాక తప్పులు రాయకపోతే ... కావ్యాలు రాస్తారా ఏమిటీ? మరీ విడ్డూరం కాకపోతే..." అంటూ పిల్లల్ని వెనకేసుకొచ్చింది కాంతం. ***(ఆ పిల్లలు చేసిన పొరపాట్లేమిటో వచ్చే సంచికలో మనమూ తెలుసుకుందాం!)***

సరికొత్త సరదా శీర్షిక

# వాక్చిత్రం

సుధామ-9849297958




## దంత'సిరి'


**సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అని కళ్ళ గురించి చెబుతాం గానీ నన్నడిగితే పళ్ళ గురించి కూడా అంత ప్రధానంగానూ చెప్పాలంటాను. పళ్ళంటే యాపిల్ పళ్ళు, జాంపళ్ళు కావండీ! వాటిని కొరికే నోటిలోని పండ్లు అంటే దంతాల గురించి.**

అసలు పొద్దున్న లేవగానే చేసే పని పళ్ళు తోముకోవడమే కదా! కళ్ళెవరూ తోముకోరు. పళ్ళే తోముకుంటారు. పళ్ళు తోముకుంటేనే ఆ రోజుకు మనం సంసిద్ధం అని గుర్తు మరి.

అసలు తినడం అనే ప్రక్రియ లేకపోతే... మనిషి జీవించలేడు. జీవితానికి ప్రధానమైన తిండికి ప్రధానమైనది మరి పళ్ళే కదా!

చిన్నప్పుడు పళ్ళు వస్తున్నాయంటే అమ్మా నాన్నా సంతోషిస్తారు. పాలపళ్ళు అని మురిసి పోతారు. పళ్ళు వచ్చాయంటే ఇంక వాడకం మొదలట్టే పిల్లలు స్వయంగా తింటారన్న ఆనందం అన్నమాట! పళ్ళు తోముకోవడం పిల్లలకు నేర్పించేస్తే ఒక ప్రధాన బాధ్యత నెరవేర్చినట్లే!






పళ్ళు తోముకోడానికి ఒకప్పుడు బొగ్గు... ఉప్పు... కచిక... వేపపుల్ల గట్రా వాడేవారు. ఇప్పుడు రకరకాల పేస్టులు వచ్చేసాయి.

మీ టూత్‌పేస్ట్‌లో ఉప్పు ఉందా?... నిమ్మ కాయ ఉందా?... లవంగం ఉందా?... అంటూ సవాలక్ష ప్రశ్నల ప్రకటనలు వచ్చేస్తు న్నాయి. అసలు టూత్‌పేస్ట్ కన్నా తోముకునే బ్రష్ ముఖ్యంట! పళ్ళు తళతళా మెరవాలంటే టూత్‌పేస్ట్‌లు కాదు కనీసం రెండు నెలలకో సారి బ్రష్షు మార్చాలిట! టూత్‌బ్రష్‌లో అసలు 'ట్రూత్' ఉందన్నమాట!

కొన్ని కంపెనీలు తాజాగా నచ్చని వస్తువుల్ని తిరిగి ఇచ్చేసే పద్ధతి మొదలెట్టి వినియోగ దారులను ఆకర్షిస్తున్నాయి.

అమెరికా లాంటి చోట ఒకసారి వాడి... చూసి... నచ్చకపోతే వాపస్ ఇచ్చేసే పద్ధతి చాలా ప్రచలితంగానే ఉంది.

ఓ టూత్‌బ్రష్షు కొందామని ఓ రాంబాబు షాపుకెళ్లాడు.

దుకాణదారు ఓ బ్రష్షు యిచ్చి 'దీన్ని వాడి చూడండి!... నచ్చకపోతే రేపు తిరిగి ఇచ్చే యండి!' అన్నాడు.

రాంబాబు తీసుకుని మర్నాడు షాపువాడికి ఇచ్చేస్తుంటే- ఆ షాపువాడు నవ్వుతూ తీసు కుంటూ-"అదేమిటోనండీ! ఈ బ్రష్షు ఎవరికీ నచ్చడంలేదు. ఇప్పటికి వందమంది ఇలాగే తిరిగి ఇచ్చేసారు దీన్ని!" అన్నాడు.

వందమంది తోముకున్న బ్రష్‌తో తోముకు న్నానని తెలిసాక రాంబాబు కడుపులో దేవేసి నట్లయిందని వేరే చెప్పాలా?

సరే! పళ్ళ గురించి మాట్లాడుకుంటూ బ్రష్ దగ్గరే ఆగిపోవడం సరికాదుగా!... ఫ్రెష్‌గా సంగతులింకా చెప్పుకోవాలిగా!

అసలే మనిషి భావప్రకటనకు కూడా భాష గురించి కన్నాముందే దోహదం చేసిన వాటిలో పళ్ళున్నాయి సుమండీ!

కోపం వస్తే 'పళ్ళు పటపట కొరకడం'... 'పళ్ళు నూరడం' (నోట్లోనే సుమా! బయటకు తీసి కాదు!) అనేవి ఉన్నాయి. హాయిగా నవ్విన ప్పుడు దంతాల వరుస కనపడి ముత్యాలజల్లు కురుస్తుందిట! పళ్ళికిలించడం అనే భావం కూడా ఉంది.



చిన్నప్పుడు పళ్ళు ఊడిపోవడం జరిగి... తరువాత కొత్తపళ్ళు రావడం మనిషి ఎదుగుదలకు, జ్ఞానాభివృద్ధికి సంకేతం!

'జ్ఞానదంతం' మొలిచింది... అని సంబరపడడం ఉంది కదా! ఊడిపోయిన పిల్లవాడి మొదటి పన్నును భద్రంగా ఓ 'ఆల్బమ్'లో అంటించి భద్రపరచడం కూడా మోడ్రన్ తల్లిదండ్రుల వేడుకే!

పళ్ళ బిగువున కొన్ని సంగతులు వ్యక్తమవుతుంటాయి. అవతలివారి మీద కోపం వస్తే 'పళ్ళు రాలగొడతాను' అని భయపెట్టడం రివాజు!

అసలు ఏదయినా కొరికి తినాలంటే పళ్ళు ముఖ్యం! జంతికలు, చక్కిలాలు, చేగోడీలు మాత్రమే కాదు చెరుకుగడ తినాలన్నా పళ్ళు గట్టిగా ఉండాలి. దానినే 'దంతపుష్టి' అన్నారు.

వృద్ధాప్యం వచ్చినా పళ్ళు ఊడిపోకుండా దంతపుష్టి కలిగి ఉండడం కొందరి అదృష్టం! పళ్ళు లేకపోతే బోసి నోరే మరి! అందుకే 'దంతసిరి' అని అసలైన సంపద దంతాలే అన్నట్లుగా ప్రకటితమైంది!

వైద్యవిద్య చదివేవారిలో 'దంతవైద్యులు' అనగా డెంటిస్టులు కావాలని కోరుకునే వారు బోలెడు మందున్నారు!... సంపాదనకు కళ్ళ డాక్టరు కన్నా పళ్ళ డాక్టరయితేనే బాగుబాగుట! ఎందుకంటే కళ్ళు అయితే రెండే కదా! పళ్ళు అయితే 32పళ్ళు. అంచేత ప్రాక్టీసు ఇబ్బడి ముబ్బడిగా వుంటుంది.

దంత సంరక్షణకు బోలెడు ప్రాముఖ్యం ఇవ్వాలి... ఇస్తాం కూడాను!



**పన్ను కట్టడం డాక్టర్ల పనే కాదు అందరి పనిగా అలా మార్చేసింది ఆర్థిక వ్యవహారాల శాఖ! పన్నుల భారం భరించలేకపోవడమే బ్రతుకులో పెద్ద విషాదం! భగవంతుడు కూడా 'ఆపన్నుల'ను ఆదుకుంటాడని విశ్వసించే ప్రార్థిస్తాం. అభయహస్తానికి స్వామివారిది 'ఆపన్న హస్తం' అని పేర్కొంటాం కదా!**

'పన్నుపోటు' భరించడం కష్టం కాబట్టే అత్యవసరంగా నివారించుకోడానికి సమకడతాం!

అందుకే ఆర్థికశాఖ వారు 'పన్నులు' విధించడం 'పన్నులు' వసూలు చేయడం అంటూ తమ లావాదేవీలకు 'పన్ను' అని పేరెట్టు కున్నారన్నాడు ఒకాయన.

పన్ను కట్టడం డాక్టర్ల పనే కాదు అందరి పనిగా అలా మార్చేసింది ఆర్థిక వ్యవహారాల శాఖ! పన్నుల భారం భరించలేకపోవడమే బ్రతుకులో పెద్ద విషాదం!

భగవంతుడు కూడా 'ఆపన్నుల'ను ఆదుకుంటాడని విశ్వసించే ప్రార్థిస్తాం.

అభయహస్తానికి స్వామివారిది 'ఆపన్న హస్తం' అని పేర్కొంటాం కదా!

అరటిపళ్ళ గెల మీద చెయ్యి వేస్తే సహించలేని షాపువాడు 'పళ్ళు రాల్తాయి జాగ్రత్త!' అని హెచ్చరిస్తాడు.

దాన్ని మనం అపార్థం చేసుకుంటే గొడవైపోతుంది. 'వాడికి నోటినిండా పళ్ళే' అని అదో విచిత్ర సంపదగా అనేవారూ ఉన్నారు.

అంతెందుకు!... వేదాంతం కన్నా 'దంత వేదాంతం' అన్న మాటకు ప్రాచుర్యం ఎక్కువ. ఇంతవరకూ చెప్పిందంతా దంతవేదాంతమే!

ఆత్మకు లాగానే దంతాలకు కూడా ఓ పట్టాన నాశనం లేదు. అవి శాశ్వతం! అందుకే పుర్రెబొమ్మల్లో, కపాలంలో మనకు స్పష్టంగా కనిపిస్తూ నిలిచిపోయేవి దంతాలే!

పుర్రెలో పళ్ళే కొట్టొచ్చినట్లు కనపడుతూ వుంటాయి.

అంచేత పళ్ళ గురించి తూష్ణీ భావం పనికి రాదుస్మీ!

ఇదీ సంగతి!

'దంతధావనం' మొదలెట్టి... దంతాల సంవిధానం 'వే'దంతం, నుండి వేదాంతం వరకూ తెలుసుకోవడమే జన్మసార్థక్యం...

అదే హాస్యానందం!



# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## కిడ్నీదాత 'సుఖీ' భవ!


ఒక పెద్ద బంగ్లా. అందులోనుండి జగదీష్ అనే రిచ్ పర్సన్ వచ్చి కారు ఎక్కబోతున్నాడు.

ఇంతలో అక్కడికి సత్యం అనే మిడిల్ క్లాస్ ఫ్యామిలీ వ్యక్తి వచ్చి "సార్! సార్... కిడ్నీ డోనర్ కావాలని పేపర్లో యాడ్ ఇచ్చింది మీరేనా?" అని అడిగాడు.

"ఔనండి!" అన్నాడు జగదీష్.

ఇస్తే చాలు కిడ్నీ ఇచ్చే వాళ్ళు వుంటారు. కానీ మీరు నాకు రెండు లక్షలు ఇస్తే నా భార్యా బిడ్డల్ని కాపాడిన వాళ్ళవుతారు... ప్లీజ్ సర్!" అని జగదీష్ కాళ్ళు పట్టుకోబోయాడు సత్యం.

"అయ్యో ఏంటండీ ఇది?... మీరు నాకు చేస్తున్న సాయానికి నేనే మీ కాళ్ళు పట్టుకోవాలి!" అని... "నేను మీకు ఇవ్వాల్సిన డబ్బు




"నా కిడ్నీ ఇస్తాను సర్!..." అన్నాడు సత్యం.

"అలాగా!... రండి కారెక్కండి! తొందరగా మా ఫ్యామిలీ డాక్టర్ దగ్గరకు వెళ్దాం!" అని అన్నాడు జగదీష్.

కారు ఎక్కకుండా సత్యం- "సార్ ..." అని పిలిచాడు.

"ఏంటండీ?..."

"మీరు మరోలా అనుకోకండి... నా కిడ్నీ ఇస్తే ఎంతిస్తారు?"

"మీకు ఎంత కావాలో చెప్పండి?"

"ఎక్కువ అనుకోకపోతే... రెండు లక్షలు ఇస్తారా?"

జగదీష్ ఆలోచిస్తున్నాడు.

"ఇంకేమీ ఆలోచించకండి సర్! పదివేలు

గురించి ఆలోచించడం లేదయ్యా... నీ కిడ్నీ తీసుకున్నానని మీ వాళ్ళు నా మీద కేసు పెట్టి నన్ను కోర్టుకు లాగుతారేమోనని ఆలోచిస్తున్నాను." అన్నాడు జగదీష్.

"మీరు అలాంటి భయాలేమీ పెట్టుకోకండి సార్!... ఈ విషయం మా ఇంట్లో అందరికీ చెప్పే వచ్చాను!" అన్నాడు సత్యం.

"మిమ్మల్ని చూస్తుంటే ఎంత కష్టాల్లో వున్నారో అర్థమౌతోంది. మీరు అడిగిన రెండు లక్షలు ఇస్తాను. నాతో కార్లో రండి... మా ఫ్యామిలీ డాక్టర్ దగ్గరకు వెళ్దాం!" అని జగదీష్ అనడంతో గబుక్కున కార్లో కూర్చున్నాడు సత్యం.

✦✦✦

డాక్టర్ గదిలోకి సత్యం ను తీసుకుని జగదీష్ వచ్చాడు.

"డాక్టర్ గారు! పేపర్లో మనం ఇచ్చిన యాడ్ చూసి కిడ్నీ ఇస్తానని వీరు వచ్చారు."

"బాగా ఆలోచించుకునే ఈ నిర్ణయానికి వచ్చారా?" సత్యంను ఉద్దేశించి అడిగాడు డాక్టర్.

డాక్టర్ మాటకు జగదీష్ అడ్డుతగులుతూ-

"డాక్టర్ గారు...నేను వీరితో అన్ని మాట్లాడాకే ఇక్కడకు తీసుకొచ్చాను గానీ, మిగతా ఏర్పాట్లేవో చూడండి!" అని అన్నాడు కూసింత చిరాకుగా.

"చూడండి జగదేశ్ గారు! ఈయనకు ఎంత కష్టం వుంటేనో తన కిడ్నీ అమ్ముకోడానికి వచ్చుంటాడు. అలా అని వీరి వీక్నెస్‌ని మనం క్యాష్ చేసుకోకూడదు. అది పాపం! పైపెచ్చు నేరం కూడా!" అని సత్యం వైపు తిరిగి...

"మీరోసారి నా ల్యాబ్ రూమ్ లోకి రండి!" అని అన్నాడు.

డాక్టర్ వెంట ల్యాబ్ రూమ్ లోకి నడిచాడు సత్యం.

✦✦✦

ఆ ల్యాబ్ రూమ్‌లో మనిషి అవయవాలు బయటికి కనబడుతున్న మనిషి మోడల్ వుంది...దానిలోని శరీర భాగాలను చూపెడుతూ- "మన శరీరంలో కిడ్నీ ఎంత ముఖ్యమైన భాగమో... అది ఎలా పనిచేస్తుందో తెలీక మీరీ తొందరపాటు నిర్ణయం తీసుకుని వుంటారు." అని అన్నాడు డాక్టర్.

"అలాంటిదేమీ లేదు డాక్టర్!" అని సత్యం ఏదో చెప్పబోతుంటే...


"నేను నమ్మను.. ఓ డాక్టర్‌గా ఆరోగ్యం గురించి తెలీని వాళ్ళకు తెలియజెప్పడం నా బాధ్యత!" అని మనిషి మోడల్‌ని వెనుక వైపు తిప్పి- "ఇదిగో! ఇవే కిడ్నీలు. మన శరీరంలో వెనుక వైపు వుంటాయి... ఫిల్టర్‌లా పని చేస్తాయి. మనం తినే ఆహారంలో పోషక పదార్థాలు జీర్ణం అయిపోగా మిగిలిన మలినం ఈ కిడ్నీస్ ద్వారా ఫిల్టర్ అయి బయటకు వస్తుంది... కిడ్నీలు చెడిపోతే ఏమౌతుందో తెల్సా?"

సత్యం రియాక్షన్ ఏంటో డాక్టర్ ఓ సారి



## నవ్వు కొమ్మచ్చి

సరసి




చూసి– "ఆ మలినం అంతా శరీర మంతా వ్యాపించీ...రక్తం విషమయ మైపోతుంది తెల్సా?" అని చెప్పడం ఆపాడు డాక్టర్.

"ఈ విషయాలన్నీ తెలియక పోవడానికి నేనేమీ చదువురాని వాడ్ని కాదు డాక్టర్!... ఐ యాం ప్రొఫెసర్ ఇన్ బయాలజీ." అని అన్నాడు సత్యం.

దానికి డాక్టర్ ఆశ్చర్య పోయి–

"అలాగా! బయాలజీ ప్రొఫెసర్ అయి వుండి అఫ్టాల్ డబ్బు కోసం కిడ్నీని అమ్ముకుంటారా? ఇదేదో మీరు ఆవేశంతో తీసుకున్న డెసి షన్‌లా వుంది... కాసేపు ఇక్కడే కూర్చోని ప్రశాంతంగా ఆలోచించు కుని మీ నిర్ణయం ఏంటో చెప్పండి."

"డాక్టర్ గారు!... నా ప్రాబ్లం ఏంటో చెబితే మీరు ఇలా మాట్లాడరు. ప్రస్తుతానికి నాకు డబ్బు చాల అవసరం. కాబట్టి నా నిర్ణయాన్ని నేను మార్చుకోలేను!" అన్నాడు సత్యం.

"ఆల్ రైట్!... మీ నిర్ణయం అదే అయిన ప్పుడు మీకో ముఖ్యవిషయం చెప్పడం నా బాధ్యత. కిడ్నీ తీసేసే ప్రాసెస్‌లో మీ ప్రాణానికే ముప్పు కలగొచ్చు!" అని వార్న్ చేశాడు డాక్టర్.

"నో ప్రాబ్లం డాక్టర్!... నా కిడ్నీ గురించి మీరు టెస్టులేవో స్టార్ట్ చేయండి... ప్లీజ్!" అని అన్నాడు సత్యం.

✦✦✦

జగదీష్ దగ్గరకు డాక్టర్ వచ్చి– "జగదీష్ గారు! వీరికి అన్ని టెస్టులూ చేశాను. ఇక మీ ఆవిడకు వీరి కిడ్నీ ఇవ్వచ్చు!" అని అన్నాడు.

"మరైతే ఆపరేషన్ వెంటనే స్టార్ చేయండి డాక్టర్" ఆత్రుతగా అన్నాడు జగదీష్.

సత్యం వైపు డాక్టర్ తిరిగి– "ఇదిగో కన్సం! ఈ ఆపరేషన్ నా ఇష్ట ప్రకారమే జరుగు తోంది. నా చావుబతులకు నాదే పూర్తి బాధ్యత అని వుంది... బాగా చదువుకుని సంతకం చేయండి." అని ఇచ్చాడు.

సత్యం అదేమీ చదవకుండా... ఫాం మీద టక్కున సంతకం చేసేశాడు.

తర్వాత... సత్యంను తీసుకుని ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళారు.

ఆపరేషన్ మొదలైంది.

ఆ గదిలో వున్న దేవుడి ఫోటోకు మొక్కు కుంటూ టెన్షన్‌గా వున్నాడు జగదీష్.

నాలుగు గంటల పాటు జరిగిన ఆపరేషన్ తర్వాత జగదీష్ దగ్గరకు డాక్టర్ వచ్చి–

"ఆయన నుండి కిడ్నీ తీసుకోవడం జరి గింది. ఇంకో గంటలో మీ ఆవిడకు ఈ కిడ్నీని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేస్తాం. ఇక ఆయనకు డబ్బు ఇచ్చి పంపేయండి!" అని అన్నాడు.

సత్యం వున్న చోటుకు జగదీష్ వచ్చి రెండు లక్షలు ఇచ్చాడు.

"థ్యాంక్యూ సర్ ! మీరు చేసిన ఈ సాయం నేను ఎప్పటికీ మర్చిపోను!..." అని జగదీష్ కాళ్ళు పట్టుకున్నాడు సత్యం.

సత్యాన్ని వారిస్తూ–

"సత్యం గారు! డబ్బుదేముందీ ఈ రోజు కాకపోతే రేపు సంపాదించుకోవచ్చు. కానీ మీరు?... మీ ప్రాణాల్ని కూడా లెక్క చేయ కుండా కిడ్నీ ఇచ్చారు. ఓ మనిషిగా ఇంతకంటే సాయం ఏముంటుంది?..." అని కృతజ్ఞతగా అన్నాడు జగదీష్.

"నిజానికి నా అవసరమే నన్నీ పని చేయిం చింది. వస్తాను సర్ !" అని మరోసారి జగదేష్ కాళ్ళకు నమస్కరించి కళ్ళనుండి వస్తున్న ఆనంద భాష్పాలతో అక్కడినుండి వడివడిగా వెళ్ళిపోయాడు సత్యం.

"పాపం ఈయనకు ఏ అవసరం ఏంటో... కిడ్నీనే అమ్ముకున్నాడు." అని లోలోన అను కున్నాడు జగదీష్.

✦✦✦

ఓ గదిలో దమయంతి అనే ఆవిడ వయ్యా రంగా పడుకుని సెల్‌ఫోన్ చూస్తూ వుంది.

ఇంతలో ఆమె పక్కన రెండు లక్షల డబ్బు కట్టలు వచ్చి పడ్డాయి.

ఆ డబ్బును చూస్తూ–

"ఈ రెండు లక్షలు ఇంత తొందరగా ఎలా సంపాదించావ్?" ఆశ్చర్యంగా అడిగింది దమయంతి.

"అది నీకు అనవసరం... ఒక నైట్‌కి నీ రేట్ రెండు లక్షలు అన్నావు గా తీసుకో!" అని దమయంతి పక్కన వచ్చి కూర్చున్నాడు సత్యం, తన చేతికి కట్టుకున్న మల్లెపూలు వాసన చూస్తూ.

*(చిరంజీవి గారి విజేత సినిమాకు డైలాగులు రాసిన నా గురువుగారు శ్రీ జంధ్యాలగారికి క్షమాపణలతో)*



# సిటీలో సంక్రాంతి సంబరం!





కండ్లకుంట శరత్ చంద్ర
+1(236)880-1676

**"సంక్రాంతి సంబరాల్లో భాగంగా జనవరి 14వ తేది ప్రత్యేక కార్యక్రమాలు.. ఉదయం 9 గంటలకి 'జంతువు లాంటి మనిషి' సినిమా దర్శకుడితో ఇంటర్వ్యూ. 10 గంటలకి సంక్రాంతి స్పెషల్ మూవీ 'నరికేస్తా బిడ్డా....' ఇక మధ్యాహ్నం..."**

అప్పటిదాకా డైనింగ్ టేబుల్ దగ్గర భోజనం చేస్తూ, టీవీలో వస్తున్న యాడ్ చూస్తున్న రమేష్, తన సెల్ ఫోన్ మోగడంతో అందుకుని చూసాడు. అప్పుడే వచ్చిన తాజా వాట్సాప్ మెసేజ్ చదివినకొద్దీ రమేష్‌కు బీపీ పెరిగి పోతోంది. ప్లేట్ లో ఉన్న అప్పడాన్ని హింసించి మరీ, తింటున్న సాంబార్ అన్నంలో కలిపే శాడు. మజ్జిగ, కూర, మామిడికాయ బద్ద, నెయ్యి నూనె ఉప్పు... డైనింగ్ టేబుల్ మీద ఉన్న అన్ని పదార్థాలు తన ప్లేట్‌లో వేసు కుంటూ... అసహ్యంగా కలుపుతూ గుటుక్కు గుటుక్కున తినసాగాడు.

రమేష్ వాలకం చూస్తున్న భార్య సీత వొయిక్ వోయిక్ అంటూ సింక్ దగ్గరకు పరుగెత్తి, వాంతి చేసుకుంది.

రమేష్, సీత హైదరాబాద్‌లో ఓ అపార్ట్ మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. ఇద్దరూ సాఫ్ట్ వేర్ ఇంజ నీర్లు. హైటెక్ సిటీలో ఉద్యోగాలు.

"ఓహ్...సారీ! ఈ మెసేజ్ చదివేసరికి... ఇలా..." అన్నాడు రమేష్.

"ఇంతకు ఏం మేసేజ్ అది?" అంది సీత.

"అమెరికా నుండి భాస్కరం మామయ్య, ఆయన భార్య వరలక్ష్మి అత్తయ్య ఇద్దరు వస్తు న్నారట!"అన్నాడు.




"అయితే!?"అంది.

"వాళ్ళు మన పెళ్లికి రాలేకపోయారు కదా! అందుకని సరాసరి మన ఇంటికే సంక్రాంతికి వస్తున్నారట!"

"అయితే?... ఏ బందిపోటు దొంగలో... రౌడీలో వస్తున్నట్టుగా ఆ భయం, ఆవేశం ఏంటి? వారు మంచివారు కాదా?"

"అయ్యో! చాలా మంచివారు సీతా! సమస్య అది కాదు. ఆయన పిల్లలు కూడా అమెరికాలో స్థిరపడ్డారు. అక్కడే పెళ్ళిళ్లు చేసుకున్నారు. అందుకే వాళ్ళు భారత్‌కు తక్కువగా వస్తుం టారు. చాలా ఏళ్ళ తర్వాత వాళ్ళు సంక్రాంతి పండుగ సంబరాలు మనతో కలిసి చేసుకోవా లని వస్తున్నారు!" అన్నాడు రమేష్.

"అయితే?..."

"నీకు ఇంకా విషయం అర్థం కాలేదా?... సంక్రాంతి సంబరాలంటే ఇంకా 1980లు, 1990లలో ఎలా ఉండేవో అలా ఉంటాయి అనే భ్రమలో ఉన్నారు వాళ్ళు. ఈ హైదరాబాద్ అపార్ట్‌మెంట్లు, టౌన్‌షిప్ల కల్చర్‌లో ఇక్కడ ఎక్క డైనా సంక్రాంతి సంబరాలు కనిపిస్తున్నాయా చెప్పు? హరిదాసులు ఎక్కడ? గంగిరెద్దులు ఎక్కడ?... ఏ ముగ్గులపోటీల దగ్గరో తప్ప.. సంప్రదాయం కనిపించే ప్రదేశాలు వెతకా లంటే ఆకాశమంత భూతద్దం కావాలి. అసలే ఆ వచ్చేవాళ్ళు చాలా ఆశలు పెట్టుకున్నట్టు... ఆయన మెసేజే చెప్తోంది!" అన్నాడు దీనంగా.

సీతకు విషయం అర్థం అయ్యింది.

"మా బాబాయ్ గారి తమ్ముడు ఉన్నాడు. వాడి పేరు పండు. తెలుసుగా మన పెళ్లిలో హడావుడి చేశాడు. వాడికి సలహాలరావు అని మేమంటాం! వాడిని దింపితే?" అంది సీత.

"అంటే మంచి సలహాలు ఇస్తాడంటావా?"

"సలహాలు ఇవ్వడమేంటి! అవసరమైతే వాడే గంగిరెద్దులా మారినా మారతాడు... మీ కెందుకు చింత! నేను ఫోన్ చేస్తాను కదా!

సీత ఫోన్ చేసిన రెండు గంటల తర్వాత పండుగాడు వాళ్ళ ఇంటికి వచ్చాడు.

రమేష్, సీత వారి సమస్య ఏమిటో పండు గాడికి వివరించారు.

పండుగాడు మొత్తం విని– "ఓస్ ఇంతేనా! దీనికే ఇంత కంగారు పడతారేంటి? నేను

చూసుకుంటాను కదా! వాళ్లను రానివ్వండి. వాళ్ళ అతిథి మర్యాదలు మీరు చూసుకోండి! వాళ్ళకి ఏమేం కావాలో నేను చూసుకుంటాను. కాకపోతే మీ సహకారం కూడా కావాలి. కాస్త డబ్బు కూడా ఖర్చవుతుంది!" అని చెప్పాడు.

వాళ్ళిద్దరూ అతని కాన్ఫిడెన్స్ చూసి... ముచ్చటపడి... సరేనన్నారు.

ఆ రోజు రానే వచ్చింది. అమెరికా నుంచి భాస్కరం, వరలక్ష్మి విమానం దిగారు. రమేష్, సీత ఎయిర్‌పోర్టుకు వెళ్లి వారిని రిసీవ్ చేసుకుని ఇంటికి తీసుకొచ్చారు.

చాలా సంవత్సరాల తరువాత, భారతదేశం రావడంతో వాళ్ళకు సంబరంగా ఉంది.

సంక్రాంతి పండగ ఇంకో మూడు రోజులు ఉంది. అయినా సరే ప్రతిరోజు ఇంటి ముందు ముగ్గు ఉంటుందా లేదా అన్నది ఈ రోజుల్లో పెద్ద ప్రశ్నే! ఏ జనవరి ఒకటో తేదీనో, జనవరి 14వ తేదీనో...కాస్తో కూస్తో ఇంటిముందు, అనువైన ప్రదేశం ఉన్న వాళ్లు, ముగ్గు వేయాలి అనే ఉత్సాహం ఉన్న వాళ్లు, సంప్రదాయాన్ని ఇంకా కాపాడాలి అన్న తపన ఉన్నవాళ్లు, తమ పెద్దలు నేర్పించిన దాన్ని పాటిస్తున్న వాళ్లు తప్ప, మిగతా చాలా మంది, ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మానేశారు.

కుశల ప్రశ్నలు అయ్యాక, భోజనం చేసేటప్పుడు.. అమెరికా నుంచి వచ్చిన వరలక్ష్మి, అడగనే అడిగింది. "ఏం అమ్మాయి! రేపు ఉదయం మీ ఫ్లాట్ ముందు ఏ ముగ్గు వేస్తున్నావు?"


ఆ ప్రశ్న వినగానే సీతకు గుండెల్లో రాయి పడినట్టు అయ్యింది. తనకు ముగ్గు వేయడం చేతకాదు. ఆ విషయం ఆమెకు చెప్తే బాగోదని, నవ్వి, "చూస్తారుగా పిన్ని! చాలా మంచి ముగ్గు వేసాక చూద్దురుగాని!" అని మాత్రం అంది.

ఇక ఆ చర్చ సాగలేదు వేరే టాపిక్ వచ్చేసరికి 'బతికాను జీవుడా!' అనుకుంది సీత.

రాత్రి మళ్ళీ ఒకసారి రమేష్, పండుగాడికి ఫోన్ చేసి, "రేపు మా ఇంటి ముందు ముగ్గు ఉండాలి! మరి ఏం చేస్తావ్?" అన్నాడు.

"మీరు ప్రశాంతంగా నిద్రపోండి బావ!... ఎందుకు అంత కంగారు? నేను చూసుకుంటానుగా!" అన్నాడు.

పోయిన ఏడాది ముగ్గుల పోటీలలో ఫస్ట్ ప్రైజ్ తెచ్చుకున్న ఆండాలమ్మ గారి ఇంటికి వెళ్లి కాళ్ళవేళ్ళబడి బ్రతిమిలాడి మూడు రోజుల పాటు ముగ్గు వేయడానికి ఐదువేల రూపాయలు ఇస్తానని ఒప్పించి... ఉదయమే తన కారులో ఎక్కించుకుని మూడు గంటలకే ఆమెను వీళ్ళ ఇంటి ముందుకు తీసుకొచ్చి, ఆ ఫ్లాట్ ముందు ఒక అద్భుతమైన ముగ్గును వేయించి, ఆమెను తీసుకొని వెళ్ళిపోయాడు పండు.



సీత టెన్షన్ టెన్షన్తో ఉదయం నాలుగు గంటలకు లేచి, తలుపు తెరిచి చూసింది.

ఎదురుగా అద్భుతమైన ముగ్గు.

"హమ్మయ్య!" అనుకుంది.

కానీ రమేష్ వచ్చి చూసి, "ముగ్గు బానే ఉంది కానీ, మధ్యలో గొబ్బెమ్మలు లేకపోతే ఇంకేమైనా ఉందా! ఫోన్ చెయ్ పండుగాడికి!" అన్నాడు.

వెంటనే సీత, పండు గాడికి ఫోన్ చేసింది.

"ఓ! అదొకటి ఉంది కదూ! సరే మీరు కూల్గా ఉండండి... నేను చూసుకుంటాను కదా!" అని ఫోన్ పెట్టేసాడు.


హైదరాబాద్లో గేదెల పాపమ్మ ఇంటికి వెళ్ళి...బేరం ఆడి, ఓ అరకిలో పేడ కొనుక్కుని, వాటితో గొబ్బెమ్మలు చేసి, వీళ్ళ ఇంటి ముందున్న ముగ్గులో పెట్టి, చల్లగా జారుకున్నాడు.

ప్రయాణం చేసి ఉండడంతో బాగా అలసిపోయి ఏడు గంటలకు నిద్ర లేచారు వరలక్ష్మి, భాస్కరం. వరలక్ష్మి బాత్రూంకి వెళ్లడం కంటే ముందు, ఇంటి ముందు ముగ్గు ఉందా లేదా చూడడానికి వచ్చింది.

ఇంటి ముందు ముగ్గును గొబ్బెమ్మలను చూసి సంబరపడిపోయి అప్పుడు బాత్రూం వైపుకు వెళ్ళింది వరలక్ష్మి.

ఈవిడ వాలకాన్ని సీత ఓ కంట కనిపెడుతూనే ఉంది.

ఉదయం టిఫిన్లు అయ్యాక, అప్పుడు అడిగాడు భాస్కరం-"మరి ఈ టౌన్షిప్ లోపలికి,




గంగిరెద్దులను ఆడించే వాళ్ళు వస్తారా? లేకపోతే, ఇక అంతేనా?" అన్నాడు.

రమేష్- "లేదు!లేదు!!... ఇది అమెరికా కాదండీ. భారతదేశమండి! గంగిరెద్దుల వాళ్ళు వస్తారు. కాకపోతే ఫ్లాట్ లోపలికి తీసుకురావడం కష్టం కదా! అందుకని ఈ టౌన్షిప్ బిల్డింగ్ గేట్ ముందుకు గంగిరెద్దులు వస్తాయి. అక్కడికి వెళ్లి మేము కావాల్సినవి సమర్పిస్తాం!" అన్నాడు.

"ఓహో! అలాగా అయితే గంగిరెద్దు వచ్చినప్పుడు నాకు చెప్పు నేను కచ్చితంగా కిందికి వెళ్లి చూసి మరీ వస్తాను!" అన్నాడు భాస్కరం.

"అయ్యో... దాందేముంది!" తప్పకుండా అన్నాడు రమేష్.

సీత ఈ సంభాషణ విని, గబగబా తన గదిలోకి వెళ్లి పండు గాడికి ఫోన్ చేసి మరీ చెప్పింది.

పండుగాడు ప్రశాంతంగా విని-"నువ్వు కూల్గా ఉండు అక్క! నేను చూసుకుంటాను కదా!" అన్నాడు.

"ఏం చూసుకుంటావో ఏమో! ఇంత పెద్ద సిటీలో గంగిరెద్దును ఎక్కడి నుండి సంపాదిస్తావు?" అంది.

"అబ్బా! అవన్నీ నీకెందుకు? నేను ఉన్నానుగా!" అన్నాడు పండు.

ఆ తర్వాత పండు, కారు వేసుకుని, సిటీ అవతల ఒక గ్రామానికి వెళ్ళాడు.


ఎద్దులు అమ్మేవాళ్ళ దగ్గరికి వెళ్ళాడు.

"కాసేపు మీ ఎద్దును అద్దెకు ఇస్తారా బాగా డబ్బులు ఇస్తాను! దీన్ని గంగిరెద్దులాగా అలంకరించి నాకు ఇవ్వాలి. మళ్లీ మీ ఎద్దును మీకు తీసుకొచ్చి ఇస్తాను. కొన్ని గంటల వ్యవహారం అంతే!... నేను మీకు ఐదువేల రూపాయలు ఇస్తాను!" అన్నాడు పండుగాడు.

"పదివేల రూపాయలు అయితే ఓకే!..." అన్నాడు అతను.

మొత్తానికి కింద మీద పడి బేరాన్ని ఎనిమిది వేల రూపాయలకు తెగగొట్టాడు పండు.

ఆ తర్వాత ఆ ఎద్దు మనిషి-"మరి నాతో పాటు ఇంకొక ఆయన కూడా వస్తాడు. మా ఇద్దరికీ కూడా టీఏ,డీఏ ఇవన్నీ కూడా నువ్వే చూసుకోవాలి." అన్నాడు.



"సరే భయ్యా! పద నేను చూసుకుంటాను కదా!" అన్నాడు పండు.

గంగిరెద్దులాగా ఆ ఎద్దును అలంకరించి, ఒక మినీ వాహనంలోకి ఎక్కించి, ఈ టౌన్ షిప్ దగ్గరికి వచ్చి, దాన్ని కిందకి దింపారు.


పండుగాడు, సీతకు ఫోన్ చేసి– "అక్క!... గంగిరెద్దు రెడీ! తొందరగా బావను ఆ దంపతులను కిందికి పంపించు. పని అవగానే మళ్ళీ వెనక్కి పంపించాలి దీన్ని!" అన్నాడు.

ఆ తర్వాత, సీత, రమేష్, భాస్కరం, వరలక్ష్మి గేటు దగ్గరికి వచ్చారు. ఓ పాతిక మంది అక్కడ చేరి ఆ గంగిరెద్దుల వాళ్లకు డబ్బులు ఇస్తూ నిలబడి ఉన్నారు. ఈ తతంగం ఈ వ్యవహారం చూసి భాస్కరానికి ముచ్చటేసింది.

'ఆహా ఆహా! అచ్చం చిన్నప్పుడు మా గ్రామాలలో ఉన్నట్టే ఉంది... ఇంకా అపార్ట్‌మెంట్ కల్చర్‌లో ఈ గంగిరెద్దులు మాయం అయ్యాయేమో అనుకున్నాను. ఇంకా ఉన్నాయన్న మాట!" అనుకుంటూ సంబరపడిపోయాడు.

అయితే, ఆ ఎద్దులు ఆడించే ఆయనకు గంగిరెద్దులాగా ఎలా ఆడించాలో తెలియక పోవడంతో కింద మీద పడుతూ సినిమా డైలాగులు చెబుతూ ఉన్నాడు.

అది చూసిన భాస్కరం–"ఏమయ్యా! కొత్తగా ఈ గంగిరెద్దు ఫీల్డ్‌లోకి వచ్చావా ఏమిటి? మీ ఇంట్లో వాళ్ళు నీకు ట్రైనింగ్ ఇవ్వలేదా? అసలు ఎలా ఆడించాలో తెలుసా గంగిరెద్దును!... చూడు, నేను ఎలా ఆడిస్తానో..." అని గంగిరెద్దు వైపు తిరిగి–"అయ్యగారికి దండం పెట్టు!" అన్నాడు.




అది అసలు కదలలేదు.

"అయ్యగారికి దండం పెట్టు... అనగానే, ఇదిగో తల ఇలా ఊపాలి!" అని భాస్కరం తానే తన తలను, గంగిరెద్దులాగా ఊపి మరీ, శిక్షణ ఇవ్వబోయాడు. భాస్కరం చేసే డాన్స్ చూసి, చుట్టుపక్కల ఉన్న పిల్లలందరూ కేరింతలు కొట్టారు.

ఎద్దులాయన వంక చూసి–"ఎందుకు ఈ ఎద్దు తల ఊపడం లేదు?" అన్నాడు భాస్కరం.

దానికి ఎద్దులాయన–"సార్! నేను ఈ మధ్య కొత్తగా వచ్చాను. అందువల్ల ఈ ఎద్దు ఇంకా నాకు అలవాటు కాలేదు. ఇప్పుడిప్పుడే ట్రైనింగ్ ఇస్తున్నాం. వచ్చే సంక్రాంతికి చూడండి మీరు. ఏం చెబితే అది చేస్తుంది!" అన్నాడు.

"సరేలే! మళ్లీ దీనికోసం వచ్చే సంవత్సరం అంత దూరం నుంచి రావాలా? సరే... సంక్రాంతి పండుగనాడు గంగిరెద్దును దర్శనం చేయించావు. చాలు! నందీశ్వరుని దర్శనం చేసుకున్నంత సంతోషంగా ఉంది!" అన్నాడు భాస్కరం.

ఆ తర్వాత, తాను అమెరికా నుంచి, గంగిరెద్దు మీద వేయడం కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన సూటు, చొక్కా ప్యాంటు...బ్యాగులో నుంచి తీసి, గంగిరెద్దు మీద వేశాడు. ఆ తర్వాత, మరో సంచిలో నుంచి ఎద్దులాయన కోసమని, ఒక జత బట్టలు తీసి మరీ ఇచ్చాడు భాస్కరం. అంతే కాకుండా వరలక్ష్మి తాను తీసుకొచ్చిన అమెరికన్ డాలర్లలో ఒక వంద డాలర్ నోటు ఆయన చేతికి ఇచ్చింది.

ఇక తర్వాత, వాళ్ళిద్దరూ అక్కడ నుంచి మరో అపార్ట్‌మెంట్ వైపుకు కదిలారు.

'ఏది ఏమైతేనేం! పండుగాడి దెబ్బతో ఒక ఎద్దు, గంగిరెద్దుగా మారబోతోంది!...' అని సంబర పడిపోయాడు రమేష్.

"ఇంట్లో అరిసెలు, బొబ్బట్లు...సంక్రాంతికి పిండి వంటలు చేద్దామా అమ్మాయి!" అంది వరలక్ష్మి.

"మీరు ఎందుకండీ కష్టపడతారు? నేను చూసుకుంటాను కదా! మీరు ప్రశాంతంగా ఏదైనా సినిమాకు వెళ్లి రండి. లేదా షికారుకు



వెళ్లి రండి. నేను వంటి చేత్తో చేస్తానుగా!" అంది సీత.

"మా తల్లే మా తల్లే! సరేనమ్మాయ్! హైదరాబాదులో మాకు తెలిసిన వాళ్ళు ఉన్నారు... వాళ్లను కలిసేసి వస్తాం! అయితే ఎక్కువగా కష్టపడకు. నేను వచ్చాక కాస్త సహాయం చేస్తాను కదా!" అంది వరలక్ష్మి.

"అబ్బే! మీరు మాకు అతిథులండీ! మీరు ఏమి పని చేయక్కర్లేదు. నేను చూసుకుంటాను కదా! మీరు ప్రశాంతంగా వెళ్లి రండి. నేను వండి పెడతాను కదా!" అంది సీత.

ఇక భాస్కరం-వరలక్ష్మి వాళ్లకు తెలిసిన వాళ్ళను పలకరిద్దామని వెళ్లిపోయారు.

వెంటనే సీత, పండుగాడికి ఫోన్ చేసింది.

"అరిసెలు, బొబ్బట్లు కావాలిరా!" అంది.


"దాందేముంది! ఆన్‌లైన్లో పెట్టుకుంటే వస్తాయిగా? దీనికి కూడా నాకు ఫోన్ చేయాలా! అన్నాడు."

"నేనదే అనుకున్నానురా! కానీ ఆ షాపుల వాళ్ళు ఏ నాలుగైదు రోజుల క్రితం చేసినవో మనకు డెలివరీ చేస్తారేమో?!"

"సరే!" అని ఫోన్ పెట్టేశాడు పండుగాడు.

ఆ తర్వాత, తన స్నేహితుని ఇంటికి వెళ్లి, అతడి బామ్మని బతిమాలాడు.

అయితే, ఆమె నవ్వి-"అరిసెలు బొబ్బట్లు చేయాలంటే ఏదో టక్కున ఉప్మా చేసినట్టు చేసేయడం అనుకున్నావా? అరిసెలు చేయడం అంత సులభమైన విషయం కాదు. ముందు, నేను చెప్పినవన్నీ సిద్ధం చేసుకుని, నానబోసి పెట్టుకోమని చెప్పు. సరేనా!"




పండు, బామ్మగారు చెప్పిన లిస్టు తీసుకుని, సీతకు వాట్సాప్‌లో పంపించాడు. సీత, కావాల్సిన పదార్థాలు అన్నింటిని నానబెట్టి, సిద్ధం చేసి పెట్టింది.

వరలక్ష్మి, భాస్కరం ఇంటికి వచ్చాక ఆ నానబెట్టిన పదార్థాలు అన్నీ చూసి, వరలక్ష్మి సంతృప్తికరంగా తలాడించి- "సరిగ్గా కావాల్సినంత చక్కగా నానబెట్టావ్! అమ్మాయి!" అంది వరలక్ష్మి.

సీత పొంగిపోయింది.

ఆ తర్వాత, మరుసటి రోజు మళ్లీ వీళ్లను తీసుకొని రమేష్ బాగా క్యూలైన్ ఉండే ఒక దేవాలయానికి వెళ్ళి... వాళ్ళు ఇంటికి వచ్చే సరికి సీత కావాల్సిన పిండి వంటలన్నీ చేసి పెట్టి ఉండడం చూసి వరలక్ష్మి, భాస్కరం సంబర పడిపోయారు.

సీతను దగ్గరికి తీసుకొని,"ఆహా! ఈ రోజుల్లో ఇంత చక్కగా, పిండి వంటలు ఇంత వేగంగా వండిపెట్టిన అమ్మాయిని చూడడం ఇదే మొదటిసారి కదండి! ఒరే రమేష్ నువ్వు చాలా చాలా అదృష్టవంతుడివిరా!..." అని మెచ్చుకుంది వరలక్ష్మి.

సాయంత్రం ఐదు గంటలకు, పండుగాడి మెసేజ్ వచ్చింది. సీత చూసింది. అందులో...

"హరిదాసు వచ్చాడు అందరూ కిందికి వచ్చేయండి!" అన్న మెసేజ్ ఉంది.

వెంటనే సీత, రమేష్‌కు, భాస్కరానికి, వరలక్ష్మికి విషయాన్ని చెప్పింది.

అందరూ రెడీ అయ్యి, బియ్యం, డబ్బులు, నూతన వస్త్రాలు తీసుకొని కిందికి వచ్చారు.

ఆ హరిదాసుగా వచ్చింది ఇంకెవరో కాదు. పండుగాడే. హరిదాసు లాగా గెటప్ వేసుకుని, చేతుల్లో చిడతలు పట్టుకొని, కాషాయ వస్త్రాల లోనూ, గజ్జలు కట్టుకొన్న కాళ్లతోనూ, తలమీద రాగి పాత్రతోనూ, నిలువు నామంతోనూ, గేటు ఎదురుగా ప్రత్యక్షమయ్యాడు.

"హరిలో రంగ హరి! హరిలో రంగా హరి!" ఇది మాత్రం బాగానే అంటూ, మిగతా ఏమనాలో తెలియక, "రండి నాయనలారా! రండి, రండి, రండి!" అని పిలాసాగాడు.



భాస్కరం, వరలక్ష్మి వచ్చి...నమస్కారం పెట్టి– "హరిదాసు దర్శనం శుభదాయకం!" అన్నాడు భాస్కరం.

వరలక్ష్మి, పండుగాడి తల మీద ఉన్న పాత్రలో బియ్యాన్ని పోసింది. సీత కూడా ఆ పాత్రలో బియ్యాన్ని పోసింది. హరిదాసుకు సంభావనగా డబ్బులు ఇచ్చారు.

ఆ టౌన్‌షిప్‌లో ఉన్న... ఇతరులు కూడా డబ్బులు, బియ్యం తీసుకురాసాగారు.

భాస్కరం, వరలక్ష్మి హరిదాసుతో ఒక సెల్ఫీ కూడా తీసుకున్నారు.

ఆ తర్వాత, వాళ్లు ఇంట్లోకి వెళ్లిపోయారు.

✦✦✦

రమేష్, సీత పెళ్లి ఫోటోల ఆల్బమ్ చూసినప్పుడు, అందులోనుంచి ఒక రహస్యం బయట పడింది. ఆ రహస్యం నుంచి ఒక్కొక్క రహస్యాన్ని ఛేదించుకుంటూ వెళ్లారు భాస్కరం, వరలక్ష్మి.

చూస్తేనే అర్థమయిపోయింది. ఇక అక్కడి నుంచి ఒక్కొక్కటి ఛేదిస్తే సీత అసలు ముగ్గులే వేయలేదని ఆమెకు ముగ్గులు వేయడం రాదని అర్థం అయిపోయింది. ఎలాగంటే అసలు వాళ్ళ ఇంట్లో ముగ్గుడబ్బే లేదు... ఆ అరిసెలు, బొబ్బట్లు కూడా సీత చేసినవి కావని అర్థం అయింది. అందుకనే సంక్రాంతి పండుగ రోజు వంటంతా నేనే చేశాను. సీతను నాకు అసిస్టెంట్‌గా మాత్రం పెట్టుకున్నాను. సీత, ఏదో కిందామీద పడి ఒకరిద్దరికి వంట చేయగలుగుతుంది కానీ నలుగురికి వంట చేయడం కష్టమే! పోనీలేండి. మనల్ని సంతోషపరచడానికి, ఏవేవో చేసారు. కానీ ఆ గంగిరెద్దును ఎలా తీసుకొచ్చారో ఇప్పటికీ నాకు అర్థం కాలేదు!" అంది వరలక్ష్మి.


"అది నేను కనిపెట్టేసాను!"

"ఎలా?" అంది వరలక్ష్మి.

" సీత బంధువు ఉన్నాడే, అదే హరిదాసులా

నేను డబ్బిస్తుంటే కూడా నన్ను ఆపలేదేం?..." అంది వరలక్ష్మి.

"కనీసం ఇలా నాలుగు గుడ్డ ముక్కలు,కాస్త డబ్బులు ఇచ్చే వాళ్ళు ఇంకా ఉన్నారని తెలిస్తే నైనా ఆ ఎద్దులాయన, తమ ఊరికి వెళ్లి, ఈ విషయం ఇంకో నలుగురికి చెప్తాడు. మరో నలుగురు, ఓ నాలుగు ఎద్దులను గంగిరెద్దుల్లా అలంకరించి, చుట్టుపక్కల ఊళ్ళల్లో తిప్పే అవకాశం ఉంటుంది కాదా అని! అయినా గంగిరెద్దుల వాళ్ళు అనేది ఒక వృత్తి. ఆ వృత్తి చేసుకొని జీవించేవాళ్ళు చాలా కష్టపడుతూ ఉంటారు. వాళ్ళను కాస్త జనాలు పట్టించుకుంటే, కచ్చితంగా వాళ్ళు గంగిరెద్దులు తీసుకొచ్చి ఆడిస్తారు... అయినా ఈ జనాలకు అంత తీరిక ఎక్కడుంది? ఎంతసేపు సెల్‌ఫోన్లు గట్రా చూసుకుంటూ, టీవీలు చూస్తూ, సమయాన్ని గడిపేయడమే తప్ప, కాస్త కళల గురించి, ఓ హరిదాసు కడుపు నిండిందా లేదా




అయితే వారు ఆ రహస్యం తమకు తెలిసిపోయింది అన్న విషయము, రమేష్ సీతలకు చెప్పకుండానే, మొత్తానికి సరదాగా గడిపి, అమెరికా ప్రయాణానికి సిద్ధమయ్యారు.

వెళుతూ వెళుతూ, సీత కోసం, రమేష్ కోసం తీసుకొచ్చిన కొత్త కొత్త గిఫ్టులు ఇచ్చారు. అంతేకాకుండా వెళ్లేటప్పుడు సీత చేతుల్లో ఒక వెయ్యి డాలర్లు పెట్టింది వరలక్ష్మి. ఆ దంపతుల ఆశీర్వాదాలు తీసుకున్నారు రమేష్,సీత.

✦✦✦

వరలక్ష్మీ, భాస్కరం ఫ్లైట్ ఎక్కిన తర్వాత, "ఆ హరిదాసు ఇంకెవరో కాదు. సీత తరపు బంధువే అన్న విషయము పెళ్లి ఫోటోలల్లో

వచ్చాడే, ఆ అబ్బాయి కిందా మీద పడి, పక్క ఊరికెళ్లి, ఆ ఎద్దును గంగిరెద్దులాగా అలంకరింపజేసి ఇక్కడికి తీసుకొచ్చాడని వచ్చిన వాళ్ళలో ఒక్కడా దగ్గర కూపి లాగాను!" అన్నాడు.

"అవునా!" అని ముక్కున వేలేసుకుంది వరలక్ష్మి.

"మనల్ని బయటకు వెళ్లేలా చేయడానికి, రమేష్ సీత చూపించిన అత్యుత్సాహంతో... వీళ్ళేదో మనల్ని సంతృప్తి పరచడం కోసం కిందామీద పడుతున్నారు అన్న విషయం అర్థం అయింది." అన్నాడు భాస్కరం.

"మరి ఆ గంగిరెద్దులాయనకు ఎందుకు ఆ సూటు, కోటు ఇవ్వాలనిపించింది మీకు?

అన్నదాని గురించి, ఓ గంగిరెద్దులాయన ఇంట్లో పొయ్యి వెలిగిందా లేదా అన్నదాని గురించి ఆలోచిస్తారా?!" అన్నాడు భాస్కరం.

"ఏది ఏమైనా మనల్ని సంతోష పరచడానికి ఎంత డబ్బు ఖర్చు పెట్టారో పాపం!" అంది వరలక్ష్మి.

"అందుకేగా వెయ్యి డాలర్లను వారికి ఇవ్వమని నేను చెప్పాను." అన్నాడు భాస్కరం.

"ఓహో! అదా సంగతి!" అని నవ్వుకుంది వరలక్ష్మి.

కథ కంచికి... మనం హాస్యానందంలో తర్వాతి పేజీలోకి!

శ్రీమద్రమారమణ గోవిందో హరి!

# ముమ్ముమ్ము...
# ముద్దంటే పేరా!





'వసుంధర'
9885620065

**"నమస్కారమండీ!... ఎందరో మహానుభావులు. అందరికీ స్టాండప్ కమేడియన్ కామెదేష్ మహానుభవాలు."**

**స్టేజిమీదకు రాగానే నవ్వుల్నే చప్పట్లు చేసి ఆహ్వానించారు.**

**"థాంక్స్! చిన్నప్పుడు స్కూల్లో అల్లరి చేశానని– టీచరు బెంచెక్కించాడు. ఎక్కించి ఊరుకున్నాడా... పాఠం చెబుతూ నన్నే ప్రశ్నలడుగుతున్నాడు. బెంచిమీద నిలబడే సమాధానం చెబుతుంటే... క్లాసులో మిగతా పిల్లలు నవ్వుతున్నారు.**

"వీళ్లంతా నవ్వుతున్నారు. ఇకనైనా సిగ్గు తెచ్చుకుని, బుద్ధిగా ఉండు!" అని టీచర్ మందలించాడు.

నాకు సిగ్గూ రాలేదు...బుద్ధీ రాలేదు... పౌరుషమొచ్చింది. ఇదో నాకు లెక్కా అన్నట్లు– తర్వాతి క్లాసులోనూ అల్లరి చేసి బెంచెక్కాను. టీచర్ ప్రశ్నలు– నా జవాబులు– పిల్లల నవ్వులు– షరా మామూలే!

అస్తమానూ కాకపోయినా రోజుకో క్లాసులోనైనా ఈ షరా మామూలయ్యేసరికి ఓ టీచరు నాకు 'స్టాండప్ కమేడియన్' అని పేరెట్టాడు. స్కూల్లో చాలామంది నన్నేడిపించడానికి 'స్టాక' అని పిల్చేవారు.

మనిషికి పేరెందుకు?... గుర్తింపుకే కదా! కానీ ఆ మనిషి మనకి ముద్దొస్తే– ఇంకోలా పిలవాలనిపిస్తుంది. అవే ముద్దు పేర్లు. అల్లు అర్జున్‌కి బన్నీ. రామ్‌చరణ్‌కి చెర్రీ. సమంతకి శామ్. అసలు పేర్లకంటే ముద్దుపేర్లే ఎక్కువగా వాడుకలో ఉంటే వాళ్లని సెలబ్రిటీస్ అంటారు.

అందుకే 'నా ఇచ్ఛయేగాక నాకేటి వెరపు, నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అనుకుని సెలబ్రిటీలా ఫీలయ్యాను.

అప్పుడు 'స్టాక' నా ముద్దుపేరు.

ఇప్పుడు 'స్టాక' నా వృత్తి.

అప్పుడూ బెంచెక్కాను. ఇప్పుడూ బెంచెక్కాను.... అప్పుడూ నవ్వించాను.... ఇప్పుడూ నవ్విస్తున్నాను.

ఎవరైనా మిమ్మల్ని చూసి నవ్వితే సిగ్గు పడి కృంగిపోకండి... స్టాండప్ కమేడియన్‌గా నిలబడి ఇంకా నవ్వించండి.

ఎవరైనా మీకు మారుపేరెడితే, ముద్దుపేరుగా స్వీకరించి మురిసిపొండి... ఇదీ నా జీవితం మీకిచ్చే ఓ సందేశం.

మనిళ్లలో అందరికీ అసలు పేరుతోపాటు ముద్దుపేర్లుంటాయి... కొన్ని బాగుంటాయ్. కొన్ని బాగుండవు! ఐనా అవి చెలామణీ ఐపోతుంటాయి. ఉదాహరణకి నాకో వేలు విడిచిన చెల్లెలుంది. తెల్లగా మిసమిసలాడిపోతుంది. దాని ముద్దుపేరు కాకమ్మ. పిలిస్తే కోపంగా కావ్ అనదు. తియ్యని గొంతుతో ప్రసన్నంగా 'ఓయ్' అంటుంది. ఆ ముద్దుపేరు తనకో బ్యూటీస్పాట్' అని గర్వపడుతుంది.

గళంపేరు కామెదేష్ కానీ నా అసలు పేరు కామేష్. ముద్దుపేరు కామ్. బామ్మ నన్ను– "మనింటిపేరు నువ్వే నిలబెడతావురా!" అని ముద్దులాడేది. అందుకని చిన్నప్పుడు ఒకాయన పేరడిగితే ఇంటిపేరుతో కలిపి బీ కామ్ అన్నాను.

"వేలెడు లేవు. అప్పుడే డిగ్రీలా? బీహార్నించి కొట్టుకొచ్చావా?..." అన్నాడాయన.

ఆయన పక్కని ఇంకొకాయనన్నాడు.

"కొట్టుకొస్తే కొట్టుకొచ్చాడు కానీ... మరీ బీకామా, ఏ బీటెక్కో ఐతే ఇప్పుడే అమెరికా పోవచ్చు!" అన్నాడాయన.

అమెరికా వెడితే ఇంటిపేరు వెనక్కెడుతుందిగా... అందుకే నేనా ప్రయత్నం చెయ్యలేదు.

నా ముద్దుపేరుతో కొన్ని తంటాలున్నాయ్. ఇంట్లో అల్లరి చేస్తే– ఓసారి 'కామ్' అన్నాడు నాన్న ఇంగ్లీషులో. తెలుగులో పిల్చాడనుకుని, "ఆడుకుంటున్నా, డిస్టర్బ్ చెయ్యొద్దు!" అని అరిచా!



నాన్న డిస్టర్బయ్యాడు.

నోటితో లాభం లేదని చేత్తో చెప్పాడు.

నేను 'కామ్' ఐపోయా!

అయ్యో! నేను 'కామ్'ని కాబట్టి... కామ్ అయ్యాను. మీరు 'కామ్' ఐతే ఎలా? నవ్వొస్తే నవ్వండి... రాపోతే తెచ్చుకు నవ్వండి... కంటిన్యూ చెయ్యడానికి, నాకూ హుషారు కావాలిగా!

హమ్మయ్య, నవ్వారు కదా– థాంక్యూ!

నా ముద్దుపేరుతో తంటాలు చెబుతున్నా కదూ... ఎదిగే కొద్దీ అవి ఇంకా పెరిగాయ్. పని చెయ్యనంటే కామ్‌చోర్ అనేవారు. పని దొంగ అన్నట్లు కాదు, కామేష్ దొంగ అన్నట్లుండేది. ఉద్యోగం రాపోతే... కామ్ గాడికి కామ్ లేదనేవారు.

కామ్‌ని అన్ని భాషల్లో అన్నివిధాల ఉపయోగించొచ్చని నాకప్పుడే తెలిసింది.

అందరికీ ముద్దుపేర్లు ఇష్టముండవండోయ్... ముఖ్యంగా టీచర్లకి! కుర్రాళ్లు ముద్దుగా పెట్టుకున్నవి ముద్దుపేర్లనరు వాళ్లు. మారుపేర్లంటారు. ఈ వ్యవహారం నేటిది కాదు... తాతల నాటిది!

మా తాతగారు కాలేజిలో చేరిన రెండో రోజు క్లాసుకి కాస్త ఆలస్యంగా వెళ్లేట్ట. ఫస్ట్ పీరియడ్ కెమిస్ట్రీ. లెక్చరర్ పేరు ఎంపీరాజు అని తెలుసు. కానీ లెక్చర్ ఏ హాల్లోనే తెలియదు. వాకబు చెయ్యడానికి డిపార్టుమెంటు కెళ్లాడు. అక్కడ ఒకాయన కనబడితే– "ఎంపీ రాజుగారి క్లాసు ఏ హాల్లోనూ?" అనడిగాడు.

ఆయన ఉలిక్కిపడి తాతగార్ని ఎగాదిగా చూసి– "ఎంపీరాజంటూనే మళ్లీ గారంటూ మర్యాదొకటా?" అని విసుక్కున్నాడు.

తన తప్పేంటో తెలియక తాతగారు బిక్క మొహం వేస్తే..."కొత్త స్టూడెంటువా?..." అన్నాడు కాస్త సద్దుకుని.


తాతగారు బుద్ధిగా తలూపాడు.

అప్పుడాయన స్వరం తగ్గించి– "నన్నడిగావ్ కాబట్టి కానీ, వేరెవర్నైనా అడిగితే కొంప మునిగేది. ఎంపీరాజు అంటే మీసాల పోతురాజు! అది కుర్రాళ్లాయనకి పెట్టిన మారుపేరు... ఆయన అసలు పేరు బిఏ సుబ్బారావు. ఇంకెప్పుడూ టీచర్ల దగ్గర ఈ పేరెత్తకు" అని...

"నాకు తెలిసి ఇంకా జంబులింగం... బుద్ధుడు... చెంగయ్య లాంటి పేర్లున్నాయ్. వాళ్లూ నీ క్లాసులకొస్తారు...ఎందుకైనా మంచిది. వాళ్లవీ అసలు పేర్లు తెలుసుకో!" అన్నాడు.

తాతగారా పేర్లు వ్రాసుకుని వెళ్లబోతుంటే ఆయన– "ఆగబ్బాయ్! అసలు విషయం మర్చిపోయాను. నా పేరు మూర్తి. కానీ కుర్రాళ్లు పిచ్చిమూర్తి అంటారు. పిచ్చిమూర్తి క్లాసెక్కడా అని ఎక్కడైనా అడిగేవు కనుక, నేనే ఊరుకోను!" అన్నాడు.

టీచర్లకే కాదు! తన కాలేజీలో– ఆడపిల్లలకీ కొంగ, బాతు, మాగాయ్, గేది లాంటి పేర్లున్నాయని తాతగారు చెప్పారు. ఆ పేర్ల విషయంలో అబ్బాయిలెంత సీరియస్సంటే... ఓసారి వాళ్ల కాలేజిలో శ్యామల అనే కొత్తమ్మాయి చేరిందిట. ఆ మర్నాడు పక్కూర్నించి ఓ కుర్రాడొచ్చి,






"శ్యామల...మా కాలేజి స్టూడెంటు. అక్కడ తన పేరు తొండ. మీరు కొత్త పేరెట్ట కుండా అదే పేరు కంటిన్యూ చెయ్యండి!" అని ఉప్పందించేసి వెళ్లిపోయాట్ట.

అరే... నవ్వుతున్నారా!... టీవీల్లో కామెడీ షోలు చూసి చూసి, వేదికలపై నేతల జోక్సు విని విని... రాటు దేలిపోయారుగా! నవ్వకేం చేస్తారు! కాస్త నవ్వాపి... 'అనాదిగా జరుగుతున్న అన్యాయం ఇదిలే!' అని పాడుకోండి.

ఐనా నాకు తెలుసు. మీ స్పందన కరెక్ట్. మీ నవ్వులూ కరెక్ట్... ఎందుకంటే నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి...అన్నాడు సినీ కవి. మీరు నవ్వింది కన్నీళ్లకోసమే కదూ!

టీచర్లకీ, అమ్మాయిలకీ మారుపేర్లు పెట్టడంలో బాల్యచాపల్యంతోపాటు కొంత శాడిజమూ ఉంది. అంచేత నేనా అలవాటుని సమర్థించను... మా ఊరి శివనాథం విషయంలో తప్ప. ఆయనకి బాగా డబ్బుంది... కానీ పిసినారి. పైగా శాడిస్టు. ఏంచేస్తాడని అడక్కండి. శాడిస్టులు చేసేవే చేస్తాడు. ఆయన బాధితులు చాలామందున్నారు. వాళ్లాయనకి ముద్దుగా పంది అని పేరెట్టారు. అసలు పేరుకంటే ఆ పేరుకే ఊళ్లో ప్రాచుర్యం. ఎంతలా అంటే, ఓసారి ఒకాయన దొడ్లోకి పంది దూరింది. బయటకు తోలెయ్యడానికి సాయం కావాల్సొచ్చి పక్కింటాయన్ని పిల్చి, 'మాదొడ్లో పంది న్యూసెన్స్ చేస్తోంది' అని చెబుతుంటే, ఆయన వెంటనే, 'తప్పు, అలా లేనిపోనివి కల్పించకూడదు. ఆయన నిన్ననే ఊరెళ్లాడు. రేపటి దాకా రాడు!' అని మందలించాడు.

తనకున్న మారుపేరు గురించి శివనాథానికి చూచాయగా తెలుసు. కానీ ఎవర్నడుగుతాడు, ఏమనడుగుతాడు?!

అలాంటి శివనాథం...స్కూలు టీచరు పేర్రాజు కూతురి పెళ్లికి తనిల్లు విడిదిగా ఇవ్వడానికి ఒప్పుకుని... ఊరందర్నీ ఆశ్చర్యంలో ముంచేశాడు.

ఆ పెళ్లికి... పేర్రాజు శిష్యుడు రామం వచ్చాడు. రామం అప్పుడప్పుడే గాయకుడిగా ఎదుగుతూ కొన్ని ఊళ్లలో ప్రోగ్రామ్సు కూడా ఇచ్చాడు. గురుభక్తి కొద్దీ, పెళ్లిపందిట్లో పాట కచేరీ చేస్తానన్నాడు...పెళ్లికొచ్చినవారంతా ఎంతో ఉత్సాహపడ్డారు.

అప్పుడేమనలేదు కానీ చివర్లో శివనాథం అసలు రంగు చూపించాడు. పాట కచేరీలో పాత తెలుగు సినిమా పాటలే ఉండాలనీ, అవి తన మేనల్లుడు జయరాజే పాడాలనీ గట్టి పట్టుపట్టాడు.

జయరాజ్ బాగానే పాడతాడు కానీ తెలుగు పదాల్లో మొదటి రెండక్షరాలలో తరచుగా సున్నా చేరిపోతుంటుంది.... చంద్రబాబుని చంద్రం బాబు అంటాడు... పుష్ప-2ని, పుష్పం-2 అంటాడు. ఊళ్లో చాలామంది అతణ్ణి మాట్లాడించి వినోదిస్తుంటారు. అతడు పాడితే పాటకచేరీ అపహాస్యమౌతుందని తెలిసినా, తప్పనిసరైంది.

పాటకచేరీ మొదలైంది. జయరాజ్ మొదటి పాట 'కల చెదిరింది'... కలం చెదిరింది అన్నాడు. రెండోపాటలో 'శివదీక్షాపరురాలనురా'... శివం దీక్షాతో మొదలైంది.

జనం చప్పట్లు కొడితే, మెచ్చుకుంటున్నారనుకున్నాడతడు.

'వినడం కాదు. నాతో గొంతుం కలింపితే ఊపొస్తుంది!" అని 'ఏస్కోం కోకాంకోలా' అని గొంతెత్తాడు జయరాజ్.

అతడితో కొన్ని గొంతుకలు కలిశాయి.

జయరాజ్ తృప్తి చెందలేదు. అంతా కలవాలన్నాడు. దానికి ఆడియన్సునుంచి ఒకడు, 'పందిట్లో పెళ్లవుతున్నాది పాడు. అంతా తప్పక గొంతు కలుపుతాం' అన్నాడు.

జయరాజ్‌లో చెప్పలేనంత ఉత్సాహం.

గొంతు సవరించుకుని, 'పందింట్లో పెళ్లవుతున్నాది...' అన్నాడు.

అంతే! పెళ్లిపందిరి మొత్తం 'పందింట్లో పెళ్లవుతున్నాది' అని మార్మోగింది. జయరాజ్‌కి చరణాలు పాడే అవకాశం రాలేదు. జనం ఆ పల్లవినే రిపీట్ చేస్తున్నారు.

ఓ పక్క పల్లవి. ఓ పక్క ఆనందోత్సాహాలతో పకపకలు.

ఊరి జనానికి శివనాథం పట్ల ఎంత ముద్దులేకపోతే... ఆ పేరుకి అంత పరవశిస్తూ పాడుకుంటారు!

ఆ విషయం శివనాథానికి అర్థం కాలేదు.


దాంతో అక్కడే పాటకచేరీ ఆగిపోయింది.

మరి ఇక్కడే నా మాటకచేరీ కూడా ఆపేస్తున్నా! ఇది మీకు నచ్చితే, మీరు మెచ్చితే... సీక్వెల్‌కి వీలుందండోయ్- టాపిక్ ఏమిటంటారా- చివర్లో హింటిచ్చాగా- పెళ్లి!... అదన్నమాట!

సే లవ్.... సెలవ్!



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!



Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

# హాస్యానందం

# 2024 క్యాలెండర్



గత ఇరవై సంవత్సరాలుగా ఇంటిల్లిపాదినీ
నవ్వించే పని పెట్టుకున్న ఏకైక తెలుగు హాస్య మాస పత్రిక

**హాస్యానందం**

**చందాదారులుగా చేరండి!**

**నవ్వే లక్షణం మీ సొంతం చేసుకోండి!!**

సంవత్సర చందా- రూ.300/-
2 సంవత్సరాల చందా- రూ.500/-
జీవిత చందా- రూ.5000/-
(జీవిత చందాదారులకు పత్రిక
రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది)

**మీ చందాని**
**9849630637 నెంబరుకు**
Google Pay Or PhonePe
**చేయండి!**



HASYANANDAM
#8-215/4, YERRABALEM.
Mangalagiri 522 503. Guntur Dt.
Ph: 9849630637.
email: hasyanandam.mag@gmail.com

సాంస్కృతిక బంధు
**శ్రీ సారిపల్లి కొండలరావు గారి**
**ఆశీస్సులతో...**



**యువకళావాహిని సాంస్కృతిక సంస్థ**
**స్వర్ణోత్సవ సంబరాల సంరంభానికి... శుభాకాంక్షలు!**



దివ్యశ్రీ వై.కె.నాగేశ్వర రావు
స్థాపకాధ్యక్షులుగా...

**2025లో**
**యువకళావాహిని**
**స్వర్ణోత్సవాలు**

దివ్యశ్రీ వై.కె.నాగేశ్వరరావు గారి
మహాభినిష్క్రమణం జరిగిన తరువాత
2021 మే నుండి...
సాంస్కృతిక బంధు
**శ్రీ సారిపల్లి కొండలరావు గారి** సహకారంతో...
ఇప్పటి వరకూ (31-12-2023)
**71 కళా కార్యక్రమాలు**
నిర్వహించినందుకు ఆనందిస్తున్నాం!



లంక లక్ష్మీనారాయణ,
అధ్యక్షులు,
యువకళావాహిని సాంస్కృతిక సంస్థ

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం

# డిశంబర్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ కార్తిక బ॥ అమావాస్య ఆదివారం నుండి పుష్య శు॥ పాడ్యమి మంగళవారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ బాపు -డిశంబర్,15

దివ్యశ్రీ మోహన్ -డిశంబర్,24

దివ్యశ్రీ కాటూరి -డిశంబర్,29

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు.<br>3.51ల4.35 | •1<br>అమావాస్య ఉ.11.01<br>అనూరాధ ప.2.26<br>రా.వ.8.21ల10.03 | 8<br>సప్తమి ఉ.7.40<br>అష్టమి తె.5.36<br>శతభిషం ప.2.40<br>రా.వ.8.42ల10.12 | ○15<br>పూర్ణిమ ప.2.37<br>మృగశిర తె.3.28<br>ఉ.వ.9.43ల11.16 | 22<br>సప్తమి ప.3.13<br>పుబ్బ ఉ.7.41<br>ప.వ.3.34ల5.19 | 29<br>చతుర్దశి తె.3.36<br>జ్యేష్ఠ రా.11.28<br>వర్జ్యము లేదు |
| MON సోమ<br>ప.దు.12.10ల12.54<br>పు.దు.2.23ల3.07 | 2<br>మార్గశిర శుద్ధ<br>పాడ్యమి ఉ.11.58<br>జ్యేష్ఠ ప.3.50<br>రా.వ.12.08ల1.47 | 9<br>నవమి తె.3.23<br>పూ.భా.ప.1.16<br>రా.వ.10.14ల11.43 | 16<br>మార్గశిర<br>బ.పాడ్యమి ప.1.15<br>ఆర్ద్ర తె.3.00<br>ఉ.వ.11.42ల1.16 | 23<br>అష్టమి సా.5.06<br>ఉత్తర ఉ.9.58<br>రా.వ.7.15ల9.01 | •30<br>అమావాస్య తె.4.01<br>మూల రా.12.31<br>ఉ.వ.7.49ల9.29<br>రా.వ.10.51ల12.31 |
| TUE మంగళ<br>ఉ.దు.8.30ల9.14<br>రా.దు.10.31ల11.23 | 3<br>విదియ ప.12.24<br>మూల సా.4.45<br>సా.వ.3.05ల4.45<br>రా.వ.2.31ల4.09 | 10<br>దశమి రా.1.04<br>ఉ.భా.ఉ.11.42<br>రా.వ.10.52ల12.21 | 17<br>విదియ ప.12.22<br>పునర్వసు తె.3.00<br>ప.వ.3.01ల4.37 | 24<br>నవమి రా.7.15<br>హస్త ప.12.31<br>రా.వ.9.23ల11.09 | 31<br>పుష్య శు.పాడ్యమి<br>తె.3.56<br>పూ.షా.రా.1.04<br>ఉ.వ.10.20ల11.58 |
| WED బుధ<br>ప.దు.<br>11.27ల12.11 | 4<br>తదియ ప.12.21<br>పూ.షా.సా.5.11<br>రా.వ.1.10ల2.46 | 11<br>ఏకాదశి రా.10.43<br>రేవతి ఉ.10.03<br>తె.వ.4.39ల6.08 | 18<br>తదియ ప.11.55<br>పుష్యమి తె.3.27<br>ఉ.వ.11.10ల12.48 | 25<br>దశమి రా.9.24<br>చిత్ర ప.3.08<br>రా.వ.9.18ల11.04 | **ముఖ్యపండుగలు**<br>07<br>సుబ్రహ్మణ్యషష్ఠి<br>25<br>క్రిస్మస్ |
| THU గురు<br>ఉ.దు.10.00ల10.44<br>ప.దు.2.24ల3.08 | 5<br>చవితి ఉ.11.49<br>ఉ.షా.సా.5.09<br>రా.వ.9.04ల10.38 | 12<br>ద్వాదశి రా.8.26<br>అశ్విని ఉ.8.23<br>సా.వ.5.20ల6.50 | 19<br>చవితి ప.12.08<br>ఆశ్లేష తె.4.25<br>సా.వ.4.46ల6.26 | 26<br>ఏకాదశి రా.11.27<br>స్వాతి సా.5.39<br>రా.వ.11.47ల1.33 |  |
| FRI శుక్ర<br>ఉ.దు.8.32ల9.16<br>ప.దు.12.12ల12.56 | 6<br>పంచమి ఉ.10.48<br>శ్రవణం సా.4.40<br>రా.వ.8.32ల10.04 | 13<br>త్రయోదశి సా.6.17<br>భరణి ఉ.6.49<br>కృత్తిక తె.5.28<br>సా.వ.6.08ల7.38 | 20<br>పంచమి ప.12.34<br>మఖ తె.5.51<br>సా.వ.5.08ల6.49 | 27<br>ద్వాదశి రా.1.14<br>విశాఖ రా.7.58<br>రా.వ.12.17ల2.01 | |
| SAT శని<br>ఉ.దు.<br>6.20ల7.48 | 7<br>షష్ఠి ఉ.9.25<br>ధనిష్ఠ ప.3.50<br>రా.వ.10.41ల12.12 | 14<br>చతుర్దశి సా.4.19<br>రోహిణి తె.4.19<br>రా.వ.8.42ల9.13 | 21<br>షష్ఠి ప.1.40<br>పుబ్బ పూర్తి<br>ప.వ.2.28ల4.11 | 28<br>త్రయోదశి రా.2.38<br>అనూరాధ రా.9.56<br>తె.వ.3.53ల5.35 | |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం

# జనవరి 2024


స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృత్ నామ సం॥మార్గశిర బ॥ పంచమి సోమవారం నుండి పుష్య బ॥పంచమి బుధవారం వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ సత్యమూర్తి -జనవరి,1

దివ్యశ్రీ వాగ్దేవి -జనవరి,8

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు<br>4.07ల4.52 |  | 7<br>ఏకాదశి రా.9.14<br>విశాఖ రా.7.19<br>రా.వ.11.25ల1.03 | 14<br>తదియ ప.12.18<br>ధనిష్ఠ ప.2.51<br>రా.వ.9.33ల11.02 | 21<br>ఏకాదశి రా.9.20<br>రోహిణి తె.5.41<br>రా.వ.9.44ల11.19 | 28<br>తదియ తె.4.07<br>మఖ ప.2.36<br>రా.వ.11.28ల1.14 |
| MON సోమ<br>ప.దు.12.24ల1.08<br>పు.దు.2.36ల3.20 | 1<br>మార్గశిర బ.పంచమి<br>ప.12.17<br>మఖ ఉ.7.17<br>సా.వ.4.09ల5.55 | 8<br>ద్వాదశి రా.9.10<br>అనూరాధ రా.7.52<br>రా.వ.1.29ల3.05 | 15<br>చవితి ఉ.9.58<br>శతభిషం ప.1.12<br>రా.వ.7.08ల8.37 | 22<br>ద్వాదశి రా.8.52<br>మృగశిర తె.6.01<br>ఉ.వ.11.22ల12.59 | 29<br>చవితి తె.6.16<br>పుబ్బ సా.5.12<br>రా.వ.1.10ల2.56 |
| TUE మంగళ<br>ఉ.దు.8.46ల9.30<br>రా.దు.10.45ల11.37 | 2<br>షష్ఠి ప.2.29<br>పుబ్బ ఉ.9.55<br>సా.వ.5.53ల7.39 | 9<br>త్రయోదశి రా.8.38<br>జ్యేష్ఠ రా.7.57<br>తె.వ.3.49ల5.24 | 16<br>పంచమి ఉ.7.31<br>షష్ఠి తె.5.18<br>పూ.భా.ప.11.29<br>రా.వ.8.28ల9.57 | 23<br>త్రయోదశి రా.8.57<br>ఆర్ద్ర పూర్తి<br>ప.వ.2.40ల4.19 | 30<br>పంచమి పూర్తి<br>ఉత్తర రా.7.47<br>తె.వ.5.01ల |
| WED బుధ<br>ప.దు.<br>11.43ల12.26 | 3<br>సప్తమి సా.4.35<br>ఉత్తర ప.12.29<br>రా.వ.9.42ల11.27 | 10<br>చతుర్దశి రా.7.38<br>మూల రా.7.35<br>సా.వ.6.01ల7.35<br>తె.వ.4.53ల6.26 | 17<br>సప్తమి తె.3.09<br>ఉ.భా.ఉ.9.55<br>రా.వ.9.11ల10.41 | 24<br>చతుర్దశి రా.9.32<br>ఆర్ద్ర ఉ.6.46<br>రా.వ.7.26ల9.08 | 31<br>పంచమి ఉ.8.22<br>హస్త రా.10.08<br>ఉ.శే.వ.6.45వ |
| THU గురు<br>ఉ.దు.10.15ల10.59<br>ప.దు.2.39ల3.23 | 4<br>అష్టమి సా.6.23<br>హస్త ప.2.48<br>రా.వ.11.27ల1.11 | •11<br>అమావాస్య సా.6.14<br>పూ.షా.సా.6.50<br>రా.వ.2.28ల3.59 | 18<br>అష్టమి రా.1.12<br>రేవతి ఉ.8.28<br>తె.వ.3.25ల4.56 | ○25<br>పూర్ణిమ రా.10.37<br>పునర్వసు ఉ.8.07<br>సా.వ.4.43ల6.26 | **ముఖ్యపండుగలు**<br>1 ఆంగ్ల నూతన సంవత్సరం<br>14 భోగి<br>15 మకర సంక్రాంతి<br>16 కనుమ<br>17 ముక్కనుమ<br>26 రిపబ్లిక్ డే |
| FRI శుక్ర<br>ఉ.దు.8.47ల9.31<br>ప.దు.12.27ల1.11 | 5<br>నవమి రా.7.49<br>చిత్ర సా.4.45<br>రా.వ.10.43ల12.25 | 12<br>పుష్య శు.పాడ్యమి సా.4.30<br>ఉ.షా.సా.5.44<br>రా.వ.9.30ల11.01 | 19<br>నవమి రా.11.33<br>అశ్విని ఉ.7.14<br>భరణి తె.6.22<br>సా.వ.4.29ల6.02 | 26<br>బ.పాడ్యమి రా.12.08<br>పుష్యమి ఉ.9.56<br>రా.వ.11.54ల1.39 |  |
| SAT శని<br>ఉ.దు.<br>6.35ల8.03 | 6<br>దశమి రా.8.47<br>స్వాతి సా.6.17<br>రా.వ.12.08ల1.48 | 13<br>విదియ ప.2.29<br>శ్రవణం సా.4.23<br>రా.వ.8.07ల9.37 | 20<br>దశమి రా.10.13<br>కృత్తిక తె.5.50<br>సా.వ.6.06ల7.40 | 27<br>విదియ రా.2.01<br>ఆశ్లేష ప.12.08<br>రా.వ.1.22ల3.08 | |

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

## ఫిబ్రవరి 2024


స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృత్ నామ సం॥ పుష్య బ॥ షష్ఠి గురువారం నుండి మాఘ బ॥ పంచమి గురువారం వరకు

మొగ్గ వికసిస్తే...
పువ్వు!
మనసు వికసిస్తే...
నవ్వు!

**ముఖ్యపండుగలు**

14 పంచమి, మదన పంచమి.
16 రథసప్తమి
17 భీష్మాష్టమీ.
20 భీష్మ ఏకాదశీ
24 మహామాఘీ, మాఘ పూర్ణిమ



| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు.<br>4.22ల5.07 | | 4<br>నవమి ప.12.49<br>అనూరాధ తె.3.39<br>ఉ.వ.7.05ల8.44 | 11<br>విదియ రా.1.03<br>శతభిషం రా.9.21<br>ఉ.శే.వ.7.12<br>తె.వ.3.18ల4.47 | 18<br>నవమి ప.12.24<br>రోహిణి ప.1.25<br>ఉ.శే.వ.7.05<br>రా.వ.7.04ల8.41 | 25<br>మాఘ బ.పాడ్యమి రా.7.15<br>పుబ్బ రా.12.19<br>ఉ.వ.6.36ల8.23 |
| MON సోమ<br>ప.దు.12.36ల1.21<br>పు.దు.2.52ల3.37 | | 5<br>దశమి ప.12.41<br>జ్యేష్ఠ తె.3.49<br>ఉ.వ.9.16ల10.53 | 12<br>తదియ రా.10.41<br>పూ.భా.రా.7.39<br>తె.వ.4.38ల6.08 | 19<br>దశమి ఉ.11.58<br>మృగశిర ప.1.38<br>రా.వ.10.17ల11.56 | 26<br>విదియ రా.9.22<br>ఉత్తర రా.2.54<br>ఉ.వ.8.17ల10.03 |
| TUE మంగళ<br>ఉ.దు.8.50ల9.35<br>రా.దు.10.57ల11.48 | | 6<br>ఏకాదశి ప.12.06<br>మూల తె.3.32<br>ప.వ.11.43ల1.18<br>రా.వ.1.57ల3.32 | 13<br>చవితి రా.8.27<br>ఉ.భా.సా.6.07<br>తె.వ.5.23ల | 20<br>ఏకాదశి ప.12.04<br>ఆర్ద్ర ప.2.22<br>రా.వ.2.58ల4.38 | 27<br>తదియ రా.11.22<br>హస్త తె.5.20<br>ప.వ.12.08ల1.54 |
| WED బుధ<br>ప.దు.<br>11.52ల12.37 | | 7<br>ద్వాదశి ఉ.11.03<br>పూ.షా.రా.2.52<br>ప.వ.12.52ల2.25 | 14<br>పంచమి సా.6.17<br>రేవతి సా.4.38<br>ఉ.శే.వ.6.53ల | 21<br>ద్వాదశి ప.12.39<br>పునర్వసు ప.3.34<br>రా.వ.12.08ల1.51 | 28<br>చవితి రా.1.05<br>చిత్ర పూర్తి<br>ప.వ.2.04ల3.49 |
| THU గురు<br>ఉ.దు.10.20ల11.06<br>ప.దు.2.51ల3.36 | 1<br>పుష్య బ.షష్ఠి ఉ.10.07<br>చిత్ర రా.12.11<br>ఉ.వ.6.48ల8.32<br>తె.వ.6.09ల | 8<br>త్రయోదశి ఉ.9.35<br>ఉ.షా.రా.1.49<br>ఉ.వ.10.30ల12.02<br>తె.వ.5.36ల | 15<br>షష్ఠి సా.4.18<br>అశ్విని ప.3.20<br>ఉ.వ.11.31ల1.03<br>రా.వ.12.32ల2.04 | 22<br>త్రయోదశి ప.1.46<br>పుష్యమి సా.5.16<br>వర్జ్యము లేదు | 29<br>పంచమి రా.2.25<br>చిత్ర ఉ.7.34<br>ప.వ.1.34ల3.17 |
| FRI శుక్ర<br>ఉ.దు.8.50ల9.35<br>ప.దు.12.36ల1.21 | 2<br>సప్తమి ఉ.11.29<br>స్వాతి రా.1.49<br>ఉ.శే.వ.7.52ల | •9<br>చతుర్దశి ఉ.7.48<br>అమావాస్య తె.5.42<br>శ్రవణం రా.12.31<br>ఉ.శే.వ.7.07<br>తె.వ.4.16ల5.46 | 16<br>సప్తమి ప.2.38<br>భరణి ప.2.20<br>రా.వ.2.00ల3.33 | 23<br>చతుర్దశి ప.3.18<br>ఆశ్లేష రా.7.21<br>ఉ.వ.7.10ల8.55 |  |
| SAT శని<br>ఉ.దు.<br>6.35ల8.06 | 3<br>అష్టమి ప.12.25<br>విశాఖ రా.2.59<br>ఉ.వ.7.41ల9.22 | 10<br>మాఘ శు.పాడ్యమి<br>తె.3.27<br>ధనిష్ఠ రా.11.01<br>తె.వ.5.42ల | 17<br>అష్టమి ప.1.18<br>కృత్తిక ప.1.39<br>తె.వ.5.30ల | ○24<br>పూర్ణిమ సా.5.10<br>మాఘ రా.9.45<br>ఉ.వ.8.33ల10.18 | |

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం


## నవంబర్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ ఆశ్వయుజ బ॥ అమావాస్య శుక్రవారం నుండి కార్తిక బ॥ చతుర్దశి శనివారము వరకు

హాస్యం...
ఆనంద రహస్యం!
నవ్వు...
ఆనందానికి ఆనవాలు!

**ముఖ్యపండుగలు**

05 నాగుల చవితి
15 కార్తిక పూర్ణిమ





| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు.<br>3.54ల4.40 | | 3<br>విదియ రా.7.57<br>అనూరాధ పూర్తి<br>ఉ.వ.9.30ల11.14 | 10<br>నవమి సా.4.36<br>ధనిష్ఠ ఉ.7.47<br>ప.వ.2.36ల4.07 | 17<br>విదియ రా.11.26<br>రోహిణి రా.8.12<br>ప.వ.12.34ల2.05<br>రా.వ.1.37ల3.10 | 24<br>నవమి రా.11.37<br>పుబ్బ రా.12.20<br>ఉ.వ.7.01ల8.45 |
| MON సోమ<br>ప.దు.12.07ల12.53<br>పు.దు.2.24ల3.09 | | 4<br>తదియ రా.8.54<br>అనూరాధ ఉ.7.04<br>ప.వ.12.58ల2.39 | 11<br>దశమి ప.2.35<br>శతభిషం ఉ.6.33<br>పూ.భా.తె.5.03<br>ప.వ.12.32ల2.02 | 18<br>తదియ రా.10.04<br>మృగశిర రా.7.27<br>తె.వ.3.43ల5.17 | 25<br>దశమి రా.1.27<br>ఉత్తర రా.2.39<br>ఉ.వ.8.14ల9.59 |
| TUE మంగళ<br>ఉ.దు.8.20ల9.05<br>రా.దు.10.28ల11.19 | | 5<br>చవితి రా.9.21<br>జ్యేష్ఠ ఉ.8.21<br>సా.వ.4.37ల6.16 | 12<br>ఏకాదశి ప.12.21<br>ఉ.భా.తె.3.26<br>ప.వ.2.00ల3.29 | 19<br>చవితి రా.9.06<br>ఆర్ద్ర రా.7.05<br>వర్జ్యములేదు | 26<br>ఏకాదశి తె.3.31<br>హస్త తె.5.11<br>ఉ.వ.11.57ల1.43 |
| WED బుధ<br>ప.దు.<br>11.21ల12.06 | | 6<br>పంచమి రా.9.18<br>మూల ఉ.9.09<br>ఉ.వ.7.30ల9.09<br>సా.వ.6.52ల8.29 | 13<br>ద్వాదశి ఉ.10.02<br>రేవతి రా.1.44<br>ప.వ.2.35ల4.04 | 20<br>పంచమి రా.8.36<br>పునర్వసు రా.7.10<br>ఉ.వ.7.08ల8.44<br>ఉ.వ.3.21ల4.59 | 27<br>ద్వాదశి తె.5.41<br>చిత్ర పూర్తి<br>ప.వ.2.04ల3.50 |
| THU గురు<br>ఉ.దు.9.50ల10.36<br>ప.దు.2.22ల3.08 | | 7<br>షష్ఠి రా.8.45<br>పూ.షా.ఉ.9.28<br>సా.వ.5.24ల6.59 | 14<br>త్రయోదశి ఉ.7.33<br>చతుర్దశి తె.5.19<br>అశ్విని రా.12.07<br>రా.వ.8.23ల9.52 | 21<br>షష్ఠి రా.8.36<br>పుష్యమి రా.7.44<br>వర్జ్యములేదు | 28<br>త్రయోదశి పూర్తి<br>చిత్ర ఉ.7.50<br>ప.వ.2.01ల3.47 |
| FRI శుక్ర<br>ఉ.దు.8.18ల9.04<br>ప.దు.12.07ల12.52 | •1<br>ఆశ్వయుజ అమావాస్య సా.4.45<br>స్వాతి తె.3.03<br>ఉ.వ.6.47ల8.33 | 8<br>సప్తమి రా.7.45<br>ఉ.షా.ఉ.9.18<br>ప.వ.1.12ల2.45 | ○15<br>పూర్ణిమ తె.3.07<br>భరణి రా.10.37<br>ఉ.వ.9.07ల10.37 | 22<br>సప్తమి రా.9.07<br>ఆశ్లేష రా.8.48<br>ఉ.వ.9.06ల10.46 | 29<br>త్రయోదశి ఉ.7.48<br>స్వాతి ఉ.10.20<br>సా.వ.4.27ల6.12 |
| SAT శని<br>ఉ.దు.<br>6.01ల7.33 | 2<br>కార్తీక శు.పాడ్యమి సా.6.31<br>విశాఖ తె.5.12<br>ఉ.వ.9.09ల10.54 | 9<br>అష్టమి సా.6.20<br>శ్రవణం ఉ.8.43<br>ప.వ.12.34ల2.06 | 16<br>కార్తీక బ.పాడ్యమి రా.1.09<br>కృత్తిక రా.9.17<br>ఉ.వ.9.58ల11.28 | 23<br>అష్టమి రా.10.08<br>మఘ రా.10.21<br>ఉ.వ.9.35ల11.17 | 30<br>చతుర్దశి ఉ.9.35<br>విశాఖ ప.12.34<br>సా.వ.4.52ల6.36 |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం

# అక్టోబర్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన
శ్రీ క్రోధి నామ సం॥ భాద్రపద
బ॥చతుర్దశి మంగళవారం నుండి
ఆశ్వయుజ బ॥చతుర్దశి గురువారము వరకు

నవ్వు...
అందిస్తుంది దీర్ఘాయువు!
మనోవికాసానికి మందు
ఆనందం!

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN<br>ఆది<br>సా.దు.<br>4.09ల4.56 | ముఖ్యపండుగలు<br>02<br>గాంధీజయంతి<br>03<br>శరన్నవరాత్రారంభం<br>12<br>విజయదశమి<br>31<br>దీపావళి | 6<br>చవితి పూర్తి<br>విశాఖ రా.9.58<br>రా.వ.2.14ల3.56 | 13<br>ఏకాదశి రా.2.25<br>ధనిష్ఠ రా.11.45<br>ఉ.శే.వ.6.07వ | 20<br>తదియ ఉ.10.44<br>కృత్తిక ప.1.14<br>తె.వ.4.33ల | 27<br>దశమి ఉ.7.17<br>మఘ ప.2.59<br>రా.వ.11.40ల1.24 |
| MON<br>సోమ<br>ప.దు.12.12ల12.59<br>పు.దు.2.33ల3.21 | | 7<br>చవితి ఉ.6.01<br>అనూరాధ రా.11.36<br>తె.వ.5.29ల | 14<br>ద్వాదశి రా.12.23<br>శతభిషం రా.10.28<br>ఉ.వ.6.33ల8.05<br>తె.వ.4.28ల | 21<br>చవితి ఉ.8.56<br>రోహిణి ప.12.12<br>ఉ.శే.వ.6.04వ<br>సా.వ.5.38ల7.11 | 28<br>ఏకాదశి ఉ.8.42<br>పుబ్బ సా.5.02<br>రా.వ.12.57ల2.42 |
| TUE<br>మంగళ<br>ఉ.దు.8.18ల9.07<br>రా.దు.10.44ల11.32 | 1<br>భాద్రపద బ.చతుర్దశి<br>రా.8.49<br>పుబ్బ ఉ.9.59<br>సా.వ.5.53ల7.39 | 8<br>పంచమి ఉ.6.58<br>జ్యేష్ఠ రా.12.48<br>ఉ.శే.వ.7.09వ | 15<br>త్రయోదశి రా.10.09<br>పూ.భా.రా.8.58<br>ఉ.శే.వ.5.58వ<br>తె.వ.5.54ల | 22<br>పంచమి ఉ.7.28<br>మృగశిర ఉ.11.30<br>రా.వ.7.49ల9.24 | 29<br>ద్వాదశి ఉ.10.32<br>ఉత్తర రా.7.26<br>తె.వ.4.44ల |
| WED<br>బుధ<br>ప.దు.<br>11.27ల12.14 | •2<br>అమావాస్య రా.10.44<br>ఉత్తర ప.12.22<br>రా.వ.9.40ల11.26 | 9<br>షష్ఠి ఉ.7.24<br>మూల రా.1.29<br>ఉ.వ.9.02ల10.41<br>రా.వ.11.50ల1.29 | 16<br>చతుర్దశి రా.7.45<br>ఉ.భా.రా.7.18<br>ఉ.శే.వ.7.23వ | 23<br>షష్ఠి ఉ.6.27<br>సప్తమి తె.5.52<br>ఆర్ద్ర ఉ.11.15<br>రా.వ.11.20ల12.56 | 30<br>త్రయోదశి ప.12.35<br>హస్త రా.10.01<br>ఉ.శే.వ.6.30వ |
| THU<br>గురు<br>ఉ.దు.9.51ల10.39<br>ప.దు.2.36ల3.24 | 3<br>ఆశ్వయుజ శు.పాడ్యమి<br>రా.12.47<br>హస్త ప.2.57<br>రా.వ.11.48ల1.34 | 10<br>సప్తమి ఉ.7.18<br>పూ.షా.రా.1.41<br>ప.వ.11.10ల12.46 | ◦17<br>పూర్ణిమ సా.5.17<br>రేవతి సా.5.34<br>ఉ.వ.6.26ల7.55 | 24<br>అష్టమి తె.5.57<br>పునర్వసు ఉ.11.26<br>రా.వ.7.40ల9.18 | 31<br>చతుర్దశి ప.2.43<br>చిత్ర రా.12.36<br>ఉ.వ.6.52ల8.39 |
| FRI<br>శుక్ర<br>ఉ.దు.8.16ల9.03<br>ప.దు.12.13ల1.1 | 4<br>విదియ రా.2.47<br>చిత్ర సా.5.31<br>రా.వ.11.40ల1.25 | 11<br>అష్టమి ఉ.6.45<br>నవమి తె.5.37<br>ఉ.షా.రా.1.25<br>ఉ.వ.9.35ల11.10<br>తె.వ.5.18ల | 18<br>ఆశ్వయుజ బ.పాడ్యమి ప.3.01<br>అశ్విని సా.4.02<br>ప.వ.12.17ల1.47<br>రా.వ.1.02ల2.32 | 25<br>నవమి పూర్తి<br>పుష్యమి ప.12.08<br>రా.వ.1.33ల3.14 |  |
| SAT<br>శని<br>ఉ.దు.<br>5.54ల7.28 | 5<br>తదియ తె.4.32<br>స్వాతి రా.7.53<br>రా.వ.1.58ల3.42 | 12<br>దశమి తె.4.11<br>శ్రవణం రా.12.45<br>ఉ.శే.వ.6.51వ<br>తె.వ.4.35ల | 19<br>విదియ ప.12.46<br>భరణి ప.2.32<br>రా.వ.1.53ల3.23 | 26<br>నవమి ఉ.6.18<br>ఆశ్రేష ప.1.19<br>రా.వ.2.09ల3.51 | |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం

# మార్చి 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన
శ్రీ శోభకృత్ నామ సం॥మాఘ బ॥ షష్టి
శుక్రవారం నుండి ఫాల్గుణ బ॥ షష్టి
ఆదివారము వరకు

హాస్యం...
అందరికీ ఆనందం!
ముఖానికి వెలుగు
నవ్వు!

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN<br>ఆది<br>సా.దు<br>4.29ల5.16 | 31<br>షష్ఠి సా.5.17<br>జ్యేష్ఠ రా.7.08<br>తె.వ.3.07ల4.42 | 3<br>అష్టమి తె.3.25<br>అనూరాధ ఉ.11.18<br>సా.వ.4.58ల6.35 | •10<br>అమావాస్య ప.3.34<br>పూ.భా.తె.3.45<br>ఉ.వ.11.24ల12.53 | 17<br>అష్టమి రా.2.23<br>మృగశిర రా.9.16<br>తె.వ.5.52ల | 24<br>చతుర్దశి ఉ.9.28<br>పుబ్బ ఉ.7.21<br>ప.వ.3.20ల5.07 |
| MON<br>సోమ<br>ప.దు12.35ల1.22<br>పు.దు.2.55ల3.42 | ముఖ్యపండుగలు<br>08<br>మహా శివరాత్రి<br>25<br>హోలీ<br>25<br>గుడ్ ఫ్రైడే<br> | 4<br>నవమి రా.2.45<br>జ్యేష్ఠ ఉ.11.35<br>రా.వ.7.31ల9.07 | 11<br>ఫాల్గుణ శు.పాడ్యమి<br>ప.1.06<br>ఉ.భా.రా.2.08<br>ప.వ.12.42ల2.11 | 18<br>నవమి రా.2.28<br>ఆర్ద్ర రా.9.51<br>ఉ.శే.వ.7.30 | ◦25<br>పూర్ణిమ ఉ.11.34<br>ఉత్తర ఉ.9.59<br>రా.వ.7.15ల9.01 |
| TUE<br>మంగళ<br>ఉ.దు.8.40ల9.27<br>రా.దు.10.57ల11.46 | | 5<br>దశమి రా.1.37<br>మూల ఉ.11.24<br>ఉ.వ.9.48ల11.24<br>రా.వ.8.45ల10.19 | 12<br>విదియ ఉ.10.49<br>రేవతిరా.12.38<br>ప.వ.1.22ల2.52 | 19<br>దశమి తె.3.03<br>పునర్వసు రా.10.57<br>ఉ.వ.10.23ల12.04 | 26<br>ఫాల్గుణ బ.పాడ్యమి ప.1.31<br>హస్త ప.12.27<br>రా.వ.9.11ల10.56 |
| WED<br>బుధ<br>ప.దు.<br>11.48ల12.34 | | 6<br>ఏకాదశి రా.12.07<br>పూ.షా.ఉ.10.48<br>సా.వ.6.28ల8.01 | 13<br>తదియ ఉ.8.37<br>అశ్విని రా.11.18<br>రా.వ.7.31ల9.02 | 20<br>ఏకాదశి తె.4.07<br>పుష్యమి రా.12.31<br>ఉ.వ.7.28ల9.10 | 27<br>విదియ ప.3.10<br>చిత్ర ప.2.39<br>రా.వ.8.40ల10.24 |
| THU<br>గురు<br>ఉ.దు.10.13ల11.00<br>ప.దు.2.55ల3.42 | | 7<br>ద్వాదశి రా.10.17<br>ఉ.షా.ఉ.9.50<br>ప.వ.1.37ల3.08 | 14<br>చవితి ఉ.6.38<br>పంచమి తె.5.02<br>భరణి రా.10.15<br>ఉ.వ.8.29ల10.00 | 21<br>ద్వాదశి తె.5.36<br>ఆశ్రేష రా.2.30<br>ప.వ.2.22ల4.06 | 28<br>తదియ సా.4.26<br>స్వాతి సా.4.29<br>రా.వ.10.24ల12.05 |
| FRI<br>శుక్ర<br>ఉ.దు.8.42ల9.29<br>ప.దు.12.35ల1.22 | 1<br>మాఘ బ.షష్ఠి తె.3.15<br>స్వాతి ఉ.9.17<br>ప.వ.3.10ల4.51 | 8<br>త్రయోదశి రా.8.12<br>శ్రవణం ఉ.8.35<br>ప.వ.12.20ల1.50 | 15<br>షష్ఠి తె.3.43<br>కృత్తిక రా.9.30<br>ఉ.వ.9.52ల11.25 | 22<br>త్రయోదశి పూర్తి<br>మఘ తె.4.50<br>ప.వ.3.40ల5.25 | 29<br>చవితి సా.5.14<br>విశాఖ సా.5.52<br>రా.వ.10.00ల11.40 |
| SAT<br>శని<br>ఉ.దు.<br>6.21ల7.55 | 2<br>సప్తమి తె.3.34<br>విశాఖ ఉ.10.32<br>ప.వ.2.39ల4.19 | 9<br>చతుర్దశి సా.5.56<br>ధనిష్ఠ ఉ.7.06<br>శతభిషం తె.5.28<br>ప.వ.1.48ల3.17 | 16<br>సప్తమి రా.2.48<br>రోహిణి రా.9.09<br>ప.వ.1.15ల2.50<br>రా.వ.2.46ల4.23 | 23<br>త్రయోదశి ఉ.7.24<br>పుబ్బ పూర్తి<br>ప.వ.1.40ల3.26 | 30<br>పంచమి సా.5.30<br>అనూరాధ సా.6.44<br>రా.వ.12.26ల2.03 |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక
హాస్యానందం

# ఏప్రిల్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన
శ్రీ శోభకృత్ నామ సం॥ఫాల్గుణ బ॥సప్తమి
సోమవారం నుండి శ్రీ క్రోధినామ సం॥
చైత్ర బ॥సప్తమి మంగళవారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ ఎం.ఐ.కిషన్- ఏప్రిల్, 18

| SUN ఆది<br>సా.దు.<br>4.31ల5.20 |  | 7<br>చతుర్దశి రా.2.47<br>పూ.భా.ఉ.11.50<br>రా.వ.8.46ల10.15 | 14<br>షష్ఠి ప.3.48<br>ఆర్ద్ర తె.5.19<br>ప.వ.1.24ల3.02 | 21<br>త్రయోదశి రా.12.46<br>ఉత్తర సా.5.02<br>రా.వ.2.18ల4.04 | 28<br>చవితి ఉ.6.26<br>మూల రా.2.49<br>ఉ.వ.10.47ల12.23<br>రా.వ.1.12ల2.49 |
|---|---|---|---|---|---|
| MON సోమ<br>ప.దు.12.27ల1.16<br>పు.దు.2.53ల3.42 | 1<br>ఫాల్గుణబసప్తమి సా.4.35<br>మూల రా.7.03<br>సా.వ.5.28ల7.03<br>తె.వ.4.27ల6.01 | ·8<br>అమావాస్య రా.12.26<br>ఉ.భా.ఉ.10.09<br>రా.వ.9.22ల10.52 | 15<br>సప్తమి ప.3.51<br>పునర్వసు పూర్తి<br>సా.వ.5.45ల7.25 | 22<br>చతుర్దశి రా.2.42<br>హస్త రా.7.34<br>తె.వ.4.25ల | 29<br>పంచమి ఉ.5.42<br>షష్ఠి తె.4.24<br>పూ.షా.రా.2.24<br>ప.వ.12.15ల1.49 |
| TUE మంగళ<br>ఉ.దు.8.23ల9.12<br>రా.దు.10.52ల11.39 | 2<br>అష్టమి ప.3.26<br>పూ.షా.సా.6.33<br>రా.వ.2.16ల3.48 | 9<br>చైత్రశుపాడ్యమి రా.10.14<br>రేవతి ఉ.8.35<br>తె.వ.3.25ల4.55 | 16<br>అష్టమి సా.4.24<br>పునర్వసు ఉ.6.10<br>ప.వ.2.40ల4.22 | ○23<br>పూర్ణిమ తె.4.19<br>చిత్త రా.9.52<br>ఉ.శే.వ.6.05వ<br>తె.వ.3.54ల5.38 | 30<br>సప్తమి రా.2.49<br>ఉ.షా.రా.1.36<br>ఉ.వ.10.07ల11.40<br>తె.వ.5.25ల |
| WED బుధ<br>ఉ.దు.11.39ల<br>12.27 | 3<br>నవమి ప.1.54<br>ఉత్తరాషాఢ సా.5.41<br>రా.వ.9.29ల11.00 | 10<br>విదియ రా.8.15<br>అశ్విని ఉ.7.11<br>భరణి తె.6.05<br>సా.వ.4.20ల5.52 | 17<br>నవమి సా.5.26<br>పుష్యమి ఉ.7.40<br>రా.వ.9.31ల11.15 | 24<br>చైత్రబపాడ్యమి తె.5.33<br>స్వాతి రా.11.47<br>వర్జ్యము లేదు | **ముఖ్యపండుగలు**<br>09<br>శ్రీ క్రోధి నామ సంవత్సరాది ఉగాది<br>10<br>రంజాన్<br>17<br>శ్రీ రామ నవమి |
| THU గురు<br>ఉ.దు.10.01ల10.50<br>ప.దు.2.54ల3.43 | 4<br>దశమి ప.12.02<br>శ్రవణం సా.4.30<br>రా.వ.8.16ల9.46 | 11<br>తదియ సా.6.31<br>కృత్తిక తె.5.15<br>సా.వ.5.40ల7.12 | 18<br>దశమి రా.6.55<br>ఆశ్రేష ఉ.9.38<br>రా.వ.10.46ల12.31 | 25<br>విదియ పూర్తి<br>విశాఖ రా.1.17<br>ఉ.వ.5.44ల7.26<br>తె.వ.5.27ల |  |
| FRI శుక్ర<br>ఉ.దు.8.22ల9.11<br>ప.దు.12.27ల1.16 | 5<br>ఏకాదశి ఉ.9.55<br>ధనిష్ఠ ప.3.04<br>రా.వ.9.48ల11.18 | 12<br>చవితి సా.5.09<br>రోహిణి తె.4.49<br>రా.వ.8.57ల9.31 | 19<br>ఏకాదశి రా.8.44<br>మఖ ఉ.11.55<br>రా.వ.8.46ల10.32 | 26<br>విదియ ఉ.6.25<br>అనూరాధ రా.2.17<br>ఉ.శే.వ.7.07వ | |
| SAT శని<br>ఉ.దు<br>5.55ల7.33 | 6<br>ద్వాదశి ఉ.7.37<br>త్రయోదశి తె.5.12<br>శతభిషం ప.1.29<br>రా.వ.7.27ల8.57 | 13<br>పంచమి సా.4.15<br>మృగశిర తె.4.50<br>ఉ.వ.10.25ల12.01 | 20<br>ద్వాదశి రా.10.44<br>పుబ్బ ప.2.26<br>రా.వ.10.25ల12.12 | 27<br>తదియ ఉ.6.41<br>జ్యేష్ఠ రా.2.47<br>ఉ.వ.7.59ల9.37 | |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక
హాస్యానందం

# సెప్టెంబర్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన
శ్రీ క్రోధి నామ సం॥ శ్రావణ
బ॥ చతుర్దశి ఆదివారం నుండి భాద్రపద
బ॥ త్రయోదశి సోమవారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ బుజ్జాయి -సెప్టెంబర్,11
దివ్యశ్రీ వద్దాది పాపయ్య -సెప్టెంబర్,20
దివ్యశ్రీ బాలి -సెప్టెంబర్,29

| SUN ఆది<br>సా.దు.<br>4.33ల5.23 | 1<br>శ్రావణ బ.చతుర్దశి తె.4.52<br>ఆశ్రేష రా.10.45<br>ఉ.వ.10.53ల12.35 | 8<br>పంచమి ప.3.35<br>స్వాతి ప.12.47<br>సా.వ.6.51ల8.35 | 15<br>ద్వాదశి ప.3.01<br>శ్రవణం సా.4.57<br>రా.వ.8.46ల10.17 | 22<br>పంచమి రా.9.21<br>భరణి ఉ.6.32<br>కృత్తిక తె.5.23<br>సా.వ.5.57ల7.28 | 29<br>ద్వాదశి సా.5.37<br>ఆశ్రేష ఉ.5.55<br>సా.వ.6.49ల8.32 |
|---|---|---|---|---|---|
| MON సోమ<br>ప.దు.12.25ల1.14<br>పు.దు.2.53ల3.43 | 2<br>అమావాస్యపూర్తి<br>మఖ రా.12.36<br>ప.వ.11.40ల1.24 | 9<br>షష్ఠి సా.4.54<br>విశాఖ ప.2.46<br>రా.వ.7.01ల8.43 | 16<br>త్రయోదశి ప.1.13<br>ధనిష్ఠ ప.3.51<br>రా.వ.10.39ల12.09 | 23<br>షష్ఠి రా.7.32<br>రోహిణి తె.4.26<br>రా.వ.8.44ల9.17 | 30<br>త్రయోదశి రా.7.00<br>మఖ ఉ.7.43<br>సా.వ.4.28ల6.13 |
| TUE మంగళ<br>ఉ.దు.8.17ల9.06<br>రా.దు.10.50ల11.36 | ·3<br>అమావాస్య ఉ.6.08<br>పుబ్బ రా.2.50<br>ఉ.వ.9.20ల11.05 | 10<br>సప్తమి సా.5.48<br>అనూరాధ సా.4.18<br>రా.వ.10.09ల11.50 | 17<br>చతుర్దశి ఉ.11.09<br>శతభిషం ప.2.30<br>రా.వ.8.29ల9.59 | 24<br>సప్తమి సా.6.04<br>మృగశిర తె.3.50<br>ఉ.వ.9.53ల11.27 |  |
| WED బుధ<br>ప.దు.<br>11.34ల12.24 | 4<br>భాద్రపదశుపాడ్యమి ఉ.7.50<br>ఉత్తర తె.5.18<br>ఉ.వ.10.46ల12.32 | 11<br>అష్టమి సా.6.13<br>జ్యేష్ఠ సా.5.22<br>రా.వ.1.34ల3.12 | ○18<br>పూర్ణిమ ఉ.8.54<br>పూ.భా.ప.12.59<br>రా.వ.9.55ల11.25 | 25<br>అష్టమి సా.5.00<br>ఆర్ద్ర తె.3.40<br>ప.వ.12.11ల1.46 |  |
| THU గురు<br>ఉ.దు.9.55ల10.45<br>ప.దు.2.51ల3.41 | 5<br>విదియ ఉ.9.50<br>హస్త పూర్తి<br>ప.వ.2.36ల4.23 | 12<br>నవమి సా.6.06<br>మూల సా.5.57<br>సా.వ.4.18ల5.57<br>తె.వ.3.35ల5.11 | 19<br>భాద్రపదబపాడ్యమి ఉ.6.30<br>విదియ తె.4.03<br>ఉ.భా.ఉ.11.20<br>రా.వ.10.29ల11.58 | 26<br>నవమి సా.4.25<br>పునర్వసు తె.3.59<br>ప.వ.3.50ల5.27 | **ముఖ్యపండుగలు**<br>05<br>టీచర్స్ డే<br>07<br>వినాయక చవితి<br>19<br>రాఖీ పండుగ<br>26<br>శ్రీకృష్ణాష్టమి |
| FRI శుక్ర<br>ఉ.దు.8.16ల9.06<br>ప.దు.12.23ల1.12 | 6<br>తదియ ఉ.11.54<br>హస్త ఉ.7.54<br>సా.వ.4.45ల6.31 | 13<br>దశమి సా.5.30<br>పూ.షా.సా.6.02<br>రా.వ.1.55ల3.29 | 20<br>తదియ రా.1.40<br>రేవతి ఉ.9.38<br>తె.వ.4.17ల5.47 | 27<br>దశమి సా.4.19<br>పుష్యమి తె.4.46<br>ప.వ.12.14ల1.54 | |
| SAT శని<br>ఉ.దు.<br>5.49ల7.27 | 7<br>చవితి ప.1.51<br>చిత్త ఉ.10.27<br>సా.వ.4.35ల6.20 | 14<br>ఏకాదశి సా.4.27<br>ఉ.షా.5.41<br>రా.వ.9.33ల11.06 | 21<br>చవితి రా.11.24<br>అశ్విని ఉ.8.01<br>సా.వ.5.01ల6.31 | 28<br>ఏకాదశి సా.4.43<br>ఆశ్రేష పూర్తి<br>సా.వ.6.11ల7.51 | |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక
హాస్యానందం

# ఆగష్టు 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ఆషాఢ బ॥ ద్వాదశి గురువారం నుండి శ్రావణ బ॥ త్రయోదశి శనివారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ కందికట్ల -ఆగష్టు,6
దివ్యశ్రీ చంద్ర -ఆగష్టు,25

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు.<br>4.46ల5.37 | ముఖ్యపండుగలు<br>15<br>భారత స్వాతంత్ర దినోత్సవం<br>16<br>వరలక్ష్మీవ్రతం<br>19<br>రాఖీ పండుగ<br>26<br>శ్రీకృష్ణాష్టమి<br> | ●4<br>అమావాస్య ప.3.59<br>పుష్యమి ప.1.50<br>తె.వ.3.27ల5.09 | 11<br>సప్తమి తె.3.26<br>స్వాతి తె.5.33<br>ఉ.వ.9.24ల11.09 | 18<br>చతుర్దశి రా.2.33<br>ఉ.షా.ఉ.9.54<br>ప.వ.1.46ల3.19 | 25<br>షష్ఠి ఉ.10.46<br>భరణి రా.10.38<br>ఉ.వ.9.05ల10.35 |
| MON సోమ<br>ప.దు.12.31ల1.22<br>పు.దు.3.04ల3.55 | | 5<br>శ్రావణ శు॥పాడ్యమి సా.4.52<br>ఆశ్లేష ప.3.22<br>తె.వ.4.21ల | 12<br>అష్టమి తె.4.44<br>విశాఖ పూర్తి<br>ఉ.వ.11.36ల1.20 | ○19<br>పూర్ణిమ రా.12.43<br>శ్రవణం ఉ.9.04<br>ప.వ.12.52ల2.23 | 26<br>సప్తమి ఉ.8.39<br>కృత్తిక రా.9.28<br>ఉ.వ.10.03ల11.34 |
| TUE మంగళ<br>ఉ.దు.8.16ల9.07<br>రా.దు.10.58ల11.43 | | 6<br>విదియ సా.6.12<br>మఖ సా.5.19<br>ఉ.శే.వ.6.04వ<br>రా.వ.2.05ల3.50 | 13<br>నవమి తె.5.35<br>విశాఖ ఉ.7.30<br>ప.వ.11.45ల1.26 | 20<br>శ్రావణ బ.పాడ్యమి రా.10.38<br>ధనిష్ఠ ఉ.7.55<br>ప.వ.2.41ల4.12 | 27<br>అష్టమి ఉ.6.48<br>నవమి తె.5.26<br>రోహిణి రా.8.35<br>ప.వ.12.53ల2.25<br>రా.వ.2.04ల3.38 |
| WED బుధ<br>ప.దు.<br>11.40ల12.31 | | 7<br>తదియ రా.7.54<br>పుబ్బ రా.7.38<br>తె.వ.3.36ల5.22 | 14<br>దశమిపూర్తి<br>అనూరాధ ఉ.8.58<br>ప.వ.2.47ల4.27 | 21<br>విదియ రా.8.21<br>శతభిషం ఉ.6.31<br>పూ.భా.తె.4.56<br>ప.వ.12.29ల1.59 | 28<br>దశమి తె.4.21<br>మృగశిర రా.8.05<br>తె.వ.4.28ల |
| THU గురు<br>ఉ.దు.9.58ల10.49<br>ప.దు.3.05ల3.57 | 1<br>ఆషాఢ బ.ద్వాదశి సా.4.18<br>మృగశిర ప.12.13<br>రా.వ.8.38ల10.14 | 8<br>చవితి రా.9.51<br>ఉత్తర రా.10.10<br>వర్జ్యంలేదు | 15<br>దశమి ఉ.6.04<br>జ్యేష్ఠ ఉ.9.54<br>సా.వ.6.04ల7.42 | 22<br>తదియ సా.5.57<br>ఉ.భా.తె.3.16<br>ప.వ.1.52ల3.21 | 29<br>ఏకాదశి తె.3.44<br>ఆర్ద్ర రా.8.02<br>ఉ.శే.వ.6.04వ |
| FRI శుక్ర<br>ఉ.దు.8.15ల9.06<br>ప.దు.12.31ల1.22 | 2<br>త్రయోదశి ప.3.42<br>ఆర్ద్ర ప.12.16<br>రా.వ.12.32ల2.10 | 9<br>పంచమి రా.11.50<br>హస్త రా.12.46<br>ఉ.వ.7.29ల9.15 | 16<br>ఏకాదశి ఉ.5.56<br>ద్వాదశి తె.5.09<br>మూల ఉ.10.22<br>ఉ.వ.8.44ల10.22<br>రా.వ.7.58ల9.34 | 23<br>చవితి ప.3.29<br>రేవతి రా.1.36<br>ప.వ.2.26ల3.55 | 30<br>ద్వాదశి తె.3.35<br>పునర్వసు రా.8.26<br>ఉ.వ.8.14ల9.51<br>తె.వ.4.44ల |
| SAT శని<br>ఉ.దు.<br>5.42ల7.24 | 3<br>చతుర్దశి ప.3.35<br>పునర్వసు ప.12.48<br>రా.వ.9.09ల10.49 | 10<br>షష్ఠి రా.1.46<br>చిత్ర తె.3.17<br>ఉ.వ.9.37ల11.23 | 17<br>త్రయోదశి తె.4.04<br>పూ.షా.ఉ.10.21<br>సా.వ.6.12ల7.46 | 24<br>పంచమి ప.1.04<br>అశ్విని రా.12.02<br>రా.వ.8.18ల9.48 | 31<br>త్రయోదశి తె.3.58<br>పుష్యమి రా.9.20<br>ఉ.శే.వ.6.23వ |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక
హాస్యానందం

# మే 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ చైత్ర బ॥ అష్టమి బుధవారం నుండి వైశాఖ బ॥ అష్టమి శుక్రవారము వరకు

**ఈనెల చిరంజీవులు**

దివ్యశ్రీ తలిశెట్టిరామారావు
తొలి తెలుగు కార్టూనిస్టు
మే,20

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది<br>సా.దు.<br>4.34ల5.25 | ముఖ్యపండుగలు<br>01<br>మే డే<br>10<br>అక్షయ తృతీయ<br>22<br>నృసింహ జయంతి<br> | 5<br>ద్వాదశి ప.3.36<br>ఉ.భా.సా.6.15<br>తె.వ.5.28ల | 12<br>పంచమి తె.4.26<br>ఆర్ద్ర ప.12.52<br>రా.వ.1.18ల2.58 | 19<br>ఏకాదశి ప.1.09<br>హస్త రా.2.48<br>ఉ.వ.9.31ల11.18 | 26<br>తదియ సా.5.53<br>మూల ఉ.10.44<br>ఉ.వ.9.07ల10.44<br>రా.వ.8.52ల9.47 |
| MON సోమ<br>ప.దు.12.21ల1.12<br>పు.దు.2.54ల3.44 | | 6<br>త్రయోదశి ప.1.14<br>రేవతి సా.4.41<br>ఉ.శే.వ.6.58వ | 13<br>షష్ఠి తె.4.56<br>పునర్వసు ప.1.44<br>రా.వ.10.12ల11.53 | 20<br>ద్వాదశి ప.3.00<br>చిత్ర తె.5.09<br>ఉ.వ.11.34ల1.19 | 27<br>చవితి సా.4.42<br>పూ.షా.ఉ.10.25<br>సా.వ.6.11ల7.44 |
| TUE మంగళ<br>ఉ.దు.8.07ల8.58<br>రా.దు.10.48ల11.33 | | 7<br>చతుర్దశి ప.10.59<br>అశ్విని ప.3.15<br>ఉ.వ.11.29ల12.59<br>రా.వ.12.22ల1.53 | 14<br>సప్తమి పూర్తి<br>పుష్యమి ప.3.07<br>తె.వ.4.53ల | 21<br>త్రయోదశి సా.4.38<br>స్వాతి పూర్తి<br>ఉ.వ.11.14ల12.58 | 28<br>పంచమి ప.3.09<br>ఉ.షా.ఉ.9.43<br>ప.వ.1.33ల3.04 |
| WED బుధ<br>ప.దు.<br>11.31ల12.22 | 1<br>బ.అష్టమి రా.12.56<br>శ్రవణం రా.12.29<br>ఉ.శే.వ.6.57వ<br>తె.వ.4.16ల | ●8<br>అమావాస్య ఉ.8.56<br>భరణి ప.2.02<br>రా.వ.1.35ల3.07 | 15<br>సప్తమి ఉ.5.51<br>ఆశ్లేష సా.4.57<br>ఉ.శే.వ.6.36వ | 22<br>చతుర్దశి సా.5.51<br>స్వాతి ఉ.7.15<br>ప.వ.1.14ల2.56 | 29<br>షష్ఠి ప.1.16<br>శ్రవణం ఉ.8.40<br>ప.వ.12.26ల1.57 |
| THU గురు<br>ఉ.దు.9.50ల10.40<br>ప.దు.2.53ల3.43 | 2<br>నవమి రా.10.47<br>ధనిష్ఠ రా.11.07<br>ఉ.శే.వ.5.46వ | 9<br>వైశాఖశు.పాడ్యమి ఉ.7.09<br>కృత్తిక ప.1.06<br>తె.వ.4.45ల | 16<br>అష్టమి ఉ.7.20<br>మఖ రా.7.10<br>ఉ.వ.6.03ల7.48<br>తె.వ.3.59ల | ○23<br>పూర్ణిమ సా.6.37<br>విశాఖ ఉ.8.52<br>ప.వ.1.03ల2.43 | 30<br>సప్తమి ఉ.11.07<br>ధనిష్ఠ ఉ.7.20<br>ప.వ.2.04ల3.34 |
| FRI శుక్ర<br>ఉ.దు.8.08ల8.59<br>ప.దు.12.21ల1.11 | 3<br>దశమి రా.8.28<br>శతభిషం రా.9.34<br>ఉ.వ.5.50ల7.20<br>తె.వ.3.31ల5.01 | 10<br>విదియ తె.5.45<br>తదియ తె.4.55<br>రోహిణి ప.12.35<br>ఉ.శే.వ.6.19వ<br>సా.వ.6.10ల7.45 | 17<br>నవమి ఉ.9.06<br>పుబ్బ రా.9.37<br>ఉ.శే.వ.5.45వ | 24<br>వైశాఖ బ.పాడ్యమి సా.6.52<br>అనూరాధ ఉ.9.58<br>ప.వ.3.43ల5.21 | 31<br>అష్టమి ఉ.8.46<br>శతభిషం ఉ.5.48<br>పూ.భా. తె.4.10<br>ఉ.వ.11.45ల1.15 |
| SAT శని<br>ఉ.దు.<br>5.37ల7.18 | 4<br>ఏకాదశి సా.6.04<br>పూ.భా.రా.7.55<br>ఉ.వ.8.44ల10.14<br>రా.వ.1.53ల3.22 | 11<br>చవితి తె.4.26<br>మృగశిర ప.12.29<br>రా.వ.9.01ల10.39 | 18<br>దశమి ఉ.11.06<br>ఉత్తర రా.12.14<br>ఉ.వ.5.36ల7.23 | 25<br>విదియ సా.6.37<br>జ్యేష్ఠ ఉ.10.35<br>సా.వ.6.38ల8.14 | <br>20<br>తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం |

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

## జూన్ 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ వైశాఖ బ॥ నవమి శనివారం నుండి జ్యేష్ఠ బ॥ నవమి ఆదివారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ బాబు -జూన్,1

దివ్యశ్రీ తులసీరాం -జూన్,1

దివ్యశ్రీ గోపి -జూన్,6

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది సా.దు. 4.43ల5.35 | **30** నవమి ప.1.18 రేవతి ఉ.9.10 తె.వ.3.53ల5.23 | **2** ఏకాదశి రా.1.29 రేవతి రా.12.54 ప.వ.1.42ల3.11 | **9** తదియ సా.4.22 పునర్వసు రా.9.26 ఉ.వ.9.03ల10.42 | **16** దశమి రా.2.44 హస్త ఉ.10.09 సా.వ.6.58ల8.43 | **23** జ్యేష్ఠ బ.పాడ్యమి తె.5.46 విదియ తె.4.30 పూ.షా.రా.6.22 ఉ.శే.వ.5.42వ రా.వ.2.10ల3.44 |
| MON సోమ ప.దు.12.23ల1.15 పు.దు.2.59ల3.51 |  | **3** ద్వాదశి రా.11.13 అశ్విని రా.11.26 రా.వ.7.34ల9.03 | **10** చవితి సా.4.51 పుష్యమి రా.10.41 ఉ.వ.5.50ల7.31 | **17** ఏకాదశి తె.4.23 చిత్ర ప.12.35 సా.వ.6.40ల8.24 | **24** తదియ రా.2.58 ఉ.షా.సా.5.47 రా.వ.9.38ల11.10 |
| TUE మంగళ ఉ.దు.8.03ల8.55 రా.దు.10.51ల11.35 | | **4** త్రయోదశి రా.9.09 భరణి రా.10.10 ఉ.వ.8.32ల10.02 | **11** పంచమి సా.4.58 ఆశ్రేష రా.12.24 ప.వ.12.24ల2.06 | **18** ద్వాదశి పూర్తి స్వాతి ప.2.41 రా.వ.8.41ల10.24 | **25** చవితి రా.1.17 శ్రవణం సా.4.53 రా.వ.8.43ల10.14 |
| WED బుధ ప.దు. 11.31ల12.23 | ముఖ్యపండుగలు | **5** చతుర్దశి రా.7.24 కృత్తిక రా.9.12 ఉ.వ.9.41ల11.13 | **12** షష్ఠి రా.7.12 మఘ రా.2.32 ప.వ.1.28ల3.12 | **19** ద్వాదశి ఉ.5.43 విశాఖ సా.4.23 రా.వ.8.35ల10.16 | **26** పంచమి రా.11.08 ధనిష్ఠ ప.3.50 రా.వ.10.30ల11.59 |
| THU గురు ఉ.దు.9.48ల10.40 ప.దు.3.00ల3.52 | 01 హనుమజ్జయంతి | **•6** అమావాస్య సా.5.58 రోహిణి రా.8.35 ప.వ.12.47ల2.21 రా.వ.2.08ల3.44 | **13** సప్తమి రా.8.56 పుబ్బ తె.4.57 ఉ.వ.11.21ల1.07 | **20** త్రయోదశి ఉ.6.31 అనూరాధ సా.5.38 రా.వ.11.24ల1.03 | **27** షష్ఠి రా.8.38 శతభిషం ప.2.06 రా.వ.8.03ల9.33 |
| FRI శుక్ర ఉ.దు.8.04ల8.56 ప.దు.12.24ల1.16 |  | **7** జ్యేష్ఠ శు.పాడ్యమి సా.4.58 మృగశిర రా.8.24 తె.వ.4.54ల | **14** అష్టమి రా.10.53 ఉత్తర పూర్తి ప.వ.12.56ల2.42 | **21** చతుర్దశి ఉ.6.47 జ్యేష్ఠ రా.6.22 రా.వ.2.26ల4.03 | **28** సప్తమి సా.6.11 పూ.భా.ప.12.29 రా.వ.9.24ల10.53 |
| SAT శని ఉ.దు. 5.28ల7.11 | **1** వైశాఖ బ.నవమి ఉ.6.21 దశమి తె.3.53 ఉ.భా.రా.2.30 ప.వ.1.06ల2.35 | **8** విదియ సా.4.26 ఆర్ద్ర రా.8.40 ఉ.శే.వ.6.31వ | **15** నవమి రా.12.52 ఉత్తర ఉ.7.33 సా.వ.4.51ల6.38 | **○22** పూర్ణిమ ఉ.6.33 మూల రా.6.36 సా.వ.4.59ల6.36 తె.వ.4.07 | **29** అష్టమి సా.3.44 ఉ.భా.ఉ.10.48 రా.వ.9.59ల11.29 |

Fold here

తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

## జులై 2024

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సం॥ జ్యేష్ఠ బ॥ దశమి సోమవారం నుండి ఆషాఢ బ॥ ఏకాదశి బుధవారము వరకు

**ఈనెల చిరంజీవులు**

కార్టూనిస్టులు

దివ్యశ్రీ రామకృష్ణ -జులై,11

దివ్యశ్రీ శేఖర్ -జులై,16

దివ్యశ్రీ రాగతి పండరి -జులై,22

| | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది సా.దు. 4.50ల5.42 |  | **7** విదియ తె.4.25 పుష్యమి పూర్తి ప.వ.1.29ల3.09 | **14** అష్టమి ప.2.11 చిత్ర ప.7.57 రా.వ.2.04ల3.48 | **○21** పూర్ణిమ సా.4.12 ఉ.షా.రా.1.52 ఉ.వ.10.13ల11.47 | **28** అష్టమి రా.10.47 అశ్విని ప.3.54 ప.వ.12.09ల1.39 రా.వ.12.57ల2.27 |
| MON సోమ ప.దు.12.29ల1.21 పు.దు.3.05ల3.57 | **1** జ్యేష్ఠ బ.దశమి ఉ.11.00 అశ్విని ఉ.7.38 సా.వ.4.41ల6.12 | **8** తదియ తె.5.20 పుష్యమి ఉ.6.12 రా.వ.7.53ల9.36 | **15** నవమి ప.3.50 స్వాతి 10.09 తె.వ.4.10ల5.53 | **22** ఆషాఢ బ.పాడ్యమి ప.2.41 శ్రవణం రా.12.58 ఉ.వ.5.43ల7.16 తె.వ.4.46ల | **29** నవమి రా.8.41 భరణి ప.2.31 రా.వ.1.58ల3.29 |
| TUE మంగళ ఉ.దు.8.09ల9.01 రా.దు.10.57ల11.41 | **2** ఏకాదశి ఉ.8.54 భరణి ఉ.6.18 కృత్తిక తె.5.20 సా.వ.5.49ల7.21 | **9** చవితి పూర్తి ఆశ్రేష ఉ.7.51 రా.వ.8.50ల10.34 | **16** దశమి సా.5.05 విశాఖ రా.11.57 తె.వ.4.10ల | **23** విదియ ప.12.51 ధనిష్ఠ రా.11.46 ఉ.శే.వ.6.17వ | **30** దశమి రా.6.53 కృత్తిక ప.1.25 తె.వ.4.52ల |
| WED బుధ ప.దు. 11.37ల12.30 | **3** ద్వాదశి ఉ.7.04 రోహిణి తె.4.39 రా.వ.8.52ల9.25 | **10** చవితి ఉ.6.36 మఘ ఉ.9.55 సా.వ.6.43ల8.28 | **17** ఏకాదశి సా.5.54 అనూరాధ రా.1.18 ఉ.శే.వ.5.52వ | **24** తదియ ఉ.10.42 శతభిషం రా.10.19 ఉ.వ.6.32ల8.02 తె.వ.4.18ల | **31** ఏకాదశి సా.5.23 రోహిణి ప.12.37 ఉ.శే.వ.6.25వ సా.వ.6.07ల7.42 |
| THU గురు ఉ.దు.9.53ల10.45 ప.దు.3.06ల3.58 | **4** త్రయోదశి ఉ.5.34 చతుర్దశి తె.4.40 మృగశిర తె.4.21 ఉ.వ.10.10ల11.45 | **11** పంచమి ఉ.8.21 పుబ్బ ప.12.19 రా.వ.8.18ల10.04 | **18** ద్వాదశి సా.6.13 జ్యేష్ఠ రా.2.09 ఉ.వ.7.07ల8.46 | **25** చవితి ఉ.8.24 పూ.భా.రా.8.45 ఉ.శే.వ.5.47వ | ముఖ్యపండుగలు 07 పూరి జగన్నాథ రథయాత్ర 21 గురు పూర్ణిమ |
| FRI శుక్ర ఉ.దు.8.09ల9.01 ప.దు.12.30ల1.22 | **5** అమావాస్య తె.3.59 ఆర్ద్ర తె.4.31 ప.వ.12.48ల2.25 | **12** షష్ఠి ఉ.10.18 ఉత్తర ప.2.54 రా.వ.12.13ల1.59 | **19** త్రయోదశి సా.6.01 మూల రా.2.31 ఉ.వ.10.16ల11.54 రా.వ.12.53ల2.31 | **26** పంచమి ఉ.5.56 షష్ఠి తె.3.29 ఉ.భా.రా.7.05 ఉ.వ.5.41ల7.10 |  |
| SAT శని ఉ.దు. 5.34ల7.17 | **6** ఆషాఢ శు.పాడ్యమి తె.3.56 పునర్వసు తె.5.09 సా.వ.4.56ల6.34 | **13** సప్తమి ప.12.19 హస్త ప.5.31 రా.వ.2.19ల4.05 | **20** చతుర్దశి సా.5.20 పూ.షా.రా.2.25 ప.వ.12.04ల1.40 | **27** సప్తమి రా.1.04 రేవతి సా.5.27 ఉ.వ.6.16ల7.45 | |

# బాపురమణ పురస్కారం-2023 ప్రదానోత్సవం

**డి**శంబర్,15, 2023 బాపుగారి పుట్టిన్రోజు సందర్భంగా, హైదరాబాద్, తెలంగాణ సారస్వత పరిషత్‌లో బాపురమణ పురస్కారం-2023 సభ ఘనంగా జరిగింది.

బాపురమణఅకాడమీ, ఆత్రేయపురం, హైదరాబాద్ నిర్వహించిన ఈ సభలో... ప్రఖ్యాత రచయిత, నటులు శ్రీ తనికెళ్ళ భరణి, ప్రముఖ దర్శకులు శ్రీ రేలంగి నరసింహారావు, ప్రముఖ రచయిత, కవి శ్రీసుద్దాల అశోక్ తేజ, ప్రముఖ నటులు శ్రీ రాజీవ్ కనకాల, ప్రముఖ చిత్రకారులు శ్రీ ఆనంద్ గడప, ప్రముఖ పాత్రికేయులు శ్రీవల్లీశ్వర్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

బాపు రమణగార్ల పేరిట నెలకొల్పిన పురస్కారాల్లో...చిత్రకారులు **డా॥ఏలే లక్ష్మణ్‌గారికి బాపు పురస్కారాన్ని**, సినీ రచయిత **శ్రీదివాకర బాబుగారికి రమణ పురస్కారాన్ని** అందజేశారు.

ఈ సభలో అక్షజ్ఞ పబ్లికేషన్ ప్రచురించిన- శ్రీముళ్ళపూడి వెంకటరమణగారి **-బుడుగు,** శ్రీ తనికెళ్ళ భరణి-**శివచిలుకలు,** సత్యమూర్తి-**రాము-సోము**, కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ సమర్పించిన **'కార్టూనుకాజాలు- ప్రసాద్ కాజ'** కార్టూన్ల పుస్తకాలను ఆవిష్కరించారు.




బాపురమణీయ లోగిలి- **బాపురమణల మధుర స్నేహ పురస్కారం** చిత్రకారులు శ్రీఖరిడేహాల్ వేంకట భీమారావుగారికి, రచయిత శ్రీ కల్లూరి సత్యరామ ప్రసాద్ గార్లు అందుకున్నారు.

'కళారత్న' శ్రీ బ్నింగారి పర్యవేక్షణలో, 'కళామిత్ర' శ్రీ వి.సుబ్బ రాజుగారి ఆధ్వర్యవంలో, ఈ సభ ఆసాంతం ఆహ్లాదంగా నిర్వహించబడింది.






**బాపురమణల మధుర స్నేహ పురస్కారాలను**
అందుకుంటున్న చిత్రకారులు శ్రీ ఖరిడేహాల్ వేంకట భీమారావుగారు, రచయిత శ్రీ కల్లూరి సత్యరామ ప్రసాద్‌గారు.






మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక!

5

## నాగిశెట్టి

**గత** 45 సంవత్సరాల నుండి కార్టూన్లు వేస్తున్న శ్రీ నాగిశెట్టి పూర్తి పేరు వెంకటరమణమూర్తి. ఈయన 29.08.1962 న శ్రీ సాంబశివరావు మరియు శ్రీమతి కవితలకు ఏలూరులో జన్మించారు.

తండ్రిగారి ఉద్యోగ రీత్యా వీరి చదువు మచిలీపట్నం, ఏలూరు, తెనాలి మరియు విజయవాడలలో జరిగింది. వీరు బీఎస్సీ చదివిన తర్వాత సోషియాలజీలో ఎం.ఏ. చేయడం జరిగింది. ఆంధ్రాబ్యాంక్ లో మేనేజర్గా పనిచేసి 2022 మే లో రిటైర్ అయ్యారు.

1980 లో మొట్టమొదటగా 4 జోక్స్ ప్రచురించి నాగిశెట్టి అనే పేరు అచ్చు వేసింది ఆంధ్రభూమి మాస పత్రిక. తరువాత వెంటనే మొదటి కార్టూన్లు 4 అచ్చువేసింది జ్యోతి మాస పత్రిక.

ఇప్పటిదాక వీరి కార్టూన్లు సుమారు 15000 వరకు వివిధ పత్రికల్లో ఏడు భాషల్లో ప్రచురింపబడ్డాయి. వీరు కార్టూన్లే కాకుండా కథలు, కవితలు కూడా రాయడం జరిగింది.

వీరికి క్యాప్షన్ లెస్ కార్టూన్లు గీయడం అనేదానిమీద మక్కువ ఎక్కువ. వీటికి భాషా భేదం ఉండదని ప్రపంచంలో ఏ భాషకు చెందిన వారైనా వీటిని తేలిగ్గా అర్థం చేసుకోగలరని నాగిశెట్టిగారు చెప్తారు.


జాతీయ స్థాయిలో సహా వీరి వందలాది కార్టూన్లు బహుమతులు గెలుచుకున్నాయి. ప్రముఖ నారద అవార్డుతో సహా అనేక సన్మానాలు ఈయన సొంతమయ్యాయి. ప్రస్తుతం అంతర్జాతీయ కార్టూన్ల పోటీలకు తన మిత్రులను ప్రోత్సహిస్తున్నారు.

అలాగే ఆన్లైన్లోనూ మరియు ఆఫ్ లైన్లోనూ విద్యార్థులకు, మహిళలకు కార్టూన్లు నేర్చుకోవడంలో పాఠాలు చెబుతూ కార్టూన్ రంగానికి తన వంతు సేవ చేస్తున్నారు.

వీరికి కార్టూన్లు అన్నా, కార్టూనిస్టులన్నా, కార్టూన్లను ఇష్టపడే వారన్న, చాలా ఇష్టం అంటారు. వీరి కుమార్తె నాగిశెట్టి ధీరజని కూడా మంచి కార్టూనిస్టుగా తీర్చిదిద్దారు.


నాగిశెట్టిగారు మరిన్ని నవ్వించే కార్టూన్లతో హాస్యప్రియులను అలరించాలని హాస్యానందం మనసారా కోరుకుంటోంది.


















SUICIDE POINT
నా సర్వీస్ ఛార్జి రూ.500/-






ఈ కొత్త సంవత్సరంలో ఎటువంటి కొత్త నిర్ణయం తీసుకోకూడదనే నిర్ణయం తీసుకున్నా!..బావా!..



నీ వయస్సు బయటపడుతుందని..నా పెళ్ళి ఎంతకాలం చేయకుండా ఉంటావ్?..మమ్మీ!!..


వచ్చే ఎన్నికల్లో గెలిస్తే డబ్బులిస్తాడంట!..ప్రామిసరీ నోటిచ్చి పోతున్నాడు!!..


ఒక్క గ్లాసులో రెండు స్ట్రాలు వేసుకుని తాగుదామా?.. అంత కక్కుర్తి ఎందుకు?..డియర్!.. రెండు గ్లాసులు ఆర్డరిస్తాలే!!..


ఝుంఝుం బొటిక్
రాలిపోయే జుట్టుకు క్షణంలో పరిష్కారం
ఝుంఝుం బొటిక్
రాలిపోయే జుట్టుకు క్షణంలో పరిష్కారం

# హౌస్ హస్బండ్





సింహప్రసాద్
9849061668

**వినూత్న ఆఫీసు నుంచి వచ్చేసరికి ఇంటి నిండా జనం ఉన్నారు. ముఖంలో పేలాలు వేగిస్తూ... "ఈ సీన్ ఏంటి డాడీ?" తండ్రిని అడిగింది.**

"ష్!... మెల్లగా! నిన్ను చూసుకోవడానికి పెళ్లివారు వచ్చారు!"

"నేనేమైనా వింత జంతువునా చూడటానికి! వాళ్లు నన్ను కాదు, నేనే వాళ్ళని చూస్తాను!" తల్లి వారిస్తున్నా వినకుండా...విసవిసా హాల్లోకి వెళ్ళింది.

"హాయ్!"... అంటూ అందరినీ పలకరిం చింది. ఎవరు ఎవరో అడిగి తెలుసుకుంది.

"మీరే కదా పెళ్ళికొడుకు. మిమ్మల్ని ప్రైవే టుగా ఇంటర్వ్యూ చేయాలి!"

"వెల్కమ్!" లేచాడు చిదంబరం.

"ఈ పిల్ల సిసింద్రీలా ఉందండీ!" మొగుడి చెవి కొరికింది అబ్బాయి తల్లి.

"ఐ హేట్ కుకింగ్! నాకు వంట రాదు. మీకు వచ్చా!" సూటిగా పాయింట్లోకి వచ్చే సింది వినూత్న.

"అన్నం కూరలు వండటం, స్వీటు హాటు చేయడం వచ్చు. ఎలా చేయాలో చెప్పనా లేక చేసి చూపించనా!"

"అంత స్పీడు వద్దు. మరి అంట్లు తోమడం బట్టలు ఉతకడం, ఇల్లు క్లీన్‌గా ఉంచడం వగైరాలు... "

"అన్నీ పర్ఫెక్ట్‌గా చేస్తాను. అలా అని మా ఫ్రెండ్స్ ఇచ్చిన సర్టిఫికెట్ నా జేబులో ఉంది. చూపించనా! ఇంట్లో వాషింగ్ మిషన్ ఉంది. సో... ఉతకక్కర్లేదు. డిష్ వాషర్ ఉన్నా సరే నేనే శుభ్రంగా తోమి కడుగుతాను. ఇస్త్రీ చేయడం కూడా వచ్చుండోయ్..."




"గుడ్!.. హోమ్ సైన్సా?!"

"నో! నో!! సాఫ్ట్‌వేర్ పక్షినే. వండటం నా పాషన్. జాబుని కిక్ చేయమన్నా రెడీయే!"

బుర్ర గిర్రు గిర్రున తిరుగుతుంటే అడిగింది.

"నేను సంపాదిస్తుంటే నువ్వు కూర్చుని తింటావా?..." ఏకవచనములోకి మారి పోయింది.

"నిలబడి తినమంటే అలాగే తింటాను. నాకెలాంటి శషభిషలు లేవు!"

"నన్ను ఆల్వేస్ హ్యాపీగా ఉంచాలి... రెడీయేనా?"

"డబుల్ ఓకే! మీ క్రెడిట్ కార్డ్ నా జేబులో పెట్టండి. జోక్స్ బుక్ ఇంకో జేబులో పెట్టు కుంటాను. ఇక మనకన్నీ హ్యాపీసే ! నవ్వులే!"

'నట్టు లూజు కాదు కదా' అనుమానంగా చూసింది.

"నాదీ సాఫ్ట్‌వేర్ జాబే... తరచూ ఆఫీసు నుంచి లేట్‌గా వస్తాను. నైట్స్ అమెరికా కాల్స్ తీసుకోవలసి ఉంటుంది... అలాగని చచ్చినా జాబ్ వదలను. ఇంటా బయటా నువ్వే సర్దుకు పోవాలి!"

"నో ప్రాబ్లం! డూప్లికేట్ కీ ఇస్తాను. రాత్రి పది అయితే చాలు గుర్రు కొట్టేస్తాను!"

ఇంకేం అడగాలో తోచలేదు.

"నువ్వేమైనా అడగాలా?"

"మీరేంటో తెలిసిపోయింది. నో క్వశ్చన్స్!"

చింకి చాటాంత మొహంతో వచ్చి–

"నీకన్నా యమ లక్కీని మమ్మీ నేను... అతనికి వంటా వార్పూ వచ్చు!" అంది తల్లితో వినూత్న.

"వంటొచ్చిన మగాడితో వేగటం కష్టమే తల్లీ! ఏది చేసినా సవాలక్ష పేర్లు పెడతాడు!"

"నాకా భయం లేదు. నేనసలు వంటింట్లో అడుగుపెడితేగా!" చిత్రంగా నవ్విన కూతురు వంక విచిత్రంగా చూసింది తల్లి.

"పిల్ల కాలి గోళ్ళ దగ్గర సంసారం చేసే లక్షణాలు కనిపించట్లేదండీ!" అబ్బాయి తల్లి అంది.

"ఈ మిటమిటలన్నీ పెళ్లయ్యేదాకానే... ఆ తర్వాత ఆ పెళుసూ ఉండదు... ఈ వేడీ ఉండదు!" అన్నాడు అబ్బాయి తండ్రి.

వారి మాటలు విని వినూత్న తల్లి కంగారు

పడిపోయింది. వారి ఆస్తిపాస్తుల వివరాలు తెలీగానే ఆ సంబంధం పిచ్చపిచ్చగా నచ్చేసిందామెకి!

"ఒక్కతే పిల్ల! గారాబం కొంచెం ఎక్కువైందంతే!" టీలో కాస్త షుగర్ ఎక్కువైందన్నట్టుగా చెప్పింది.

"నాకు ఓకే!" అన్నాడు చిదంబరం.

వినూత్న ముందే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వెంటనే ముహూర్తాలు పెట్టేసుకున్నారు.

"పెళ్లి చూపుల్లో మగాడిలా ప్రవర్తించావని మూతులు ముక్కులు ముడుచుకున్నారు. కనీసం పెళ్లిలో అయినా కాసేపు తలొంచుకోవే!" కూతురి మూడ్ బాగుందని నిర్ధారణ చేసుకున్నాక అడిగింది తల్లి.

"నావల్ల కాదు!... నో ఫోర్స్!... నో యాక్షన్!... "

"పిచ్చిదానా!...ఆడది లైఫ్‌లో తల దించుకోవాల్సింది ఆ పది నిమిషాలేనే... ఆ తర్వాత లైఫ్ అంతా ఆ మగాడు

"ఒక మంత్రం చదివితే చాలు కుక్క, పిల్లి వగైరా ఏది కావాలంటే ఆ జంతువైపోతాడు!"

"వావ్! కానీ మా కాలేజీలో మంత్రాలు నేర్పలేదు మమ్మీ!" ఏడుపు మొహం పెట్టింది.

మోహనంగా నవ్విందామె.

"గీతోపదేశం చేయటానికి కృష్ణ జయతిని నేనున్నాగా! ముచ్చటగా మూడు మంత్రాలు ఉన్నాయి, సమయానుకూలంగా పఠించు చాలు!"

"అంత సింపులా?! ప్లీజ్ ప్లీజ్ చెప్పు మమ్మీ!"

"ఒకటి... తలగడ మంత్రం! ఎప్పుడైనా సరే మంచం ఎక్కాకే ముగ్గులోకి లాగాకే వరాలు కోరుకోవాలి. అది ఎలాంటిది అయినా ఎలాంటి మగాడైనా ఎడం చేత్తో ఇచ్చేస్తాడు!... రెండవది...ఎప్పుడైనా మొగుడు నీ మాట వినకపోతే, కోరింది కొనకపోతే, అహంకరిస్తే, కోప్పడితే దూర్వాస మహామంత్రం పఠించాలి... అంటే నలుగురిలో ఉండగా...




నీ ముందు తల దించుకుని, చేతులు కట్టుకునే నిలబడతాడు!" బ్రహ్మోపదేశం చేసింది.

"నిజమా!"

"ఇన్నేళ్లుగా మీ నాన్నని చూస్తూ కూడా గ్రహించలేకపోతే ఇంకెందుకొచ్చిన చదువులే!"

"కొందరు మగాళ్లకు వెన్నెముక నిటారుగా ఉంటుందట. మా ఫ్రెండ్స్ చెప్పారు!"

లేక నలుగురూ చూస్తుండగా హై పిచ్‌లో ఏదో పిచ్చివాగుడు వాగేయాలి. ఆజానుబాహువైనా సరే అమాంతం అంగుష్ఠమాత్రుడైపోతాడు! ఇక మూడోది... కోపశయ్యా మంత్రం. నీకు కోపం వస్తే నల్ల డ్రెస్ వేసుకుని వంట గింట పెంట అటకెక్కించి అలక పాన్పు ఎక్కేయాలి. నిన్ను ప్రసన్నం చేసుకోవడానికి రెట్టింపు ఆఫర్ చేస్తాడా మానవుడు!"

"వావ్! నీ బుర్రలో ఎన్ని మాయలూ మంత్రాలూ ఉన్నాయి మమ్మీ! 'వినూత్న అనే నేను ఇకపై మా మమ్మీ మాటల నీడల్లోనే నడుస్తానని

మనస్సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నాను' తల్లి బుగ్గ మీద ముద్దు పెట్టేసుకుంది.

✦✦✦

పెళ్లిలో ఫోటోల నెపంతో నిటారుగా తలెత్తుకునే వుంది.

"ఫోటోలు బాగా రావాలి. లేకపోతే ప్యాకేజ్ కట్ చేసేస్తా!" ఫోటోగ్రాఫర్లను మొదట్లోనే బెదిరించింది వినూత్న.

ఆ దెబ్బకు అదిరిపోయి, తీసిన ప్రతి ఫోటో ఆమెకి చూపించి ఓకే చేయించుకోసాగారు!

తొలిరాత్రి వైట్ నైటీ ధరించి పాల కప్పుతో గదిలో ప్రవేశించింది వినూత్న.

"కమాన్ రారా... స్వీట్స్ అదిరాయి. ఏ షాపులో కొన్నారో రేపు తెలుసుకో!" అన్నాడు చిదంబరం.

ఐదు రకాల స్వీట్లూ సగం సగం తినేసి ఉండడం గమనించి అవాక్కయింది.

"పూర్తిగా తినలేదు... జస్ట్ టేస్ట్ చేశానంతే!" అంటూనే పాలకప్పు అందుకున్నాడు.

"ఇంత చిన్నది తెచ్చావంటే నువ్వు తాగవని అర్థమైందిలే!" అంటూ ఖాళీ చేశాడు.

"నువ్వు ఫుడీవా?!.." అడిగింది వినూత్న ఇంతింత కళ్ళతో చూస్తూ.

"నువ్వు సైజు జీరో డైట్ మీద ఉన్నావా! నాకేం ప్రాబ్లం లేదు. మేనేజ్ చేసుకోగలను"

పిచ్చిగా చూసింది.

లైట్ ఆర్పి ఆమెను మీదకు లాక్కున్నాడు.

✦✦✦

మర్నాడు గదిలో నుంచి వచ్చిన కూతురు థంసప్ చూపేసరికి 'హమ్మయ్య' అనుకుంది తల్లి.

నెల తిరగక్కుండానే... కాపురం పెట్టారు వినూత్న, చిదంబరం. ఇద్దరి ఆఫీస్ టైమింగ్స్, రూట్లు వేరు వేరు. ఆమె కన్నా అతడి ఆఫీసు దూరం ఎక్కువ.

"నువ్వు ముందుగా వెళ్ళిపోతే నా తిండీ తిప్పలు ఎలాగా!" దిగులుగా అంది.

"మై హు నా!"

"ఇల్లు కూడా చిమ్మాలి. నాకలవాటు లేదు!"

"వంట చేయాలి. అంట్లు తోమాలి. బట్టలు ఇస్త్రీ చేయాలి. పిల్లలు పుట్టాక వారి డైపర్లు మార్చాలి. అదంతా ఫుల్ టైం జాబ్... ఒక పని చేద్దాం. ప్రస్తుతానికి మనకు అదనపు ఖర్చులు లేవు! బాధ్యతలూ లేవు. సో... నువ్వు బ్రెడ్ ఎర్నర్‌గా ఉండు. నేను హౌస్ హస్బెండ్‌గా మారిపోతాను!"

అయోమయంగా చూసింది.

"హౌస్ హస్బెండ్ అంటే వర్క్ ఫ్రం హోమ్ హస్బండా!"

"నో! నో!! హౌస్ వైఫ్ ఏమేం చేస్తుందో అవన్నీ చేసే హౌస్ హస్బెండ్ ని! ఎలా ఉంది మన కాన్సెప్ట్?"

అమాంతం ఎనభై కేజీల శాల్తీని అవలీలగా ఎత్తేసి గిరగారా తిప్పి ఆ పైన నడుం పట్టుకుని సోఫాలో కూలబడింది వినూత్న.

"ఆర్ యు ఓకే?..."

"హండ్రెడ్ పర్సెంట్ ఫైన్! దెన్ కిక్ యువర్ జాబ్... రేపటి నుంచి మన రోల్స్ మార్చేసు కుందాం! డబుల్ హ్యాపీగా ఉందాం!"

"వావ్! నువ్వింత ఈజీగా ఒప్పుకుంటావను కోలేదు!"

నివ్వెర పోయింది.


"నీకు జాబ్ చేయడం ఇష్టం లేదా!"

## ఈ నెల 'దినం'

### వరల్డ్ లాజిక్ డే -జనవరి,15





“ఆ బాడుకావ్ ఉద్యోగం ఎవడిక్కావాలి... పైగా మా మేనేజర్ ఆడబాసు. రోజూ అన్ని టికీ పార్ట్స్, నట్స్ , ఫెదర్సు పీకి, ఏకి కథాకళి ఆడేస్తుంది. ఆ జాబుకు ఒక నమస్కారం... ఆవిడకు రెండు నమస్కారాలు!” డాన్స్ చేశాడు.

వెర్రిగా నవ్వి జాలిగా చూసింది.

“ఒరే వెర్రివాడా!.. ఇక నీ బతుకు హౌస్ అరెస్టే! నీ గురించి పక్కింటి వారికి కూడా తెలీదు. బంధువుల్లో నా ప్రభ వెలిగిపోతుంటే బదుద్దాయి మొహం పెట్టుకుని చూద్దువు గాని!’

చిదంబరం మాత్రం క్లౌడ్ 9 మీద ఉన్నాడు.

“ఇక చూసుకో డియర్!... రోజుకో రకం వంటకంతో నా పాకప్రావీణ్యం చూపిస్తా!... వివాహ భోజనంబు...” అని పాడుకుంటూ కిచెన్‌లోకి వెళ్తుంటే ఆపింది.


“ఒక డౌటు!... కుకింగ్ ఎప్పుడు నేర్చుకున్నావు?”

“నాకు పింక్ స్లిప్ ఇచ్చాక!”

“ఇప్పుడు నీకు జాబ్ లేదా!”

“ఇంత క్రితమే తన్నేసాగా! ఇక నా బిజినెస్ లోకి వచ్చేస్తా... ఇవాళ లంచ్ కి ఏం చేయను? డిన్నర్‌కి ఏం కావాలి. ఇవాల్టికి చెప్తే చాలు డియర్!... సాయంత్రానికి మెనూ కార్డు రెడీ చేసేస్తాను. రేపటి నుంచి జస్ట్ టిక్ పెట్టేద్దువు గాని! ”

అతడు ఎంతో రుచిగా చేసిన బ్రేక్ ఫాస్ట్ తినేసి...మరెంతో శ్రద్ధగా చేసిచ్చిన లంచ్ బాక్స్ తీసుకుని–




“లలలలా...” హమ్ చేస్తూ ఆఫీస్‌కి వెళ్ళింది వినూత్న.

లంచ్‌కి ఫ్రెండ్స్ అంతా జాయిన్ అయ్యారు.

వినూత్న బాక్స్‌లో నుంచి వచ్చిన ఘుమ ఘుమలు చూసి ముక్కులు ఎగరేశారు.

తలో కాస్త తీసుకుని టేస్ట్ చేశారు.

“సూపర్! నువ్వు ఇంత రుచిగా వండుతావని ఊహించలేదు. బాబ్బాబు, రేపటి నుంచి కొంచెం కర్రీ ఎక్కువ తీసుకురావే...” గెడ్డం పట్టుకుంది ఒకామె.

“నాకూనూ! భలే బతికించావులే. రేపటి నుంచి రైస్ ఒక్కటీ తెచ్చుకుంటే సరిపోతుంది!” సంబరంగా అరిచింది మరొకామె.

“నాకు కూడా!” అన్నారు ఇంకొకరు.

“నన్ను వదలేయటం మహా పాపం!” అంది నాలుగో ఆమె.

ఇంత గొప్పగా వండి చచ్చిన మొగుణ్ణి తిట్టుకుంటూనే తలాడించింది.

వినూత్న పెళ్ళికి రాని మగ కొలీగ్స్ వచ్చి ఆమెను అభినందించారు.

“మీ హబ్బీ ఏం చేస్తారు?”

“హౌస్ హస్బెండ్!”

బుర్ర గోక్కున్నారు.

“హాబీ అడగట్లేదు... ఏం జాబ్ చేస్తారని?”

“అతడు హోమ్ మేనేజ్ చేస్తాడు. నేను మనీ మేనేజ్ చేస్తాను!”

వారి బుర్రల్లోని ట్యూబ్ లైట్లు వెలిగేసరికి రెండు నిమిషాలు పట్టింది.


“గ్రేట్! మాలాగా గానుగెద్దులా ఆఫీసు చుట్టూ గిరగిరా తిరగనక్కర్లేదు. టార్గెట్లు పరుగులు ఒత్తిళ్లు పింక్ స్లిప్పు భయాలు అసలే ఉండవు. లైఫ్‌లాంగ్ సెక్యూర్డ్ జాబ్ దొరికేసింది. గురుడు ద ఓన్లీ లక్కీయస్ట్ ఫెలో ఆన్ ఎర్త్. ఈ ఎంఐల విషవలయంలో నుంచి భలే తెలివిగా తప్పించుకున్నాడు... ఆ మగానుభావుడ్ని చూడాలని ఉంది!”

ముక్తకంఠంతో అడిగేసరికి– “త్వరలోనే కలుద్దాం!” అంది ఇంకేం చెప్పాలో తోచక.

విషయం క్షణాల్లో ఆడకొలీగ్స్‌కి తెలిసిపోయింది. అసూయగా చూశారు. ఆమె అదృష్టానికి పొగడాలనుకున్నారు గాని... నోరు రాలేదు... గాఢంగా నిట్టూర్చారు!

ఆ మర్నాటి నుంచి ఆమె ఆఫీసుకి రావడం ఆలస్యం... “ఇవాళ స్పెషల్ కర్రీ ఏమిటి?” అని ఎదురెళ్లి మరీ అడిగేస్తున్నారు.






తెలీదంటే, బాక్స్ తెరిచి కర్రీ రుచి చూసి ఊరిపోతూ ఫలానా... ఫలానా... కాంబినేషన్ అంటూ చెప్పుకుంటున్నారు. ఒక్కోసారి కూర ఖాళీ అయిపోతోంది కూడా!

"అరె ఈ కూర ఇలా కూడా వండొచ్చా!... ఏ హోటల్లోనూ చూడలేదే!..." అని కొందరు ఆశ్చర్యపడితే...

"నీ హబ్బీ నీ మీద ప్రయోగాలు చేస్తున్నాడే! రోడ్డు రోలర్‌వి అయిపోతావు జాగ్రత్త!" అని నవ్వారు కొందరు.

ఏమైతేనేం తలా కొంచెం పట్టుకుపోవడం, అందుకుగాను ఇంట్లో ఎక్కువ కూర చేయించడం అదనపు తలనొప్పి అయింది.

వినూత్న ఫ్రెండ్ గృహప్రవేశానికి వెళ్లారు వినూత్న, చిదంబరం.

ఆమెని జస్ట్ పలకరించి, అతడి చుట్టూ చేరిపోయారు ఆడజనం.

"ఫలానా కర్రీ ఎలా చేశారు... ఇంగ్రేడియంట్స్ ఏమిటి?" అంటూ అడిగి మరీ నోట్ చేసుకొంటోంటే... ఉడికి పోయింది వినూత్న.

ఇంటికి వెళ్తూనే అంది– "రేపటి నుంచి నలభీమ కర్రీలు వద్దు. రోజూ సుద్ధ పప్పు తగలెయ్! నువ్వు జాబ్‌లో చేరేవని చెప్పేస్తా. లేకపోతే రోజూ రకరకాల డిషెస్‌కు ఆర్డర్ పెట్టేలా ఉన్నారు!"

"ఓకే!... ఇక డిన్నర్‌లో వెరైటీలు వండుతాను... హ్యాపీయేగా!"

ముఖం ముడుచుకుని–"ఇట్స్ ఓకే!" అంది.

నెల తిరగకుండానే వినూత్నలో అసంతృప్తి సెలవేయ సాగింది. అతడికి సంపాదన లేదు గనుక అతడేవీ చీరలు కొనడం లేదు. సర్ప్రైజ్ గిఫ్టులు ఇవ్వడం లేదు. కడకు సినిమా ప్రోగ్రాములూ వేయడం లేదు... డ్రెస్సులు కొను, నగలు చేయించు అని అడగటానికి, కాదంటే అలగటానికి, కొండొకచో సతాయించడానికి బొత్తిగా అవకాశమే లేకపోయింది. ఏం కొనాలన్నా ఖర్చు ఎంత అని తనే లెక్కలేసుకోవాల్సి వస్తోంది. లేకపోతే టక టకా తన క్రెడిట్ కార్డ్ గీకేస్తాడు. ఇదెక్కడి గోలరా బాబూ... అనిపిస్తోంది!

ఆరోజు ఆఫీసు నుంచి వచ్చేసరికి చిదంబరం టీపాయ్ మీద కాళ్లు జాపి కామెడీ వెబ్ సిరీస్ చూస్తూ చిప్స్ పర పరా... నములుతున్నాడు.

వినూత్నకి వెర్రి కోపం వచ్చేసింది.

"సిగ్గులేదూ! తిని కూర్చోకపోతే ఏదైనా పార్ట్ టైం జాబ్ చేయొచ్చుగా!"

"ఓకే! రేపే ఆ పనిలో పడతాను!"

"నీ బయోడేటా ఇయ్యి మా ఫ్రెండ్స్ అందరికీ పంపి వాళ్ల కంపెనీలో వాళ్ళ రిఫరెన్స్‌తో ప్రయత్నిస్తాను!"

"సాఫ్ట్‌వేర్లు, హార్డ్‌వేర్లు మన ఒంటికి పడవు. నాకు ఇష్టమైన రంగాన్ని ఎన్నుకుంటాను... అప్పుడే నాకు తృప్తిగా హ్యాపీగా ఉంటుంది. ఒకరి కింద పని చేయకుండా స్వతంత్రంగా ఇష్టమైంది చేస్తూ... సంపాదించడం కంటే అదృష్టం ఏముంటుంది డియర్!"

"ఏదోటి అఘోరించు! ఇలా కాళ్లు ఊపుకుంటూ కూర్చుంటే కాదు! రోజంతా తింటూ కూర్చోముగా ఇరవైనాలుగు గంటలూ... వంటింట్లో కూరుకు పోవడానికి!"

"యు ఆర్ కరెక్ట్! ఆల్రెడీ అలాంటి ట్రాక్ లోనే ఉన్నానులే!"

"ట్రాక్కా క్రాక్కా!?"

"ఏదోటి అనుకో! హ్యాపీగా డబ్బు వచ్చి పడుతుంది. బెంగ పెట్టుకోకు, వర్క్ ఫ్రమ్ హోమే!"

మూడు నెలలు చక చకా గడిచిపోయాయి.

సిటీలోని బంధువుల పెళ్ళికి వెళ్ళారు.

అక్కడ ఎవరో చిదంబరాన్ని అడిగారు.

"మీరు ఏం చేస్తుంటారు?"

"యూట్యూబర్ని. నలభీమ ఛానల్ నాదే!"

మరుక్షణం పెళ్లి గోల వదిలేసి ఆడవాళ్లంతా బిలబిల మంటూ వచ్చేసి అతన్ని చుట్టేశారు.

అభినందనలతో ముంచెత్తారు.

యమాశ్చర్యంగా చూసింది వినూత్న.

రకరకాల వంటలు చేయడం, పచ్చళ్ళు పెట్టడం, ఇంట్లోని పరికరాలు ఎలా ఉపయోగించాలో వివరించడం, రకరకాల చిట్కాలు చెప్పడం, చిన్న చిన్నవి పాడయితే రిపేర్ చేసుకోవడం, కొత్తగా మార్కెట్లోకి ఇంటికి సంబంధించినవి వస్తే వాటిని పరిచయం చేయడం వగైరా తన ఛానల్లో చూపిస్తున్నాడని తెలిసి ముక్కు మీద వేలుంచుకుంది.

ఇంటిపని, వంటపని చేయడం అవమానం అనుకుంటున్న ఆమెకు చెంప మీద చెళ్ళున కొట్టి... ఆలోచిస్తే ప్రత్యామ్నాయ మార్గాలు, సంపాదనా అవకాశాలు... ఎన్నో ఉంటాయని చెప్పినట్టు అనుభూతించింది!

"నా వైఫ్ కోసం, నా ఫ్యామిలీ కోసం వండటానికి, కష్టపడటానికి మించిన ఆనందానుభూతి... ఆ హ్యాపీ ఫీలింగ్... ఎక్కడ దొరుకుతుంది. ఇష్టమైనప్పుడు ఇష్టమైనది ఇష్టంగా చేస్తాను... జాబు శాటిస్ఫాక్షన్, జేబు శాటిస్ఫాక్షన్ ఉన్నాయి... లైఫ్‌లో ఇంకేం కావాలి!" ఫోజు కొట్టాడు చిదంబరం.

అంతా చిదంబరాన్ని... సెలబ్రిటీలా చూస్తుంటే...నమ్మకుండా, నమ్మకుండా ఉండలేక బిగుసుకు పోయింది వినూత్న!




## ఓవర్ కాన్ఫిడెన్స్

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావు కాస్త గొంతు సవరించుకుని-

"మధు వాళ్ళావిడ వాషింగ్‌మిషన్లో ఉన్న బట్టలు తీసి, బకెట్లో వేసుకుని... మేడ మీద ఆరబెట్ట డానికిగాను వెళ్లడం చూసాడు.




అంతే! ఓ క్షణం అతని మొహం మతాబాలా వెలిగిపోయింది.

తెగ సంబరపడిపోయాడు.

కారణం... ఆమె ఇలా ఏ కూరలు కొనడానికో లేదా పక్కింటి పిన్ని గారింటికి వెళ్ళినపుడో... అతను గబ గబా బాల్కనీలోకి పరుగెత్తుకు వెళ్ళి, ఆ క్రొటన్స్ మొక్కల కుండీల వెనుక సీక్రెట్‌గా దాచిపెట్టుకున్న సిగరెట్ తీసి గుప్పు గుప్పున పొగతో, చప్పున కాల్చి, తర్వాత దానిని ఆర్పేసి బయటకి విసిరే స్తాడు. ఆ తర్వాత, ఆ సిగరెట్ వాసనని ఆమె కనిపెట్టకుండా ఉండటం కోసం... అక్కడ కొంచెం రూమ్ స్ప్రే కొట్టి, తను కూడా నోట్లో ఒక పెప్పర్మెంట్ బిళ్ళ వేసుకుని కసా పిసా నవిలేస్తాడు. ఆనక చేతులు సిగరెట్ వాసన రాకుండా సేనటైజ్ చేసుకుంటాడు.

ఇప్పుడు కూడా ఆమె ఇలా బట్టలు వేయ డానికి మేడ పైకి వెళ్ళి వెళ్ళగానే... వెంటనే పరిగెత్తు కుంటూ బాల్కనీలోకి పోయి, టప టపా రెండు సిగరెట్లు ఎడా, పెడా కాల్చేసాడు.

ఇందాక చెప్పిన జాగ్రత్తలన్నీ తూచ తప్ప కుండా పాటించి... ఏవీ తెలియనట్టు హాల్లోకి వచ్చి కాలు మీద కాలు వేసుకుని చాలా కూల్‌గా టీవీ చూస్తూ కూర్చున్నాడు.

ఇంతలో ఆమె మేడ మీద నుండి రానే వచ్చింది.

వస్తూ, వస్తూనే ఆమె కొంత అనుమానంగా అతని వైపు చూస్తూ, కొంచెం కళ్ళు ఎర్రజేసి కొంగు నడుముకు బిగించి-

'మీరు సిగరెట్ తాగారు కదా!' అడిగింది కోపంగా.

ఆ మాట వింటూనే ఏదో షాక్ కొట్టినట్టు బిర్రబిగుసుకుపోయి తెల్ల మొహంతో తత్తర బిత్తరగా చూస్తూ-

'అన్నిటిని ఎప్పటిలాగానే సరిగానే మేనేజ్ చేసాను. ఇన్నేళ్ళుగా కనిపెట్టలేదు, ఇప్పుడు ఈ విషయం ఎలా కనిపెట్టావ్?' అడిగాడు... చేతులు నులుముకుంటూ.

దానికి ఆమె పాత తెలుగు సినిమా విలన్‌లా వ్యంగ్యంగా ఓ నవ్వు నవ్వి-

"మీ ఓవర్ కాన్ఫిడెన్సే... మీ కొంప ముంచింది!" అని ఆమె అసలు విషయం చెప్ప డంతో ఖంగు తిన్నాడు.

ఇపుడు చెప్పు సుబ్బారావ్! అతను సిగరెట్ కాల్చిన విషయం... ఆమెకి ఎలా తెలిసి పోయిందో?" అడిగాడు తర్కారావ్.

"సింపుల్ సార్! అతని ఓవర్ కాన్ఫిడెన్స్ చూసి ఓ బాణం వేసి ఉంటుంది... దాంతో అతను దొరికిపోయాడు. అంతేనా సార్?..." చెప్పాడు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! అన్నీ కరెక్ట్‌గా చేసా ననే ఓవర్ కాన్ఫిడెన్సుతో... కాలు మీద కాలు వేసుకుని కూర్చోవడమే... అతని కొంప ముంచింది. అతను కాల్చిన సిగరెట్‌ని కాలితో తొక్కి ఆర్పిన నల్లని మచ్చ అతని అరికాలిపై కనబడ్డంతో అతను 'రెడ్‌లెగ్గెడ్'గా దొరికి పోయాడు... అదీ జరిగింది! నువ్ ఈసారి కూడా చెప్పలేక పోయావ్ కనుక, ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ అక్కడి నుండి వెళ్ళిపోయాడు సుబ్బారావు.



# కొసమెరుపు కామాక్షి






పోలాప్రగడ జనార్థనరావు (జెన్ని)
9849142361

**కామాక్షిగార్కి కొసమెరుపు కథలు రాయడం అంటే మహా ఇష్టం. కొన్ని కథలు రాసింది. కొన్నింటికి యాక్సిడెంటల్‌గా బహుమతి రావడంతో తను 'ఓ హెన్రీ' అంత గొప్ప రచయితననుకుంది. ఆ భ్రమతో జ్ఞానపీఠ అవార్డ్ వచ్చినట్టు, పీటుచ్చుకుని తిరుగుతున్నట్టు కలలు కంది.**

కలలు కన్నంత మాత్రాన అవార్డ్‌లు రావని మెలకువ వచ్చాక తెలుసుకుంది.

కథలు రాయడానికి కావల్సినంత ముడిసరుకు సృష్టించే తాగుబోతు భర్త బకెట్ తన్నేసాడు. వయసు మీద పడుతూంటే లేటెస్ట్ సమస్యలతో సతమతమవలేక చతికిలబడింది. కాలక్షేపానికి పాత సమస్యలతో కథలు రాస్తే, ముసలివాసన వేస్తున్నాయని పబ్లిషర్స్, ఆవిడ దగ్గరనుంచి వచ్చిన కవర్లని వాసన చూడ్డమే మానేసారు.

అటువంటి పరిస్థితుల్లో కామాక్షిగారు డిప్రెషన్‌కి లోనయి హాస్పిటల్ పాలయ్యారు. డాక్టరు సలహా మీద ఆవిడ పెద్దకొడుకు తప్పని సరయి తన కష్టార్జితం ఖర్చు పెట్టి తల్లి పాత కథల్ని, కొత్త కథల్ని సంపుటిగా ప్రింట్ చేయించి సన్మానాలు చేయడమే వృత్తిగా పెట్టుకున్న ఓ సాంస్కృతిక సంస్థ చేత 'కొసమెరుపు కామాక్షి' అన్న బిరుదు కట్ట బెట్టించి, సన్మానం కూడా చేయించాడు.



అయినా ఆవిడలో ఉన్న రచయిత్రి నిద్దర పోనియ్యలేదు.

ఏదో ఒకటి రాయి...రాయి...ఏదో ఒకటి చెయ్యి...చెయ్యి...అని రెచ్చగొట్టింది.

ఎన్నో కథల్లో పాత్రలద్వారా సమస్యల్ని సృష్టించి, పరిష్కారం కొసమెరుపుతో ముగిం చావు... మరి అదే స్కీమ్ నిజజీవితంలో ఎందుకు ఆచరణలో పెట్టవు అని అంతరాత్మ రీసౌండ్ వచ్చేలా ఘోషించింది.

ఆనాటి స్ఫూర్తితో ప్రథమ ప్రయోగం ఇంటి పనిమనిషితో మొదలెట్టింది.

కామాక్షిగారి కోడలు, పనిమనిషి పనిలోకి రాని రోజుల జీతం కట్ చేసింది. ఆ దెబ్బతో పనిమనిషి పనిలోకి రావడం ఎగ్గొట్టింది. ఇంటి పని చెయ్యలేక నడుంనెప్పితో కోడలు మంచమెక్కింది. కామాక్షి గారి కొడుకు పని మనిషిని బతిమాలి, భార్యకి తెలియకుండా

జీతం పెంచి మళ్లీ పనిలోకి వచ్చేలా చేసాడు.

పనిమనిషికి సలహా ఇచ్చి, కోడలికి సమస్య సృష్టించి, కొడుకు ద్వారా పరిష్కారం చేయించి, కొసమెరుపు కథ రాసినంత తృప్తి పడి కామాక్షిగారు డిప్రెషన్‌ని డీ డిగ్రీ తగ్గించుకుంది.

ఆ సక్సెస్‌తో కామాక్షిగారు కొసమెరుపు ప్రయోగం రుచి మరిగి... కంచికెళ్ళకుండా 'యూ' టర్న్ తీసుకుంది.

కామాక్షిగారి మనవరాలు 'ప్రేమలో పడ్డానని, అమ్మా నాన్నలు ఒప్పుకోవటం లేదని... ఏం చెయ్యమంటావు నాన్నమ్మా?' అని అడిగింది.

సమస్య దొరికినందుకు కామాక్షి సంబర పడింది.

ప్రేమాస్త్రం ప్రయోగించమని ఆత్మహత్య చేసుకుంటానని ఉత్తరం రాసి ఉత్తుత్తినే బెదిరించమని... మనవరాలికి ఉచిత సలహా ఇచ్చింది.


ఆ తర్వాత పరిష్కారాస్త్రం రడీ చేసుకుంది.

మనవరాలు ఉత్తరం అయితే రాసింది కాని, అది నాన్నమ్మ సలహా కాకుండా మరో ఏడు అడుగులు ముందు కేసి ప్రేమించిన వాడితో లేచిపోయింది.

కామాక్షి గారి కొసమెరుపు స్కీమ్ కొంప ముంచి, డిప్రెషన్ పెంచి ఆవిడ్ని మళ్లీ హాస్పిటల్ పాలుచేసింది.

✦✦✦

కామాక్షిగారు కాస్త కోలుకున్నాక, తల్లి జబ్బు గురించి వివరంగా తమ్ముడికి ఫోనులో చెప్పి, తల్లిని తమ్ముడింటికి హైదరాబాద్ పంపాడు.




డబుల్ ధమాకా




చిన్న కొడుకింట్లో సమస్యే కామాక్షికి ఎదురు సన్నాహం చేసింది.

కోడల్ని, గర్భనిరోధ మాత్రలు కొడుకు వాడొద్దంటాడు.

'మీకు పిల్లల్ని కనే వయసు దాటిపోతోందన్న భయం. మీ ఏజ్ విషయంలో అబద్ధాలాడి... నన్ను పెళ్ళి చేసుకున్నారు. మీకు విడాకులిస్తా'నని కోడలు గోల, గొడవ.

తన కొసమెరుపు తెలివితేటలు ఉపయోగించి... కామాక్షి గారు కొడుకు పుట్టిన తేది మార్చి తీసిన జెరాక్స్ కాపీ కోడలికిచ్చింది.

దాంతో భర్త వయసు లెక్క వేసుకుని తృప్తి పడ్డ కోడలు– 'అత్తయ్య గారూ! నేను గర్భనిరోధ మాత్రలు వాడుతున్నా ఎలా కన్‌సీవ్ అయ్యా?' అని అమాయకంగా అడిగింది.

కోడలు వాడుతున్న మాత్రల సీసాలో అచ్చు అలాగే ఉండే విటమిన్ టాబ్లెట్స్ పెట్టిన సంగతి తనకి తప్ప మరెవరికీ తెలియదని తనలో తాను నవ్వుకుంది కామాక్షిగారు.

తల్లి ఆరోగ్యం కోసం ఆ దంపతులు నాటకం ఆడారని వాళ్ళకి తప్ప మరెవ్వరికీ తెలియదు.






# ముళ్ళపూడి రమణీయ కథలు

AKSHAGNA PUBLICATIONS సౌజన్యంతో

## రాధమ్మ బాకీ

**(గత సంచిక తరువాయి)**

**సిం**గినాదం టైము చూసుకున్నాడు, "ఒరేయ్! ఆప్తమిత్రుడూ! నువ్వు ఈ ఆదివారం పొద్దున్నే నన్ను సింగినాదం అన్నందుకూ, నేను నిజం చెప్తానని ఆరోపించినందుకూ... కాసుకో నిజంగా నిజం చెప్పేస్తాను. ఏది శాశ్వతం!...అమ్మాయీ! రాధా!!!" అంటూ రొప్పసాగాడు.

"ఉండండి! కొంచెం ఆగండి." అంటూనే రాధమ్మ లేచి ఫ్లాస్కులోంచి కొంచెం కాఫీ తెచ్చి యిచ్చింది. జీ.వి. మూర్తి సిగ్గుపడ్డాడు. హూ అన్నాడు. కాఫీయా అన్నాడు. కాఫీవంక చూసి.

హుఁ కాఫీ అన్నాడు చిరునవ్వుతో రాధని చూసి. కాఫీరా గోపాలం అన్నాడు గోపాలాన్ని చూసి, కాఫీ ఎందుకండీ అన్నాడు. ఓ గుటక తాగి, కాఫీ అని నిర్ధారణగా చెప్పి నవ్వాడు.



తరువాత గడగడ తాగేశాడు. గుడ్లు మిటకరించి చూశాడు. తక్షణం గోపాలం సిగరెట్టు అందిచ్చాడు.

"జాగ్రత్త రోయ్! నిజం చెప్పాలి. నిజం!... ఏది నిజం తెలుసుగా నిజం!" అన్నాడు.

"ఓ తెలియకేం బోల్డు తెలుసు... యిది అసలు నిజంలేరా అప్పలసామీ! రాధమ్మా వీడికి అనగా నీ భర్తృదేవుడికి– అనగా ఎల్కే గోపాలంగాడికి నువ్వు యెనభై రూపాయలు బాకీ వున్నావు. ఇది నిజం. నిన్ను వీడుగాంచిన శుభ ముహూర్తంనించి, నిన్ను పెళ్ళాడిన శుభ దినానికి... పదిహేను రోజులముందరి రోజు సాయంత్రం ఎనిమిది ఘంటల వరకూ వివిధ పద్దుల క్రింద వీడు నీ నిమిత్తం ఎనభై రూపాయలు ఖర్చుచేశాడు. అందులో నాదగ్గర అప్పుగా తీసుకోబడి ఇంకా ఇవ్వబడకుండా ఉన్న మొత్తం ఇరవై రూ?యలు అనే వాక్యాన్ని బ్రాకెట్లలో వేసుకోవాలనుకో నిజానికి నిజం ఇది!" అని ఆగి టైము చూసుకున్నాడు.

గోపాలం మూర్తి భుజం తట్టాడు.

"ఒరేయ్ సింగినాధం ప్రేమనాధం రామనాధం నువ్వురా నిజమైన స్నేహితుడివి!" అన్నాడు.

"ఇవ్వాళ పూళ్ళో కొత్త సినిమా యేవిటండి?" అంది రాధమ్మ అదోలా చూస్తూ.

మూర్తి గడపమీద కూర్చున్నాడు.

"రాధమ్మా!... ఇది నిజమమ్మా నన్ను నమ్ము సుమా!" అన్నాడు నవ్వుతూ.

గోపాలానికి హుషారు హెచ్చింది.

"జానే రాణీ అలివేణీ" అన్నాడు ఊతగా.

"బావుందండీ మేజువాణీ! మీరిద్దరూ ఇక్కణ్ణించి దయచెయ్యండి. నేను వంట చేసుకోవాలి!" అంది రాధ గబగబా అరటికాయ తరుగుతూ.

గోపాలం నయోపాయాని కొచ్చాడు.

"సరేలే రాధా లెక్కచెబుతాను విను. నీకు నేను పంపిన గ్రీటింగ్సు కార్డులు పాతికేనా ఉంటాయికద!... పాతికా పాతిక రూపాయలనుకో. పోతే, ఉత్తరాలు... స్పెషల్ కవర్లో రాశాను. అవో పది పన్నెండు రూపాయలవుతాయిగదా! ఇంకేం ఇప్పటికే బోలెడయింది."

"మిమ్మల్ని నేనేం పంపమని అడిగానా?" అంది రాధ.

"పెద్ద! ఇంకో ఇంకో ళ్ళైతే అడిగినట్టు, నువ్వు అడిగేదేమిటి... నీ ధోరణే తెలిసిపోయింది. ఎప్పుడు ఎక్కడ కనపడ్డా నన్ను చూసి నవ్వి వెళ్ళే దానివి... దాన్ని పట్టి మొగకుంక ఏమనుకోవాలి?!"

"నవ్వకపోతే యేడవనా? లేకపోతే వెక్కిరించనా? రోజూ స్కూలు దారిలో కనపడుతూనే వుంటిరి. అలా ఉంచండి... మిగతా యేభై రూపాయలకి యేం లెక్కచెబుతారు!"

"నేచెప్తా...నేచెప్తా!" అన్నాడు మూర్తి...

"నువ్వు రోజూ కనపడేదానివికదూ!... అప్పుడూ...."

రాధ అందుకుంది– "ఇది మరీ బాగుందండోయ్ నేను కనపడటమేమిటి. నేను నా దారిని స్కూలు కెళ్లేదాన్ని. ఈయనేమో రోజూ కిళ్ళీ కొటుదగ్గర హాజరుగా ఉండేవారు. ఎలక్ట్రిక్ స్తంభాలూ, పోస్టుడబ్బా, గంటస్తంభం, నల్లపిల్లవాడూ వరసగా కనపడేవారు... రోజూ పందెం

ఈ కథ **'అక్షజ్ఞ పబ్లికేషన్స్'** వారి **'రాధాగోపాలం'** పుస్తకంలో ప్రచురించబడినది.
ఈ పుస్తకంలో 'ముళ్ళపూడి వారి 5 రమణీయ కథలు ఉన్నాయి.
వెల: 125 రూపాయలు.
ఈ పుస్తకం కావలసినవారు ఈ నెంబరుకు సంప్రదించండి–
**8341450673**




నాకు మా ఫ్రెండ్సుతో ఇవాళా ఈ నల్లబ్బాయి వస్తాడని నేనూ, రాడని వాళ్ళూ... నేనే నెగ్గేదాన్ని!"

"నాన్సెన్స్! నువ్వు చాలా పొరపాటు పడుతున్నావు రాధా... నేనేం నీ కోసం రాలేదు రోజూ. ఏదో తోచక తొమ్మిదిన్నరకి అలా షికారుగా వచ్చేవాణ్ణి కదరా సాయిబూ!" అన్నాడు గోపాలం.

"అవునవును, వెనకెవ్వడో విలాసార్థం కట్టెలు కొట్టుకుంది కెళ్ళేవాడటలే. అలాగే నువ్వూ విలాసార్థం ఎండలో షికారుకి వెళ్లేవాడివి!..." అన్నాడు మూర్తి, గోపాలం వంక చూడకుండా.

రాధ పకపక నవ్వింది. "అంతేనండి. మీకూ తోచకే, ఈయన వెంట షికారుకి సాయం వచ్చేవారు కాబోలు!"

"అంతేలేగాని... చెప్పేది వినవమ్మా. తొమ్మిదింబావుకి స్నానంచేసి పగటి వేషం ప్రారంభించేవాడు, తొమ్మిదీ నలభైకి ఆఖరి పౌడరు కోటింగూ, ఆఖరిసారి క్రాపు మాలీసూ పూర్తి చేసి బీటుకి తయారయ్యేవాడు."

"పగటివేషమేలెండి. మా స్నేహితురాళ్ళనే వారు. 'ఆ నల్ల పిల్లవాడి మొహం తెల్ల పౌడరు మయం కదే రాధా!' అని. నాకు నవ్వొచ్చేది."


"అదుగో ఆ నవ్వే కొంపముంచింది. అది చూసే వీడు తలక్రిందులై పోయేవాడు. నాకు రెండు సిగరెట్లు కొనిచ్చేవాడు."

జీ.వీ.మూర్తి ఆగి గోపాలంవంక చూశాడు.

అతగాడి ముఖం పేపరు వెనుక ఎర్రగా వెలిగిపోతోంది. కళ్లూ ఎర్రబడ్డాయి. మూర్తికి వుషారు హెచ్చింది.

✦✦✦

"ఇంక చూడమ్మా! నువ్వు వెళ్ళిపోయాక మా ఇంటివసారాలో కూర్చుని... బరువుగా పొగ



నిట్టూరుస్తూ– ఆ అమ్మాయి కళ్ళలో ఏదో ఏదో ఏదో వింత వెలుగుందిరా!... నా హృదయం అర్థం కాని ఆవేదనతో నిండిపోతోందిరా... అంటూ బోలెడు చదివేవాడు. నేను పేపరు చదువుకుంటూ వుండే వాణ్ణనుకో..."

గోపాలం తొంగిచూసి... తూచి తూచి కోపంగా అడిగాడు– "అయితే నువ్వు అప్పుడు సానుభూతితో వినలేదా?"


మూర్తి ఓదార్పుగా నవ్వాడు– "పూర్తిగా అంత ఇది కాదు లేరా!...అన్నట్టు రాధా! ప్రతిరోజూ నువ్వు వస్తావూ రావూ అనో, వస్తే వీణ్ణి చూస్తావూ చూడవూ అనో, చూస్తే నవ్వుతావూ నవ్వవూ... అనే సందేహం పెట్టుకొని అంతసేపూ నాకు సిగరెట్టూ పక్క పొట్లాలూ కొనిచ్చేవాడు. ఆ కిళ్ళీకొట్టు నాయరు ఆ రోజుల్లో ఓ సెకండుహేండు కారుకూడా కొన్నాడు. ఇంక నువ్వు సాయంత్రం కనబడితే, మురాకి కాఫీ, కాష్టాలూ కొనిచ్చేవాడు.

గోపాలం ఛర్రుమన్నాడు.

"ఏడిశావులేవోయ్ కవిత్వాలు చదవకు!... ఏదో ఫ్రెండ్సు కదా అని ఖర్చు పెట్టాగాని, ఈవిడకోసం కాదు!" అన్నాడు.

మూర్తికి పుత్సాహం మరింత పుంజుకుంది.

"అంతే కాదు. నువ్వు తెల్లచీరా నల్లరవికా కట్టుకొస్తే మాకు సినిమా. నువ్వు గ్రీటింగ్సు కార్డు అందుకొన్నట్లుగా నవ్వితే సినిమా ప్లస్ కాఫీహౌస్, శ్రావణ మాసంలో నువ్వు నాగరం పెట్టుకొని కనపడిన మర్నాడు వాళ్ళ తమ్ముడికీ



నౌకరికీ చొక్కాలు కుట్టించాడు."

రాధమ్మ విరగబడి నవ్వింది.


"ఆఖరి కథ చెబుతా విను రాధమ్మా! ఊర్మిళ పెళ్ళి జ్ఞాపకం ఉందా?... అప్పుడు మేమిద్దరం వచ్చాం నువ్వు అక్కడికి వస్తావు గదా అని. తీరా నువ్వు వచ్చాక యేంచేశాడో తెలుసా?... నా మొహం జిడ్డు పారిందిరా మూర్తీ నువిక్కడే వుండూ ఆపటాని వద్దు మొర్రో అని నేను గోలచేసినా వినకుండా బస్సెక్కి మూడుమైళ్ళు వెళ్ళి మొహం రుద్దుకుని పౌడరు కొట్టుకుని వచ్చాడు... సరే తీరా వీడు ఇలా వచ్చాడు. రెండు నిముషాలలో నువ్వూ వెళ్ళిపోయావు. భలే కోపం వచ్చిందిలే వీడికి! అదీ సంగతి. అంచేత వీడికి నువ్వు వందరూపాయలు బాకీ అన్నా ఆశ్చర్యం లేదు!"

గోపాలానికి కోపం యేడుపూ ముంచెత్తు కొచ్చాయి.

"సరేలేరా మూర్తీ నేనే చవటనిలే. నువ్వు అడగొచ్చిన రూపాయి అక్కడ చొక్కా జేబులో ఉంది. తీసుకుపారిపో పదింటికి యిక్కడికి భోజనానికేడు! ఏయ్ రాధా!... అరిటికాయి కూరలో ఉల్లిపాయ వెయ్యడం మానెయ్యి. వీడి క్కూడా అన్నంవండు. నా బాకీ తీర్చుకు!.. ఆ!" అన్నాడు గబగబా.

జీ.వీ.మూర్తి యీలపాట పాడుతూ వెళ్ళి పోయాడు.

గోపాలానికి కోపం యింకా ఎక్కువైంది... అటుతిరిగి కూర్చుని పేపరు చదవసాగాడు.




రాధలో వాత్సల్యం పెల్లుబికింది.

చిరునవ్వుతో, కత్తిపీట పక్కకితోసి, అతని దగ్గర చేరింది. "ఏవండీ, ఇలా చూడండి. మిమ్మల్నే..." అంది అతని మెడని మునివేళ్ళతో తాకుతూ. గోపాలం కోపంగా చదవసాగాడు.


"టింకు అబ్దుల్ రహమాన్ ఇలా అన్నారు... అబ్బ కళ్ళు ముయ్యకు రాధా! నాజోలికి రాకు."

"ఆ టింకుఅబ్దుల్ రహమాన్ గారి భార్య పేరు కూడా రాధేనా ఏమిటి? ఆమే ఆయన జోలికి రావడం ఆయనకి ఇష్టం లేదా ఏమిటి!" అంది రాధ.

"అబ్బ వదులు!" అన్నాడు గోపాలం.

"కోపం లేదంటే కాని..." అంది నవ్వుతూ.

"ఊ... కోపం లేదులే!"




"అయితే ఆ పేపరు అలా పారేసి ఇటు తిరగండి మరి."

"ఏం?!" అన్నాడు గోపాలం యిటు తిరుగుతూ, రాధ మళ్ళీ కత్తిపీట దగ్గరకు చేరింది.

"నేను మీ కెంత బాకీ అన్నారు!..." అంది ఉల్లిపాయలు వలవడం సాగిస్తూ.

"ఉల్లిపాయలు వద్దని చెప్పలే!" అన్నాడు గోపాలం.

"అబ్బే మీక్కాదులెండి...కాకికి!... సరే చెప్పండి. బాకీ ఎంతన్నారు?"

"ఎంతో కొంతలే... ఎనభై! ఏం?"

"కోప్పడకండీ మరీ... కొంచం ఆగండి!" అంటూనే అరిటికాయ ముచ్చికతో గచ్చుమీద లెక్కలు వేసింది రాధ.

గోపాలం మూడుసార్లు స్వల్ప విరామాలతో నిట్టూర్చాడు.

రాధ లెక్క పూర్తిచేసి తల తృప్తిగా తాటించింది– "ఊఁ సరే నాగోల వినండి కాస్త... లెక్కప్రకారం, మీరు నాకు బాకీ ఉన్న మొత్తంలో నుంచి నేను మీకు బాకీ వున్న మొత్తం తీసేస్తే మీరే నాకు డెబ్భైరూపాయలు బాకీ... ఇలా పడెయ్యండి! సాయంత్రం చీరలు కొనుక్కుంటాను."

గోపాలం అనుమానంతో చూశాడు.

"నేను నీకు ఎదురివ్వాలనా?!" అన్నాడు.

"ఔను, మీరు నాకు ఎదురివ్వాలి."

"నీకు నేను బాకీ వుంటానా!..." అంటూ చప్పగా జాలిగా నవ్వాడు గోపాలం.

"మహారాజులా! పాపం మీ కొక్కరికే హృదయాలూ అవీ వుంటాయి... మీరే మనుషులు. మేమంతా రాక్షసులం అనుకున్నారా!"

"అబ్బే దేవతలనుకునేవాడిని!"

"మీకు పచ్చ జార్జెటు చీర యిష్టమని మీరు ఉత్తరం రాసినప్పుడు వన్ వే ట్రాఫిక్కే అనుకోండి... నేను, మా అత్తయ్యనడిగి ముప్పయి రూపాయలు అప్పు చేసి మూడో నాటికి అది కట్టుకుని కనపడ లేదూ!... మీకు సంతోషమని తెలిసి ఆదివారం తలంటు మానుకుని సోమ వారంనాడు బడికి టైమై పోతున్నా తలంటు పోసుకుని వచ్చేదాన్ని కాదూ! మీ కిష్టమని కాటికి పెట్టుకునే దాన్ని! కాళ్ళకి పట్టాలు చేయించుకున్నా! అన్నట్టు నాగరంకొన్నా! ఆఁ! ఇవన్నిటికీ అయినడబ్బు యిచ్చుకోండి."

గోపాలానికి లోపల సంతోషం వేసింది. చివరిసారి పెంకితనం చేశాడు.

"ఇవన్నిటికీ అనకూడదు. వీటన్నిటికీ అనాలి!..." అన్నాడు నిర్వికార స్వరంతో.

"బావుంది!... మధ్యలో వ్యాకరణం మీద యింకో పోట్లాటా?"

"మీద అనకూడదు...గురించి అనాలి!"

రాధ చెప్పుకుపోయింది– "ఆదివారం సాయంత్రాలలో మీరు బీచికి వస్తే మా ఫ్రెండ్సుకి పకోడీలు కొనేదాన్ని మీరు గ్రీటింగ్సు కార్డులు పంపితే మా చెల్లాయికి, సీతికి చాక్లెట్లు కొనిచ్చేదాన్ని! ఇలాగ నాకూ... బోలెడు అయింది. ఆ అన్నట్టు, అసలు కథ! పెద్ద మీరేవిటమ్మా డబాయించారు! నేను తప్పు చేసినట్టూ, ఆవాళ ఊర్మిళ పెళ్ళికి మీరొస్తారు గదా అని మా ఫ్రెండ్సుని, మాట్నీ సినిమా మానిపించి, ఆరుగంటలాటకి వాయిదా వేయించి, పెళ్ళిపార్టీకి నాతో తీసుకొచ్చాను. వాళ్ళందరికీ బస్సుఛార్జీలు, కాఫీలు ఇప్పించు కోవల్సి వచ్చింది! తీరా వచ్చాక మీరు ఇట్టే కనబడి అట్టే మాయమైపోయారు. గంట సేపు చూసి, మా ఫ్రెండ్సుపోరు పడలేక సినిమాకి బయల్దేరుతూంటే మీరు అప్పుడు పౌడరు కొట్టుకొని వచ్చారు. నేను వెళ్ళిపోతే నాదా తప్పు? గంటసేపు మీరు నన్ను ఏడిపిస్తే అవన్నీ కృష్ణలీలలు కాబోలు. మీకే హృదయంవుంది. మేం రాక్షసులం!"

గోపాలం నిర్విణ్ణుడైపోయాడు.



బాపు–రమణ–బాలు కళాపీఠం వారి
బాపుస్మారక పురస్కారం– అందుకుంటున్న
**ప్రముఖ చిత్రకారులు, కార్టూనిస్టు శ్రీ బొమ్మన్‌గారు.**
**(16–12–2023, గుంటూరు)**




ఒకనిమిషంపాటు అలాగే తల వంచుకు కూర్చున్నాడు.

'ఇంత ప్రగాఢ ప్రేమ ఉందా రాధా నీకూ?' అని తెలుగు వాక్యాలలో అనుకున్నాడు.

"రాధా!...." అన్నాడు బరువుగా బాధగా అందంగా ఆనందంగా ఇంకా రకరకాలుగా.

రాధ ఉల్లిపాయలు వదిలేసి తేరిచూసింది గోపాలం వంక–

"ఇదికూడా హృదయం చీల్చుకువచ్చిన మాటే కదూ! ఇందాక మీరు కథలో చెప్పినట్టు!..." అంది సూటిగా.

"హృదయాంతరాంతరాంతరాంతరాంతరాలలోంచి వెడలిన మాట రాధా!"

"అయితే ఉల్లిపాయలు తరగొచ్చుగా?"

"వద్దు!"

అంతలో జీ.వీ.మూర్తి గావుకేక వినిపిం చింది సావిట్లోంచి–

"బ్రదార్! ఈ రూపాయి సత్తుదిట... చెల్లదుటా!"

"జేబులో ఇంకో రూపాయుంది తీసుకో లేకపోతే జేబే తీసుకో... పో!" అన్నాడు గోపాలం కంగారుగా!

# ఓ చేప కథ






కోనే నాగ వెంకట ఆంజనేయులు
9290660220


**ఆదివారం, బుధవారం– ఈ రెండు రోజుల్లో 'మా యింటి వంట' లో మాంసాహారం తప్పని సరి. ఆ రోజుల్లో 'అది' లేకపోతే మా యింట్లో కంచాలు ఎగిరే పళ్లేలు అవుతాయి. నేను ఎగిరే పెళ్ళాన్ని కాకపోవడంతో ఏనాడూ ఆ రూల్‌ని అతిక్రమించలేదు.**

ఆ రోజు బుధవారం కావడంతో పిల్లలు స్కూళ్లకు, శ్రీవారు ఆఫీస్‌కి వెళ్లిపోయిన తరువాత సంచీ పట్టుకుని మార్కెట్‌కి వెళ్లి తాజా చెరువు చేప ఒకటి పట్టుకు వచ్చాను.

దాన్ని ముక్కలుగా కోసి పులుసు పెట్టే ఉద్దేశంతో చేపను శుభ్రం చేస్తుండగా... కాలింగ్ బెల్ మోగడంతో లేచి వెళ్లి తలుపు తెరిచేను.

ఎదురుగా–చాలా రోజుల తరువాత నా స్నేహితురాలు విజయ నిలబడి ఉంది.

"అదేమిటే!... ఫోన్ కూడా చెయ్యకుండా వచ్చేశావు?" అని కసిరితే...

"ఫోన్ చేస్తే నువ్వు నాకు దొరక్కుండా పారి పోతావేమోనని!" జోకి...

"పిల్లలకి సెలవులు కూడా లేవు కదా యింకె క్కడికి పోతావులే అనీ... అదీ కాక నిన్ను ఆశ్చ ర్యాంబుదిలో ముంచ వచ్చునన్నది కూడా మరో కారణంలే!" అంటూ యింట్లోకి చొరబడింది చోరాగ్రణిలా.

తలుపు గడియవేసి వంటగదిని ఆనుకుని ఉన్న బాల్కనీలోకి దారి తీశాను.

నా వెనకే అదీను. నేను బకెట్ పై బోర్లించిన కంచం తీసేసి లోపలున్న చేపను బయటకు లాగేను.

"ఓ చేపా!... పులుసేనా?...అయితే ఓ పట్టు పట్టనిదే వదలనులే!" అంది విజయ.





"దానిదేముంది ఓ పట్టేం... రెండు పట్లు పడుదువు గానిలే గానీ యిప్పుడు మాత్రం నేను దీనితో కుస్తీ పట్లు పట్టలేక పోతున్నానే. పట్టుకుంటే జారిపోతోంది... ఒళ్ళంతా నూనె రాసుకున్నట్టు!" అన్నాను నా చేతిలోంచి జారి పోతున్న చేపను పట్టు వదలని ఆడ విక్ర మార్కురాలిలా... బిగించి పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తూ.

విజయ ఫక్కున నవ్వింది నా విఫల ప్రయ త్నాన్ని చూసి!

"ఎందుకే అంతలా నవ్వుతున్నావు?..." అడిగేను నేను ఉక్రోషితనై.

"నీకు తెలుసుగా! మా వారి ఉద్యోగరీత్యా గత పది, పన్నెండేళ్ళుగా మేము ఆంధ్రా దాటి అనేక ఊళ్లల్లో ఉండివచ్చామని...అప్పుడు ఓ ఊర్లో నాకు ఎదురైన నవ్వొచ్చే భయంకరమైన సంఘటన గుర్తు వచ్చిందే..." అంటూ మళ్ళీ నవ్వింది విజయ.

"ఏమిటో ఆ భయంకర సంఘటన! మాకు కూడా చెబితే... మేము కూడా జడుపు నవ్వు నవ్వుకుంటాం కదా!" అన్నాను చేపను నాప రాయికేసి రుద్దుతూ.

విజయ మొదలు పెట్టింది తన కథనం –

మా పెళ్లయిన కొత్తలో మేము ఉన్న ఊళ్ళో మా పక్కింట్లో బ్రాహ్మలు ఉండేవాళ్ళు. మన భాష వాళ్లకు తెలియదు. వాళ్ళ భాష మాకు రాదు... అందుకే పక్కపక్క యిళ్ళే అయినా వాళ్ళతో నాకు పరిచయం గానీ, మాటలు గానీ లేవు.

వాళ్ళు బ్రాహ్మలు కావడంతో మడీ ఆచా రాలూ, శుచీ శుభ్రతలూ ఎక్కువ ఉంటాయి కదా!...అదీగాక మేము మాంసాహారం తింటాము. అందుకే ఆ కూరలు వండినప్పుడు ఆ వాసనలు వాళ్ళ యింటి వైపు వెళ్లకుండా... వంటగదిని యినప్పెట్టెను చేసేసేదాన్ని తలుపు లన్నీ మూసేసి.

ఓ సారి ఆయన మార్కెట్ నుంచి చేప పట్టు కొస్తే పెరట్లో దాన్ని శుభ్రం చేస్తున్నాను. అది కూడా యిలాంటి బ్రతికి ఉన్న చేపే! ఓ పట్టాన చేతిలో యిమడకుండా ఎగిరెగిరి పడుతోంది.

అలా ఆ చేప నా చేతిలోంచి జారిపోతూ... ఎగిరెగిరి పడుతూ... మా పెరటి గోడ అంత

ఎత్తు ఎగిరి గోడ అవతల ఆ బ్రాహ్మల యింట్లో పడింది.

నా గుండె జారి పోయింది.

ఇంకేముంది నా పని గోవిందా అనుకున్నాను. వాళ్ళు బ్రాహ్మలు. మడీ ఆచారాలు పాటించే వాళ్ళు. వెళ్ళి వెళ్ళి అలాంటి వాళ్ళ యింట్లో పడిందా చేప!

మరయితే వాళ్ళ యింట్లోకి వెళ్ళి నా చేపను నేను తెచ్చుకోవడం ఎలా!... గోడ దూకాలా! నాకు రాదే!... మరెలా అని పరి పరి విధాల ఆలోచిస్తుండగా ఆ చేప ఎగురుతూ, పాకుతూ నా కళ్ళ ముందే-తెరిచి ఉన్న వాళ్ళ వంట గదిలోకి చొరబడి పోయింది.

ఇంక చూసుకో... నా పై ప్రాణాలు పైకెగిరి పోయాయి ఆ చేపలాగే. ఆ యింట్లో నుంచి గావు కేకలు ఏ క్షణంలో మొదలవుతాయోనని భయం భయంగా ఎదురు చూడసాగేను.

ఆ ఇంటావిడ వంట గదిలోనే ఉన్నట్టు పాత్రల శబ్దాలను బట్టి నాకు తెలిసి పోతూనే ఉంది.

ఏం జరుగుతుందోనని వణికి పోతున్నాను.

ఆ రోజు వంట కూడా మానేసి... కలో గంజో తాగి బతుకుదాం లెమ్మని... బితుకు బితుకు మంటూ కూర్చున్నాను! ఏ క్షణంలో ఏం ముప్పు ముంచుకొస్తుందో అని బెంగ పడుతూ.

అలా రెండు గంటలు గడిచేయి.

అంతలో -

పెరటి గోడ దగ్గర నుండి ఎవరో పిలుస్తున్నట్లనిపించింది. చాటుగా చూశాను.

ఇంకెవరూ-మా పక్కింటి ఆవిడే!


ప్రళయానికి సిద్ధపడిన దానిలా తలవంచుకుని పెరట్లోకి నడిచేను నేను నెమ్మదిగా.

గోడ అవతల ఉన్నది 'పిన్నిగారూ' అని పిలవాలి అనిపించేంత వయసున్న ఆ యింటావిడ.

భయపడుతూనే గోడ దగ్గరకు నడిచేను.

ఆవిడ ముఖంలో ప్రశాంతమైన చిరునవ్వు.

ఇదేమిటి! ఆవిడ వంటగదిలో ప్రవేశించిన నా బంగారు చేపని చూడలేదా? లేక ఆ చేప ఆవిడ కళ్ళ బడకుండా పాక్కుంటూ బెడ్ రూమ్ లోకి వెళ్ళిపోయి మంచం కింద విశ్రాంతి తీసుకుంటోందా?!



నేను అవిడవైపు  అయోమయంగా చూస్తుంటే ఆవిడ నవ్వుతూ తన కుడి చెయ్యి పైకెత్తింది.

ఆ ఊళ్ళో దెబ్బలు నవ్వుతూ కొడతారేమోనని ఊహిస్తూ... నా చెంప మీద పడబోయే ఆవిడ చేతి దెబ్బ కోసం ఎదురు చూస్తూ గట్టిగా కళ్ళు మూసుకున్నాను.

ఎంతకీ దెబ్బ పడకపోయే సరికి ఓ కన్ను తెరిచి చూశాను.

ఆవిడ ముఖంలో అదే చిరునవ్వు.

పైకి లేపిన ఆవిడ కుడి చేతిలో... మూత పెట్టి ఉన్న ఓ స్టీలు డబ్బా!

నేను యింకా అయోమయంలోంచి తేరుకోలేదు.

వెర్రి దానిలా చూస్తున్న నా చేతిలో ఆ డబ్బా పెట్టి... మౌనంగా నవ్వుతూ... వాళ్ల వంట గదిలోకి వెళ్లి పోయిం దావిడ.

నేను యింట్లోకి వచ్చి ఆ డబ్బా మూత తెరిచి చూస్తే అందులో ఏముందో తెలుసా?...

ఎర్రగా ఘుమ ఘుమ లాడుతున్న చేపల పులుసు... అందులో ఈదులాడుతున్న నాలుగు చేప ముక్కలు.

"అదేమిటి వాళ్ళు బ్రాహ్మలు అన్నావుగా?" అయోమ యంగా అడిగేను... విజయ చెబుతున్న కథనంలోకి చొర బడిపోయిన నేను.

అప్పుడు విజయ–

"ఇదే ప్రశ్నని సాయంత్రం ఆఫీస్ నుంచి తిరిగి వచ్చిన మా ఆయన్ని అడిగితే ఆయన చెప్పేరు...

ఆ ఊళ్ళో బ్రాహ్మలు కూడా చేపలు తింటారని... అది వాళ్ళ ముఖ్య ఆహారమని!"

"అవునా? యింతకీ అదే ఊరే?..." అడిగేను నేను మహా శ్చర్యంగా.

"కోల్‌కతా! బెంగాలీల్లో బ్రాహ్మలు కూడా చేపలు తింటా రట... ఆ విషయం ఆయన చెప్పే వరకూ నాకు కూడా తెలియదు!..." నవ్వుతూ చెప్పింది విజయ.

## హాస్య బ్రహ్మలు

ప్రభాకర్ అంతోటి



# కల్పనారాయ్



**1950** మే 9న కాకినాడలో జన్మిం చారు సత్యవతి. యంగ్‌మెన్ హేపీ క్లబ్‌లో నాటకాలు వేసేవారు. స్టేజినటిగా కెరీర్  మొదలుపెట్టి ఆ తరువాత సినిమా పరిశ్రమకు వచ్చారు.

ఆమె మొదటిచిత్రం 'ఓ సీత కథ'. తన ప్రేమికుడు మోహన్‌రాయ్ పేరు కూడా కలిసి వుండాలని తన పేరును కల్పనారాయ్‌గా మార్చుకుంది. ఆమెకు వివాహం కాలేదు. కుటుంబ బాధ్యతల కోసం పెళ్లి చేసుకోలేదు. జీవితంలో ఆనందాలు, విషాదాలు లాంటి రెండు పార్శ్వాలను చూసిన అనుభవం ఆమెది.

నీడలేని ఆడది, కోడళ్ళొస్తున్నారు జాగ్రత్త, డాక్టర్‌మాలతి, కారు దిద్దిన కాపురం, ఆఖరి పోరాటం, హిట్లర్, ప్రేమించు కుందాం రా, కలిసుందాంరా, అల్లరి, జంబలకిడి పంబ, యువరత్న, శీను, పెళ్లి సంబంధం, ప్రియమైన నీకు, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, పుట్టింటికి రా చెల్లి, మధుమాసం, మంత్రదండం, జానకిరాముడు, కెప్టెన్ నాగార్జున, శ్రీమతి కావాలి, రామ్ రాబర్ట్ రహీమ్, శ్రీనివాస కళ్యాణం తదితర చిత్రాల్లో కల్పనా రాయ్ తన నటనను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసింది.

చేతికి ఎముక లేకుండా దానాలు చేయడంతో చివరిరోజుల్లో పేదరికాన్ని అనుభవించింది. ఆమె చివరగా నటించిన చిత్రం 2005 లో సోగ్గాడు. తన 57వ ఏట 2008లో ఫిబ్రవరి 6న ఆమె తెలుగు ప్రేక్షకులకు దూరమయ్యారు.





"మరి ఆ చేప వాళ్ళింట్లోకి ఎలా వచ్చిందా అని ఆలోచించ లేదా ఆవిడ?" అడిగేను విస్మయంగా.

"ఆ చేపని వాళ్ల ఆయన తెచ్చి వంట గదిలో పెట్టేసి ఆఫీస్‌కి వెళ్లిపోయారు అనుకుందట! ఆ తరువాత మాకు మాటలు కలిసినప్పుడు చెప్పిందావిడ!" అన్నది విజయ కిల కిలా నవ్వుతూ.

ఈ లోగా నా చేపల పులుసు కూడా తయారైపోయింది.

నేను ఓ స్టీలు డబ్బాలో ఎర్రగా ఘుమ ఘుమ లాడుతున్న చేపల పులుసు పోసి... అందులో ఈదుకోడానికి ఓ నాలుగు చేప ముక్కలు వేసి విజయ చేతిలో ఉంచేను నవ్వుకుంటూ.




స్పీడ్
DAYAKAR
హల్లో డింగిరి! ఎలా వుంది మీ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని?
సూపర్ సార్!!
మా కంపెని గురించి చెప్పొద్దు కానీ... ఏం జరిగిందంటే...
మా క్లయింట్ ఒకరు చనిపోతే అదే రోజు మధ్యాహ్నం చెక్ అందచేశాం
చాలా బాగుంది.... కానీ మా కంపెనితో పోలిస్తే మీది అసలు లెక్కలోకే రాదు!!
HOTEL
ఈ బిల్డింగ్‌లో 12వ అంతస్థులో మా ఆఫీసు వుంది కదా!...
అదే బిల్డింగ్‌లో 14 వ అంతస్థులో నివసించే మా క్లయింట్.....
...కిటికీలోంచి జారీ పడిపోయాడు....
ఓ మై గాడ్! తర్వాత ఏం జరిగింది?
అతను జారీ మా కిటికీ గుండా వెళ్తున్నప్పుడే అతని చేతికి చెక్ అందచేశాం!




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె.

ఇందునాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలను కుంటుంటాడు. ఇందు, ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్టపడుతుంది. ఒక షాపింగ్‌కాంప్లెక్స్‌లో ఇందు, చందు కలుస్తారు.... **ఇప్పుడు...**

కొన్నిరోజుల క్రితం, ఇదే రెస్టారెంట్లో ఇంకో అమ్మాయితో ఇదే చర్చ వచ్చింది.

ఈసారి జాగ్రత్తగా సమాధానం చెప్పాడు.

"చిన్నప్పుడు ఏ బంధువులు మా ఇంటికి వచ్చినా అరటిపళ్ళు తెచ్చేవారు. ఆపిల్ పండు ఎవరైనా తెస్తారా అని నేను వేచి చూసేవాడిని. ఆపిల్ పండు అంటే ఇష్టం!" అన్నాడు.

"మీరు బిలియర్డ్స్ ఆడతారా?" అంది.

"ఆడతాను. కానీ బిలియర్డ్స్ కంటే నాకు చెస్ అంటే ఇష్టం. మెదడు పదునుగా ఉంచుకోవడానికి చెస్ ఉపయోగపడుతుంది!" అన్నాడు.

"మీరెప్పుడైనా గుర్రాన్ని ఎక్కారా?" అంది.

"లేదండీ! నాకు భయం. ఓసారి కేరళలో ఏనుగును మాత్రం ఎక్కాను!" అన్నాడు.

"అన్నీ నేనే అడుగుతున్నాను... మీరేం అడగరా?" అంది.

"భూమికి చంద్రుడికి మధ్య దూరం ఎంత? మీ నెల జీతం ఎంత?... మీ బ్యాంకు బేలెన్స్ ఎంత?... లాంటి సులభమైన ప్రశ్నలు వేస్తే ఈజీగా చెప్తాం గానీ... అమ్మాయిలందరూ ఎందుకండీ ఇలాంటి టఫ్ ప్రశ్నలు వేస్తారు?" అన్నాడు సరదాగా.

ఆమె నవ్వి,"మీ గర్ల్ ఫ్రెండ్ కూడా ఇలాంటి ప్రశ్నలు వేస్తుందా?" అని అడిగింది.

"ఆ... ఆ... వేస్తుంది లెండి!" అన్నాడు.

"మీ గర్ల్ ఫ్రెండ్ పేరేంటి?" అంది.

వీళ్ల వెనక టేబుల్ దగ్గరున్న రామం, రచన, ఈ సంభాషణ వింటూ,'అయిపోయాడు...' అనుకున్నారు.

చందు ఏం చెప్పాలో అర్థంకాక తికమకపడే

లోపే, వెయిటర్ సూప్ తెచ్చాడు.

చందు మాట మారుస్తూ..."మీకు బాయ్ ఫ్రెండ్ ఉన్నాడా?" అన్నాడు.

"ఉన్నాడండీ!..." అంది.

' 'ఆ..ఉన్నాడా?!" చందు మొహంలో క్షణ కాలం కనిపించిన బాధను, ఇందు కళ్ళు వేగం గా పట్టుకున్నాయి.

"ఉన్నాడు! అతని పేరేమిటి అని అడగరా?" అంది.

"అబ్బే వద్దు లెండి!... ఇతరుల పర్సనల్ జీవితాల గురించి ఎక్కువగా తెలుసుకోవడం నాకు ఇష్టం ఉండదు." అన్నాడు.

"కానీ..నా పర్సనల్ జీవితం గురించి, నాకు కావాల్సిన వాళ్ళకు చెప్పడమంటే నాకు చాలా ఇష్టమండీ.." అంది ఇందు.

వీళ్ల వెనక టేబుల్ దగ్గరున్న రామం, రచన... 'చందు కంటే ఇందు చాలా ఫాస్ట్!..' అనుకున్నారు.

"అబ్బే వద్దు లెండి!..." అన్నాడు చందు నిరాశగా.

చందు మన్సులో అనుకున్నాడు, "నేను లైన్ వేద్దామనుకుంటే, ఇంకో బాయ్ ఫ్రెండ్ ఎవడో ఏడ్చాడట! ఈ అబ్బాయిలకు పనీపాటా లేదు. కాస్త అందమైన అమ్మాయి కనిపిస్తే చాలు... వెంటనే లైన్ వేసి బుట్టలో పెట్టేస్తారు. నాలా... కాస్త ఉద్యోగం సద్యోగం వచ్చాక ఇలా ఎవరైనా నచ్చి, ప్రేమించాలని చస్తే... ఒక్క అమ్మాయి సింగిల్‌గా కనిపించదు. ఛీ నా వెధవ బతుకు!'

✦ ✦ ✦

ఈలోపు మటన్ బిర్యానీ ఫ్యామిలీప్యాక్ తెచ్చి పక్కసీట్లో ఉన్న సుబ్బు ముందు పెట్టాడు వెయిటర్.

సుబ్బు! అది చూసి గతుక్కుమని...

"ఏయ్!ఏంటిది? ఇంత బిర్యానీయా? నేనేమైనా బకాసురుడిని అనుకున్నావా?" అన్నాడు.

"సర్...మీకు ఏం కావాలో తీసుకురావాలో చెప్పమని అడిగితే... నాకు ఇష్టం ఉన్నది తెమ్మన్నారుగా! అందుకే నాకు ఇష్టమైన ఫ్యామిలీ మటన్ బిర్యానీ ప్యాక్ తెచ్చాను... తినేసి... వంద డాలర్ల బిల్ కట్టండి!" అనేసి వెళ్ళిపోయాడు వెయిటర్.

సుబ్బు గతుక్కుమన్నడు.




సరే తిన్నంత బిర్యానీ తిని... మిగతాది పట్టుకుపోదామనుకుంటూ... బిర్యానీ ఓ ముద్ద నోట్లో పెట్టుకొని నములుతూ ఆలోచిస్తున్నాడు... 'ఆ ఇందుతో చందుగాడు ఏం మాట్లాడుతున్నాడో అర్థమై చావడం లేదని నేనే దుస్తుంటే మధ్యలో ఇదో క్షవరామా!... ఈ ఫ్యామిలీప్యాక్ బిర్యానీ ఎలా తిని చచ్చేది? ఈ చందుకు గర్ల్ ఫ్రెండ్ ఉందట..ఇందుకు బాయ్ ఫ్రెండ్ ఉన్నాడట..మరి ఇంకెందుకు ఇద్దరూ కలిసి ఈ రెస్టారెంట్‌కు వచ్చారు?'అని మనసులో అనుకున్నాడో లేదో... బాంబు పేల్చింది ఇందు.

"సరే... మీరు మీ గర్ల్ ఫ్రెండ్ కోసం కొన్న ఆ రెడ్ కలర్ స్కర్ట్, వైట్ కలర్ టాప్... నేను తీసుకుంటాను!" అంది.

చందు తికమకపడి..."మీరెందుకు తీసుకుంటారు?" అన్నాడు.

"మీ గర్ల్ ఫ్రెండ్ నేనే కాబట్టి..." అంది నవ్వుతూ.

సుబ్బుకు పొలమారి...జగ్గుతో నెళ్ళు నోట్లో పోసుకున్నాడు.

చందు ఆశ్చర్యానందాలతో నోరు తెరిచి–

"మరి మీ బాయ్ ఫ్రెండు..." అన్నాడు.

"నా బాయ్ ఫ్రెండ్ పేరు మీరు చెప్పనిస్తేగా. అతని పేరు...చందు. ఈరోజు నుండే! ఇప్పటి నుండే... అదీ అతను ఒప్పుకుంటే..." అంది నవ్వుతూ.

చందు ఉబ్బితబ్బిబ్బైపోతూ...

"ఆ డ్రెస్ కొన్నది మీ కోసమే..." అన్నాడు అమాయకంగా.

"ఆ విషయం నాకు తెలుసు... షాప్‌లోనే అర్థం అయ్యింది. మనమేం కాలేజీ పిల్లలం కాదు కదా! ధైర్యంగా విషయానికి రండి!" అంది ఇందు.


"నిజానికి ఈ గర్ల్‌ఫ్రెండ్, బాయ్‌ఫ్రెండ్ గోల కంటే... నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోవాలి అనుకుంటున్నాను. అదీ మీకు అభ్యంతరం లేకపోతే... నా గురించి ఏం కావాలో అన్నీ... నిరభ్యంతరంగా అడగొచ్చు!" అన్నాడు– కాస్త ధైర్యం చేసి.

"ఆల్రెడీ అడిగేసాను కదా?" అంది నవ్వుతూ.

"ఏమిటి? నీకిష్టమైన పండు, నీకు ఇష్టమైన ఆట ఇవా?..." అన్నాడు నవ్వుతూ.

"కాదు! మీరు మా ఇంటికి వచ్చినప్పుడు నా వంక ఎలా దొంగ చూపులు చూసారో నాకు బాగా అర్థం అయ్యింది. సో...అప్పుడే మీకు తెలియకుండానే మీ ఇంటర్వ్యూ ఐపోయింది... మిమ్మల్ని గమనించాను. ఫేస్‌బుక్‌లో మీ ప్రొఫైల్ చూసాను. కామన్ ఫ్రెండ్స్ ద్వారా మీ గురించి ఆల్రెడీ కొంత సమాచారం సేకరించాను."అంది.


చందు, ఆమె స్పీడ్‌కు షాకై నోరు తెరిచాడు– "మీరు... ఇంత స్పీడను కోలేదు!" అన్నాడు.




"ఆవులిస్తే పేగులు లెక్కించడం ఎలాగో మా నాన్నగారు నాకు నేర్పించారు...నా అంచనా కరెక్టైతే మన వెనకున్న టేబుల్ దగ్గర కూర్చున్న కపుల్ లాయర్ రామం, రచన అక్క అయ్యుండాలి! షాప్‌లో కూడా మీకు రచన అక్క సహాయం చేసారుగా!" అంది.

చందు మళ్ళీ గతుక్కుమన్నాడు.

సమర్పించు
కార్టూన్




లాయర్ రామం, రచన ఇక తప్పదన్నట్టు పైకి లేచి వీరి వంక చూసి ముసిముసి నవ్వులు నవ్వారు.

సుబ్బుకు భయం పట్టుకుంది.

కొంపదీసి, ఇందు తనను కూడా గుర్తుపట్టిందా అని!

"మీ ఫ్రెండ్ మంచోడు, తన ఆఫీసు పనిలో తెలివైన వాడే కానీ...లోకజ్ఞానం విషయంలో అమాయక ప్రాణి!" అంది ఇందు, రామంతో.

"కరెక్ట్‌గా చెప్పినవ్!"అని రచన.

"ఇంకెందుకు... వేరే టేబుల్ దగ్గర కూర్చుంటారు. ఇక్కడే కూర్చోండి!" అంది ఇందు.

రామం, రచన..వీళ్ళ టేబుల్‌కు మారారు.

"మొత్తానికి అసాధ్యురాలివే నువ్వు!" అన్నాడు రామం.


"నాదేముంది. మా ముత్తాత తెలివితేటలు మా తాతకు వచ్చాయి. అవే తెలివితేటలు మా నాన్నను వచ్చాయి. వాటిలో కాస్తో కూస్తో నాక్కూడా వచ్చుంటాయి కదా!" అంది ఇందు నవ్వుతూ.


"మీ ముత్తాతా ఎవరు? సైంటిస్టా?" అన్నాడు చందు.

"కాదు! పోలీస్! బ్రిటీష్ వాళ్లు పాలిస్తున్న కాలంలో వారి దగ్గర పనిచేసేవారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యారు!"అంది.




**ఒ**కే కార్టూన్ని పదిమంది కార్టూనిస్టులు కొద్ది మార్పులతో గీయడం జరుగుతుంది. చాలామంది అది 'కాపీ' కార్టూను కదా అనుకుంటారు. అలా అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే ఒకే ఐడియా ఇద్దరు ముగ్గురు కార్టూనిస్టులకు రావడం సహజమే! అది 'కాకతాళీయం' మాత్రమే! **కాకతాళీయంగా గీసిన కార్టూన్లకు ఉదాహరణ ఈ శీర్షిక!** ఎవరు ముందు గీసారు? ఎవరు వెనుక గీసారు? అని కాకుండా ఇద్దరు కార్టూనిస్టులు ఒకే ఐడియాని ఎలా ప్రజెంట్ చేశారో తెలియ జేయడమే ఈ శీర్షిక ఉద్దేశం!




"కొంపదీసి ఆయన పేరు సుబ్బారావా?" రామం, రచన, చందు..ముగ్గురూ ఒకేసారి ప్రశ్న వేసారు.

ఈసారి ఇందు ఉలిక్కిపడి ముగ్గురి వంకా చూసి–

"మీ... మీకెలా తెలుసు?..." అంది ఆశ్చర్యంగా.

ముగ్గురూ మొహామొహాలు చూసుకొని–

"ఆ 56 వజ్రాలున్న నెక్లెస్ ఎక్కడుంది?" అన్నారు.

ఇందు వీళ్ల వంక... అనుమానాస్పదంగా చూసి– "అసలు మీరెవరు?" అంది.

"ఆ 56 వజ్రాలున్న నగ అటు బ్రిటీష్ వారి చేతిలో పడకుండా, ఇటు నిజాం వారి చేతిలో పడకుండా...అత్యంత చాకచక్యంగా కాపాడిన శ్రీరామశాస్త్రి గారు చందు ముత్తాత!" చెప్పాడు రామం.

సుబ్బుకు మరోసారి పొలమారింది.

వెయిటర్ ను పిలిచి, సుబ్బు బిల్ పే చేసి... మిగిలిన బిర్యానీ తీసుకెళ్లకుండా...గబగబా బయటకు వెళ్ళిపోయాడు.

చందు పన్నీర్ టిక్కా ముక్కను నములుతూ చెప్పాడు–

"ఇందు, నేను అమాయకుడిని అని కదా మీ ఫీలింగ్! కాదని ఇప్పుడే నిరూపిస్తా!.. ఆ టేబుల్ దగ్గర కూర్చొని...గాబరాగా బిర్యానీ తిని... వెళ్ళిపోయిన వ్యక్తి ఎవరో తెలుసా?..." అడిగాడు.

"తెలీదు! నేను పట్టించుకోలేదు!" అంది ఇందు.

"మీ ముత్తాత స్నేహితుడైన అప్పన్న గారికి మునిమనవడు....సుబ్బు!"అన్నాడు చందు.

ఈసారి ఇందు షాకైంది.

"సుబ్బు...సుబ్బు మనల్ని ఎందుకు ఫాలో అయ్యాడు?" అంది ఇందు.

"కొంపదీసి నిన్ను ప్రేమిస్తున్నాడేమో?..." అంది రచన.

"ఆ విషయం నాకెప్పుడో తెలుసు... నేనే అతడిని దూరం పెడుతుంటాను. కానీ, నన్నిలా ఫాలో అవుతున్నాడని తెలియదు!..." అంది ఇందు.

"ఆ సుబ్బు వేరే అమ్మాయితో... హాలిడే ట్రిప్‌కు కరీబియన్ ద్వీపాలకు వచ్చాడు... నేను చూసాను. ఆ విషయమే మీ ఇంట్లో అడిగితే తాను కాదన్నట్లు బుకాయించాడు!" చెప్పాడు రామం. **(సశేషం)**



# పదానందం -6



కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | | 3 | | 4 |
| | | | | 5 | | | |
| 6 | | | | | | | |
| | | | | | | | |
| | 7 | | 8 | | | 9 | |
| 10 | | 11 | | | | | |
| | | | | 12 | | | |
| | 13 | | | | | | |

### ఆధారాలు:

**అడ్డం:**

1. సంక్రాంతికిఇళ్ళముందుపెట్టేవి (4)
3. రాగం, తానం.... (3)
6. ఒకప్పుడు ఈ వినోద ప్రదర్శనకు మంచి గుర్తింపు ఉండేది (6)
8. రామకృష్ణపరమహంసకుప్రియమైన శిష్యుడు (అటునుంచి) (5)
10. గట్టివాడు, అసాధ్యుడు (4)
12. అపూర్వం, అతిజాగ్రత్త/గారాబం తిరగబడింది (4)
13. జండాను ఇది చేయడమంటే సంతాపకారణంగా సగందించడం (4)

**నిలువు**

1. జీతం తక్కువగా ఉంటే దీనితో పోలుస్తారు (4)
2. ఒకపిల్లల పత్రిక, హిట్ సినిమా చెదరి పోయింది (4)
4. తెనాలిరామలింగని బిరుదు (5)
5. ఇది చిత్తగించడమంటే పారిపోవడం (4)
7. మిద్దె, డాబా (2)
8. గట్టు (2)
9. దీనితో పళ్ళుతోముకుంటే మంచిది (4)
10. పహరా, కావలి...రాత్రివేళ (2)
11. వావితోటిది, క్రమం (వక్రమార్గంలో) (3)
12. మొండిపట్టుదల (2)

సమాధానం వచ్చే సంచికలో...

### గత సంచిక సమాధానం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| దీ1 | పా2 | వ | ళి3 | | క4 | డ | ప5 |
| | వ | | పా6 | తా | ళం | | ట్ట |
| కో7 | లా | టం8 | | | కం9 | క10 | ణం |
| నే | | ఆ11 | మో | దం12 | | ట్ట | |
| రు13 | గా14 | కం | | పు15 | ళిం | క | ఆ |
| | వు | | కీ16 | డు | | డ | |
| సం17 | కే | తం | | బి18 | ల్వ | ప | త్రం |
| | క | | నె19 | య్యం | | టి | |


ఇంటిల్లిపాదినీ నవ్వించే పని పెట్టుకున్న

ఏకైక తెలుగు హాస్య మాస పత్రిక

హాస్యానందం

మనోవికాసానికి మందు

ఆనందం!...

హాస్యానందంతో

ఇది సాధ్యం!

చందాదారులుగా చేరండి.




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

రండి! దర్శించండి!! తరించండి!!!

# శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం



**కీ॥శే॥ శ్రీ గట్టు రాం రాజేశం గుప్తగారి సత్సంకల్పముతో...**

గౌ॥ శ్రీమాన్ కె.వి.రమణాచారి IAS, Retd గారి పర్యవేక్షణలో...

## ఆనంద నిలయం ఆవరణలో

## గ్రా॥ కొండపాక. జి॥ సిద్ధిపేట

అమ్మవారి అనంతరూపాలలో అష్టాదశ శక్తి స్వరూపాలు అత్యంత శక్తివంతమైన రూపాలు. ఒక్కో రూపం ఒక్కోరకంగా ప్రభావవంతమైనది. అమ్మవారి ఆవిర్భావంతో, మన భారతావని పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నది. అంతటి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రంగా భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లాలోని కొండపాక గ్రామంలో ఆగమశాస్త్ర విధానంలో వాస్తురీత్యా చక్కని శిల్పసంపదతో నాణ్యత గల నిర్మాణముతో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరుల.... ఆశీరనుగ్రహ నిర్వహణలో త్యాగధనుల విరాళములతో ఒక అద్భుతమైన అష్టాదశ శక్తి క్షేత్రంగా శాస్త్రీయ విధానంగా అతి త్వరలో వైభవోపేతంగా ప్రతిష్ఠింపబడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాం. ఇంకా నిర్మాణంగా నున్న, రాజగోపురం, ధ్యాన మండపం, యజ్ఞశాల, వంటశాల, అర్చకుల గృహసముదాయం, భక్తులకు నివాస వసతి గృహసముదాయం అనేక హంగులతో సొబగులతో నిర్మించుటకు సంకల్పించినాం. ఇంతటి గొప్ప విశిష్ఠత గల వైభవోపేతమైన ఈ శాస్త్రీయ అష్టాదశ శక్తిపీఠ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు, దాతలు యథామతిగా యథారీతిన తమ తమ శక్త్యానుసారంగా తను, మన, ధన, సేవా సహకారాలందించి ఈ పవిత్ర పుణ్యకార్యక్రమంలో యథోచితంగా పాల్గొనగలరని సకల భక్తజనావళిని సాదరపూర్వకంగా ఆశిస్తూ ఆహ్వానిస్తున్నాం.

**ఆలయ ట్రస్టు సభ్యులుగా చేరడానికి రూ.3,00,000 విరాళం అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి!**


ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ 80-జి సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.

**Provisional Approval Number AAHTA 8091JF20206**

Ashtadasha Shakthi Peetha Sahitha Ramalingeswara Swamy Charitable Trust,
A/C.No-39153802660, IFSC-SBIN005881, Branch: SBI, ADB, Siddipet

వివరాలకు సంప్రదించండి:

శ్రీ అయిత నాగరాజు-9583599999, శ్రీ పెద్ది వైకుంఠం-9440003943, శ్రీ గట్టు రవీందర్-9848504656




అందరికీ నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు

చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**

12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548